అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 24-10-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 295 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

ప్రభుత్వానికి సీపీఐ(ఎం) డిమాండ్

- మ్యానిఫెస్టో అమల్లో జాప్యం వీడాలి
- ప్రజాపాలన అంటూనే నిర్బంధమా?
- మూసీ పునరుజ్జీవం పేరుతో పేదల ఇండ్ల తొలగింపు ఆపాలి
- అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి
- రైతు భరోసా తక్షణమే ఇవ్వాలి
- రాష్ట్ర కమిటీలో పలు తీర్మానాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య తదితరులు పాల్గొన్న రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించింది. వాటిని మీడియాకు విడుదల చేసింది.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజా సమస్యల పరిష్కారానికి మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలుపర్చడంలో జాప్యం చేస్తున్నదని తెలిపింది. ముఖ్యంగా 49 కేంద్రాల్లో ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించకుండా, పేదల ఇండ్లను పడగొట్టి వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నదని విమర్శించింది. ఒకవైపు ప్రజాపాలన అంటూనే ప్రజలపై నిర్బంధాన్ని కొనసాగిస్తున్నదని పేర్కొంది. మూసీ పునరుజ్జీవం పేరుతో నదికి ఆనుకుని ఉన్న ఇండ్లను, పునరావాసం చూపకుండానే తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించింది. రివర్‌బెడ్‌లో ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారికి ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేసింది.

రీజినల్ రింగ్‌రోడ్ (త్రిబుల్‌ఆర్)కు మొదట నిర్ణయించిన అలైన్‌మెంట్‌నే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు మూడు రెట్లు పెంచి భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించాలని తెలిపింది. స్కీమ్ వర్కర్లకు, గ్రామపంచాయతీ, మున్సిపల్, మెడికల్, హెల్త్, కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని పేర్కొంది. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసింది. కనీసవేతనం నెలకు రు.11 వేలుగా పెట్టిన డ్రాఫ్ట్ ప్రతిపాదనను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని కోరింది. కనీస వేతనం నెలకు రు.26 వేలుగా నిర్ణయించాలని సూచించింది. అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ బెనిఫిట్, ఆశాల ఫిక్స్‌డ్ వేతనం, మధ్యాహ్న భోజనం కోసం కేటాయింపుల పెంపుదల తదితర సమస్యలు పరిష్కరించాలని తెలిపింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు, జీపీఎఫ్, జీఎల్ఐ, సప్లిమెంటరీ వేతనాలు, సరెండర్ లీవులు, ఉద్యోగ విరమణ పొందినవారికి పెన్షనరీ బెనిఫిట్స్ ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రూ.రెండు లక్షల రుణమాఫీని అర్హులైనవారందరికీ అమలు చేయాలని సీపీఐ(ఎం) కోరింది. ప్రస్తుతం 42 లక్షల మంది బాకీపడి ఉండగా, 22 లక్షల మందికి రూ.18 వేల కోట్లు మాత్రమే ...15లో



ద్వైపాక్షిక సహకారం
బలోపేతం

- మోడీ, జిన్‌పింగ్ అంగీకారం
- బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతల భేటీ

కజాన్: అభివృద్ధికి సంబంధించిన సవాళ్లను ఎదుర్కోవడంలో, అలాగే కమ్యూనికేషన్స్ రంగంలో వ్యూహాత్మక సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరమెంతైనా ఉందని భారత్, చైనా నేతలిరువురూ ...5లో

ఓటు అడగటం నాకు
ఇదే తొలిసారి

- వాయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ నామినేషన్
- రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ఖర్గే హాజరు
- బహిరంగ వేదికపై తెలంగాణ, కర్నాటక సీఎంలు



వివరాలు 15లో

గోబ్యాక్ అంబుజా

పచ్చటి బతుకుల్లో విషం చిమ్మే ఫ్యాక్టరీ మాకొద్దు..





- అదానీ సిమెంట్‌పై అందరిదీ ఒకే మాట.. ఒకే బాట
- నల్లజెండాలు, ఫ్లకార్డులతో నిరసనల వెల్లువ
- భారీగా తరలి వచ్చిన స్థానికులు
- పలువురి నేతల ముందస్తు అరెస్టులు
- రసాభాసగా ప్రజాభిప్రాయ సేకరణ

ముందస్తు అరెస్టులు

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణకు వస్తున్న వివిధ పార్టీల నేతలను, ప్రజాసంఘాల నాయకులను ముందుగానే అదుపులోకి తీసుకొని అనంతరం వదిలిపెట్టారు.

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

"వాయు, జల, ధ్వని కాలుష్యాలతో విషం చిమ్మే అదానీ గ్రూపు వారి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం మాకొద్దు.. గో బ్యాక్ అంబుజా.. గో బ్యాక్.." అంటూ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణంపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రజల నినాదాలు మారుమోగాయి. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో అంబుజా ఫ్యాక్టరీ నిర్మాణంపై బుధవారం పర్యావరణ అనుమతుల ప్రజాభిప్రాయ సేకరణను జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలోమ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి మండలవ్యాప్తంగా రెండు వేలకు పైగా రైతులు, చేతి వృత్తుల వారు, సబ్బండ వర్గాల ప్రజలు చేరుకొని ఫ్లకార్డులు, నల్లజెండాలు పట్టుకొని.. 'గో బ్యాక్ అంబుజా..' 'అంబుజా వద్దురా.. రామన్నపేట ముద్దురా..' అని రాసున్న టీ షర్ట్స్‌తో నిరసన వ్యక్తం చేశారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను బంద్ చేసి కార్యక్రమానికి హాజరయ్యారు. మేధావులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పరిశ్రమ ఏర్పాటును ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ఉదయం 11గంటల నుంచి ఒంటి గంట వరకు కొనసాగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ.. రసాభాసగా సాగడంతో 12.30 గంటలకే ముగిసిందని పర్యావరణ శాఖ అధికారి సునిత ...5లో

సిమెంట్ పరిశ్రమకు అనువైన స్థలం కాదు..నిర్మాణాన్ని విరమించుకోవాలి



పచ్చని పంటపొలాలతో, చేతివృత్తులతో రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లో జనజీవనం సాగుతోంది. అలాంటి ప్రాంతం జల, వాయు, ధ్వని కాలుష్యం విస్తరింపజేసే సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనువైన స్థలం కాదు. జనావాసాల మధ్య డ్రైపోర్టు పేరుతో భూసేకరణ చేసి, తీరా ఆ పని పూర్తయ్యాక సిమెంట్ పరిశ్రమ నిర్మాణం చేపడతామంటే ఒప్పుకోం. ఈ నిర్మాణాన్ని తక్షణమే విరమించుకోవాలి.

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ. జహంగీర్

వాస్తవ రిపోర్టు అందజేయాలి : ఎమ్మెల్సీ కోటిరెడ్డి



జనావాసాలకు దూరంగా ఉండాల్సిన సిమెంట్ ఫ్యాక్టరీ వ్యవసాయ క్షేత్రాల్లో నిర్మించడం సరికాదు. ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ప్రజలు చెప్పిన అభిప్రాయాల వాస్తవ రిపోర్టును ప్రభుత్వానికి అందజేయాలి. ప్రజలు ఈ పరిశ్రమను ఇక్కడి నుంచి తరలించే వరకూ పోరాటం చేస్తారు. వారికి మా మద్దతు ఉంటుంది.

డిస్కంల ప్రతిపాదనలు తిరస్కరించండి

కరెంటు చార్జీల భారం వేయొద్దు

- టీజీఈఆర్సీ బహిరంగ విచారణలో పలువురి అభ్యంతరాలు
- చార్జీలు పెంచట్లేదు : సీఎమ్‌డీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కరెంటు చార్జీల పెంపు కోరుతూ డిస్కంలు చేసిన ప్రతిపాదనల్ని నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని పలురంగాల పిటీషన్‌దారులు టీజీఈఆర్సీకి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు, సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు, బండారు కృష్ణయ్య అధ్యక్షతన బుధవారంనాడిక్కడి విద్యుత్ నియంత్రణ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ ...2లో



విద్యుద్ఘాత మృతుని కుటుంబానికి పరిహారం

వనపర్తి జిల్లా, గోపాల్‌పేట్ మండలం, జైన్ తిరుమలాపూర్ గ్రామంలో 2021 మార్చి 28న పరగోల యాదయ్య తన వ్యవసాయ భూమిలో పంప్ సెట్ స్టార్టర్‌కు ఫ్యూజ్ వేస్తూ ప్రమాదవశాత్తు మరణించారు. అప్పటి నుంచి ఆయన కుటుంబం ఎక్స్‌గ్రేషియా కోసం విద్యుత్ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. బుధవారం జరిగిన బహిరంగ విచారణలో మృతుని కుటుంబ సభ్యులు తమ బాధను తెలిపారు. దీనిపై సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖి వెంటనే స్పందించారు. వివరాలు తెలుసుకొని అప్పటికప్పుడు మృతుని కుటుంబ సభ్యులకు రూ.ఐదు లక్షల పరిహారాన్ని మంజూరు చేశారు. ఈ లేఖను ఈఆర్సీ చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు, సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు, బండారు కృష్ణయ్యల సమక్షంలో విచారణాహాలులోనే అందచేశారు. ఈ పరిహారం చెల్లింపు ఆలస్యానికి కారకులైన ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా వనపర్తి ఎస్ఈని సీఎమ్‌డీ ఆదేశించారు.

ఒక్కో పార్టీకి 85 సీట్లు..

మహా విపక్ష కూటమి నిర్ణయం



3లో..

ఐఏఎస్ అమోయ్‌పై ఈడీ ఇంటరాగేషన్

భూముల అక్రమ కేటాయింపులో 8గంటల పాటు విచారణ



5లో..

130కి పైగా ప్రశ్నలు




- వాడీవేడిగా కాళేశ్వరం కమిషన్ విచారణ
- కీలక విషయాలను వెల్లడించిన ఇంజినీర్లు

15లో..

పరిహారంపై అనుమానాలు

2013 ఆర్అండ్ఆర్ కావాలంటున్న నిర్వాసితులు



- డబుల్ బెడ్‌రూంతో పాటు కొంత నగదు ఇచ్చేందుకు సర్కార్ మొగ్గు
- బాధితులను ఒప్పించిన తర్వాతే తరలిస్తామంటున్న సీఎం
- క్షేత్రస్థాయిలో కానరాని సంప్రదింపులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"హైదరాబాద్‌ను రక్షించేందుకే మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్ చేపట్టాం. నది ప్రాంతంలో నివసించే పేదల్లో ఏ ఒక్కరిని ఇప్పటి వరకు నిర్దయగా ఖాళీ చేయించలేదు. మూసీ నది గర్భంలో ఉన్న 1,600 కుటుంబాలు దసరా ముందు తమ ఇష్ట పూర్వకంగా ఖాళీ చేసి డబుల్‌బెడ్ రూం ఇండ్లల్లోకి వెళ్లాయి. బఫర్ జోన్లో నివసించే వారితో సంప్రదింపులు జరుపుతున్నాం. వారికి ఆమోదయోగ్యమైన పునరావాసం కల్పించిన తర్వాతే తరలిస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. అయితే క్షేత్ర స్థాయి పరిస్థితులు సీఎం చెప్పినదానికి భిన్నంగా ఉన్నాయి. నదీ తీర ప్రాంతంలోని బహదూర్‌పుర, కిషన్‌బాగ్, ముషారంబాగ్, శంకర్‌నగర్ తదితర ప్రాంతాల్లో మార్కింగ్ చేసిన కొన్ని ఇండ్లను దసరాకు ముందే తొలగించారు. మారుతీనగర్, నాగోల్, చాదర్‌ఘాట్ తదితర ప్రాంతాల్లో మాత్రం ప్రజలు అడ్డుకోవడంతో అధికారులు వెనుదిరిగారు. 1,680 కుటుంబాలకుగాను దాదాపు 1,600 కుటుంబాలు స్వచ్ఛందగా డబుల్ ఇండ్లలోకి ...6లో

పొలిటికల్ బాంబ్

రెండ్రోజుల్లో రాష్ట్రంలో రాజకీయ సునామి : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దీపావళి రాకముందే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ సంచలనాలు సృష్టించే పొలిటికల్ బాంబ్‌లను పేల్చేశారు. సియోల్‌లో హన్ నది పునరుజ్జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన మంత్రి అక్కడ ఓ తెలుగు జాతీయ ఛానల్ ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి మొదలగు ఎనిమిది అంశాలపై చర్యలు ఉంటాయన్నాని చెప్పారు. దీనికి సంబంధించి పూర్తి సాక్ష్యాధారాలు సిద్ధమయ్యాయని అన్నారు.

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- పోలీసులకు స్వేచ్ఛనిచ్చి వాళ్లను పనిచేసుకోనివ్వాలి
- తమపైకి.. అశోక్ నగర్‌లో పిల్లలపైకి పోలీసులను ఉసికొల్పొద్దు
- వెంటనే హెూంమంత్రిని నియమించండి :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- బాగ్ అంబర్‌పేటలో హత్యకు గురైన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్..
- లింగారెడ్డి దంపతుల కుటుంబ సభ్యులకు పరామర్శ



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ప్రభుత్వం పోలీసులను స్వేచ్ఛగా పనిచేయనివ్వడంలేదని ఆరోపించారు. వారికి స్వేచ్ఛనిచ్చి వాళ్ల పని వాళ్లని చేసుకోనివ్వాలన్నారు. రాష్ట్రంలో వెంటనే హెూం మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్ అంబర్‌పేట సాయిబాబానగర్ కాలనీలో ఇటీవల హత్యకు గురైన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పి.లింగారెడ్డి దంపతుల ఇంటికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి. పద్మవెంకటరెడ్డి, విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. లింగారెడ్డి, ఊర్మిళ అనే వృద్ధ దంపతులను పట్టపగలు వారి ఇంటిపై దాడి చేసి కిరాతకంగా హత్య చేశారన్నారు. లింగారెడ్డి ముగ్గురు కుమార్తెలు అమెరికాలో ఉన్నారు. హైదరాబాద్ లాంటి ప్రశాంతమైన నగరంలో ఇలాంటి సంఘటన జరగటంతో వారంతా షాక్‌లో ఉన్నారని తెలిపారు. తమ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్వయంగా వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో వారి కుటుంబానికి ధైర్యం చెప్పేందుకే ఇక్కడకు వచ్చినట్టు చెప్పారు. జంట హత్యలకు పాల్పడిన నిందితులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి ప్రజల ముందుంచాలని కోరారు. ఈ జంట హత్య కేసులో ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇన్‌స్పెక్టర్‌ను అడిగితే ఒక కొలిక్కి వచ్చిందని చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని, దారుణమైన పరిస్థితులు ఉన్నాయంటూ స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి అనుచరుడిని హత్య చేశారని అన్నారు. ఇక్కడ వృద్ధ జంటను హత్య చేశారని, దాంతో హైదరాబాద్‌లో ప్రజలు భయంతో ఉన్నారని చెప్పారు. శాంతిభద్రతలు అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని నగర సీపీ, డీజీపీలను కోరుతున్నా నన్నారు. పోలీసు అధికారులను తమ పైకి.. అశోక్ నగర్‌లో పిల్లల పైకి ఉసికొల్పకుండా శాంతిభద్రతలు కల్పించాల న్నారు. ప్రజలకు ధైర్యం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని.. సరైన విధంగా శాంతిభద్రతలు మెయింటెన్ చేయాల్సిన బాధ్యత సీఎంపై ఉందని తెలిపారు. అది చేయకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని ఎవరి మీద కేసులు పెట్టించాలా? ఎవరెంబడి ఎట్ల పడాలా? ఎవరిని ఎట్లా వేధించాలా? ఇది మాత్రమే ఎజెండాగా పెట్టుకొంటే శాంతిభద్రతలు ఖచ్చితంగా దెబ్బతింటాయని అన్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు దెబ్బతిన్నాయని, వాటిని బాగుచేయిస్తానని తమ ఎమ్మెల్యే ముందుకు వచ్చారని తెలిపారు. తాము పది లక్షల సీసీ కెమెరాలు నగరంలో ఏర్పాటు చేశామని, అవి పనిచేయకపోతే ప్రభుత్వం బాగుచేయించాలని, ప్రభుత్వం పట్టించుకోకపోతే తాము వాటికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముఠా జయసింహ, డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్,, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్,సిద్ధార్థ ముదిరాజ్,ఎర్ర భీష్మ దేవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

డిస్కంల ప్రతిపాదనలు తిరస్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ప్రతిపాదించిన 2024-25 వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనలు (ఏఆర్ఆర్), 2025 నుంచి 2029 వరకు ఐదవ నియంత్రణ కాలానికి సంబంధించిన వ్యాపార, ఆదాయ అవశ్యకత, వీలింగ్ చార్జీలు, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీలపై బహిరంగ విచారణ జరిగింది. ఈ ప్రతిపాదనల్ని తిరస్కరించాలని పిటీషన్‌దారులు ముక్తకంఠంతో కమిషన్‌కు నివేదించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎస్ మధుసూదనాచారి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్ల విద్యుత్‌రంగంలో తెలంగాణ స్వర్ణయుగం అయ్యిందన్నారు. వ్యవస్థాపక సామర్థ్యం 7 వేల మెగావాట్ల నుంచి 24 వేల మెగావాట్ల వరకు చేరిందనీ, లాభాలు గడించే సంస్థలా దీన్ని చూడొద్దని చెప్పారు. విద్యుత్ చార్జీలు పెంచొద్దనీ, ప్రభుత్వమే సబ్సిడీలు ప్రకటించి, ఆ భారం భరించాలని కోరారు. దీనిపై విద్యుత్‌రంగ నిపుణులు, సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ కన్వీనర్ ఎమ్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వమే అన్నింటికీ సబ్సిడీలు ఇస్తే, ఈఆర్సీ, ఏఆర్ఆర్‌లు, బహిరంగ విచారణలు ఏవీ అవసరం లేదని అన్నారు. ఏ విధానాలతో విద్యుత్ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయో వాటిని సమీక్షించాలే తప్ప, అన్నింటినీ ప్రభుత్వమే భరించాలి అనడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలపై ఒకసారి రూ.5,600 కోట్లు, మరోసారి దాదాపు రూ.7,800 కోట్ల విద్యుత్ భారాలు మోపారని గుర్తుచేశారు. వచ్చే ఐదేండ్లలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని విద్యుత్‌శాఖ మంత్రి ప్రకటించారనీ, ఇప్పటికే మిగులు విద్యుత్‌ను ఏం చేసుకోవాలో అర్థంకాక డిస్కంలు తలలు పట్టుకుంటుంటే, మళ్లీ అదనంగా వచ్చే విద్యుత్‌ను ఏం చేసుకుంటారని ప్రశ్నించారు. ఓవైపు మిగులు విద్యుత్ అంటూనే ప్రభుత్వరంగంలోని జెన్‌కో యూనిట్లను బ్యాకింగ్‌డౌన్ చేస్తున్నారన్నారు. ఈఆర్సీ కూడా వెనుకాముందు ఆలోచించకుండా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు (పీపీఏ) అనుమతులు ఇచ్చేసిందని ఆక్షేపించారు. అధిక ధరలకు బహిరంగ మార్కెట్ నుంచి మనం కరెంటును కొని, మన మిగులు విద్యుత్‌ను అతితక్కువ ధరకు అమ్ముతున్నామని గుర్తుచేశారు. మిగులు విద్యుత్‌ను నియంత్రించకుంటే ఆ భారం తిరిగి వినియోగదారులపైనే పడుతుందని చెప్పారు. ఈ విషయంలో డిస్కంలు పారదర్శకంగా వ్యవహరించట్లేదని విమర్శించారు. ఫిక్స్‌డ్ చార్జీలను ఆ స్థాయిలో పెంచాల్సిన అవసరం లేదని సూచించారు. కేవలం రూ.1,221 కోట్ల ఆదాయం కోసం టారిఫ్ ప్రతిపాదనలు చేశారనీ, ఈ సొమ్ము వస్తే డిస్కంల కష్టాలు తీరతాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు రాబట్టుకోవాలనీ, అంతర్గత సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. డిస్కంల ప్రతిపాదనల్ని తిరస్కరించాలని కోరారు. భారత్ కిసాన్ మోర్చాకు చెందిన పలువురు కార్యకర్తలు డిస్కంల ప్రతిపాదనలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పలు స్థానిక సమస్యల్ని ప్రస్తావించారు. సంస్థలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించారు. విద్యుద్ఘాతాలతో సంభవించిన వ్యక్తుల మరణాలు, పశు మరణాలు, పరిహారాల చెల్లింపు, పనుల్లో జాప్యత వంటి అంశాలపై అధికారుల్ని వివరణ అడిగారు.

చార్జీల పెంపు లేదు-సీఎమ్‌డీ

కరెంటు చార్జీల పెంపు ఉండబోదనీ, సామాన్యులపై ఎలాంటి ఆర్థిక భారాలు మోపట్లేదని టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ స్పష్టం చేశారు. కేవలం 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించేవారి ఫిక్స్‌డ్ చార్జీని మాత్రమే రూ.50కి పెంచాలని ప్రతిపాదించామన్నారు. హెచ్‌టీ వినియోగదారులపై కూడా చార్జీల భారం ఉండదని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లకు ఫిక్స్‌డ్ చార్జీలు ఉండబోవనీ, వారిని ప్రోత్సహించేందుకే ఎలాంటి ఆర్థిక భారాలు వేయలేదన్నారు. తమ శాఖ పరిధిలో ఫ్యూస్, ఇతర సామాగ్రి మాయం అవుతున్నాయనీ, ఆ విషయాలు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. దానికోసమే ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించి, డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు. అనివార్య కారణాలతో నిర్దేశిత సమయంలో ఫైలింగ్స్ చేయలేదనీ, కోట్లమంది ప్రజలకు సంబంధించిన విషయం కాబట్టి ఇకపై అలాంటి పొరపాట్లు చేయబోమని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం/సిటిఓ, శేరిలింగంపల్లి జోన్ : జిహెచ్ఎంసి

మెయిల్ : sew.ghmc@gmail.com సెల్ నం : 7337367271

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నిట్ నెం. 05/SE-CTO/SLPZ/GHMC/2024-25, తేది : 23.10.2024

నిట్ నెం. 05/SE-CTO/SLPZ/GHMC/2024-25 తేది : 23.10.2024

పని యొక్క పేరు మనుషులు మరియు యంత్రాలను ఏర్పాటు చేయడం, ఎస్‌డిఎఫ్ కొరకు, సర్కిల్-19, సర్కిల్-20, సర్కిల్-21 & సర్కిల్-22 లలో, సిటిఓ., ఎస్ఎల్‌పిజెడ్, జిహెచ్ఎంసి. (4 ఐటెంలు) అంచనా వ్యయం / ఇసివి (రూ.లక్షలలో) రూ. 126.10 లక్షలు బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ& సమయం 04.03.2024 ఉ. 11.00 గం. 07.03.2024 ఉ. 11.30 గం. ఆఫీసర్ పేరు & చిరునామా, సెల్ నెం. ఎస్ఇ-సిటిఓ, ఎస్ఎల్‌పిజెడ్, జిహెచ్ఎంసి, సెల్ నెం. 7337367271

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్/సిటిఓ, శేరిలింగంపల్లి జోన్ : జిహెచ్ఎంసి

DIPR R.O.No.5756-PP/CL/ADVT/1/2024-25, Dt:23.10.2024

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/326/2024 17-10-2024

Union Bank Of India
Versus
Eminosoft India Pvt Limited and Others

To

(CD 1) Eminosoft India Pvt Limited, Rep. By Its Directors, Plot No. 164, S.No. 48, Kavuri Hills, Madhapur, Hyderabad, Telangana-500081

(CD 2) Nukapogu Srinivasa Rao, S/o N Yesu, Occ: Business, R/o #31-B, Road No.5, Jubilee Hills, Hyderabad, Telangana-33

(CD 3) Panchumarthy Ramakrishna, S/o P. Sambasiva Rao, Occ: Business, R/o. H.No. 24-143/B/1/1P, No. 52,Vishnupuri, Malkajgiri, Hyderabad-500047

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in **OA/321/2021** an amount of **Rs 2977183 (Rupees Twenty Nine Lakhs Seventy Seven Thousands One Hundred Eighty Three Only)** along with pendentelite and future interest @ 12.90 % Simple Interest Yearly w.e.f. **02/07/2021** till realization and costs of **Rs 80810 (Rupees Eighty Thousands Eight Hundred Ten Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited)..

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **19-12-2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date 17-10-2024

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)

ఐబిసి,2016 ప్రకారం విక్రయ ప్రకటన

సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)

CIN -U27100TG2007PLC056809

లిక్విడేటర్ యొక్క కార్యాలయం: 6-3-249/6, "అల్కాజార్ ప్లాజా& టవర్స్" రోడ్ నెం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇ-మెయిల్: crip.sbil@gmail.com

దిగువ పేర్కొన్న మెసర్స్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్), సిఐఎన్ : యు27100టిజి2007పిఎల్‌సి056809 యొక్క ఆస్తుల యొక్క - లిక్విడేషన్ ఎస్టేట్ రూపంలో లిక్విడేషన్‌లో ఉన్నవి లిక్విడేటర్ ద్వారా విక్రయానికి ఉంచబడినవి. సదరు ఆస్తులను మరియు ప్రాపర్టీలను "ఎక్కడ ఎలా ఉన్నదో అదే విధంగా" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదే" "ఎలాంటి రికోర్స్ ప్రాతిపదికత లేకుండా" ఇ-వేలం నిర్వహించి విక్రయించబడును.వివరాలు టేబులర్ రూపంలో దిగువ చూపబడినవి. ఆప్షన్ ఎ లేదా ఆప్షన్ బి:

వివరాలు	వేలం తేదీ మరియు సమయం	రిజర్వ్ ధర	ధరావత్తు (తిరిగి ఇవ్వబడును)	బిడ్ పెంపు మొత్తం
ఐబిబిఐ (లిక్విడేషన్ విధానం) రెగ్యులేషన్స్,2016లోని రెగ్యులేషన్ 32ఎ మరియు 33(1) ప్రకారం మరియు దీనితో పాటుగా చదవదగిన రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం గోయింగ్ కన్‌సెర్న్ విధానం ద్వారా కంపెనీ యొక్క విక్రయం నిర్వహించబడును	19-11-2024, మంగళవారం, ఉ.గం.11-00 నుంచి మ.గం.1-00 వరకు ఐఎస్‌టి	రూ.5.40 కోట్లు	రూ.0.54కోట్లు	రూ.0.10 కోట్లు
ఆప్షన్ 'బి'				
ఐబిబిఐ (లిక్విడేషన్ విధానం) రెగ్యులేషన్స్,2016లోని రెగ్యులేషన్ 32ఎ మరియు 33(1) ప్రకారం మరియు దీనితో పాటుగా చదవదగిన రెగ్యులేషన్ 32(ఎఫ్) ప్రకారం గోయింగ్ కన్‌సెర్న్ విధానం ద్వారా కార్పొరేట్ డెటార్ ద్వారా వాణిజ్యం యొక్క విక్రయం నిర్వహించబడును	19-11-2024, మంగళవారం, ఉ.గం.11-00 నుంచి మ.గం.1-00 వరకు ఐఎస్‌టి	రూ.5.40 కోట్లు	రూ.0.54కోట్లు	రూ.0.10 కోట్లు

1. దిగువ సంతకందారు ద్వారా ఇ-వేలం ప్లాట్‌ఫామ్ విధానం ద్వారా http://nesl.co.in/ (అపరిమిత 5 నిమిషాల నిడివి ద్వారా) ప్లాట్ ఫామ్ ద్వారా విక్రయం నిర్వహించబడును.
2. "ఎక్కడ ఎలా ఉన్నదో అదే విధంగా" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదే" "ఎలాంటి రికోర్స్ ప్రాతిపదికత లేకుండా" విధానం ద్వారా విక్రయం నిర్వహించబడును.
3. ఇ-వేలం ద్వారా విక్రయం యొక్క షరతులు మరియు నిబంధనల కోసం పూర్తి స్థాయిలో ఇ-వేలం యొక్క ప్రాసెస్ డాక్యుమెంట్‌ను పరిశీలించాలి. దీనికి సంబంధించిన వివరాలు http://nesl.co.inవద్ద మరియు www.saibhaskaironslimited.inవద్ద అందుబాటులో ఉంటాయి లేదా atcirp.sbil@gmail.comలిక్విడేటర్ యొక్క మెయిల్‌పై సంప్రదించి కూడా పూర్తి వివరాలను పొందవచ్చును. ఫోన్ నెంబర్: 9959223615.
4. ఇ-వేలం వివరాలు & పాల్గొనేందు కోసం దయచేసి శ్రీ అరవెంతం ఎస్ ఇ వారిని ఫోన్ నెంబర్: 9384676709 పై, ఇ-మెయిల్: araventhanse@nesl.co.inవద్ద లేదా గుంజన్ నారులు వారిని ఫోన్ నెంబర్: 8178446956పై, ఇ-మెయిల్:gunjann@nsel.co.in వద్ద సంప్రదించగలరు.
5. ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పణ కోసం ఆసక్తి కలిగిన బిడ్డర్లంతా చివరి తేదీగా 07-11-2024, గం.5-00 ఐఎస్‌టి గ్రహించాలని కోరడమైనది.
6. ఇఎండి చెల్లింపు కోసం చివరి తేదీ& సమయం & ఇతర దరఖాస్తుల కోసం అర్హులైన బిడ్డర్లు 17-11-2024, సా.గం.5-00 ఐఎస్‌టి గ్రహించాలి.
7. ఔత్సాహిక బిడ్డర్లంతా పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్ సమర్పించాలని కోరడమైనది.
8. ఇ-వేలంలోని షరతులు మరియు నిబంధనలను మార్చడం లేదా రద్దు చేయడం లేదా పొడిగించే అధికారం లిక్విడేటర్‌కు ఉంటుంది.
8. ఇ-వేలం ప్రకటనకు సంబంధించి అనుబంధం/ సందేహాల నివృత్తి& సవరణలు లేదా ఇ-వేలానికి సంబంధించిన ప్రాసెస్ డాక్యుమెంట్ కార్పొరేట్ డెటార్ యొక్క వెబ్‌సైట్ వద్ద అప్లోడ్ చేయబడును (దీనికి సంబంధించి బహిరంగ ప్రకటన లేదా వార్తాపత్రికలో ప్రచురణ లేదా ఇతర మార్గాల ద్వారా ప్రకటన ఇవ్వబడదు)

సం/- డాక్టర్ కొండపల్లి వెంకట శ్రీనివాస్

Reg. No. IBBI/IPA-001/IP-P00520/2017-18/10945

లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్

Email: cirp.sbil@gmail.coms

తేది:24-10-2024
ప్రదేశం: హైదరాబాద్

గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద వారి సమక్షంలో

సిఎ(సిఎఎ) నెం. 24/230/హెచ్‌డిబి/2024

తో సంబంధించి

సిపి(సిఎఎ) నెం. 31/230/హెచ్‌డిబి/2024

కంపెనీల చట్టం, 2013 విషయంలో

మరియు

మహా గణపతి మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో ("విలీనమవుతున్న కంపెనీ 1" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1")

మరియు

మహశ్రీ మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో ("విలీనమవుతున్న కంపెనీ 2" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2")

మరియు

సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో ("విలీనమవుతున్న కంపెనీ 3" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3")

మరియు

ఎస్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో ("విలీనం చేసుకుంటున్న కంపెనీ" (లేదా) "ట్రాన్స్‌ఫరీ కంపెనీ")

మరియు

వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతల విషయంలో

మహా గణపతి మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన అధీకృత సంతకందారు **శ్రీ ఏసు దాస్ చింతమనేనిచే** ప్రాతినిధ్యం వహించబడుతున్నది

...1వ పిటీషనర్/ విలీనమవుతున్న కంపెనీ 1 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1

మరియు

మహశ్రీ మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన అధీకృత సంతకందారు **శ్రీ జి. వెంకటేశ్వరరావుచే** ప్రాతినిధ్యం వహించబడుతున్నది

...2వ పిటీషనర్/ విలీన కంపెనీ 2 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2

సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్

తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన డైరెక్టర్ **శ్రీ శేషు కుమార్ గొర్నేనిచే** ప్రాతినిధ్యం వహించబడుతున్నది

...3వ పిటీషనర్/ విలీనమవుతున్న కంపెనీ 3 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3

ఎస్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్

తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన డైరెక్టర్ **శ్రీమతి ఆషా ప్రియ మండవ** చే ప్రాతినిధ్యం వహించబడుతున్నది

...4వ పిటీషనర్/ విలీనం చేసుకుంటున్న కంపెనీ (లేదా) ట్రాన్స్‌ఫరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఎస్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనం చేసుకుంటున్న కంపెనీ/ ట్రాన్స్‌ఫరీ కంపెనీ) తో మహా గణపతి మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1) మరియు మహశ్రీ మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 2 / ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2) మరియు సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 3/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3) (అన్నీ కలిపి "పిటీషనర్ కంపెనీలు"గా పిలువబడతాయి) మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతల యొక్క విలీన పథకం మంజూరు కొరకు కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 230 నుంచి 232 కంపెనీల చట్టం, 2013 యొక్క ఇతర వర్తించు నిబంధనల క్రింద ఉమ్మడి కంపెనీ పిటిషన్ పిటీషనర్ల కంపెనీచే 20 సెప్టెంబర్ 2024న సమర్పించబడినది మరియు 27 సెప్టెంబర్ 2024న అనుమతించబడినది మరియు సదరు పిటీషన్‌ను 06 డిసెంబర్, 2024న గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద వారి సమక్షంలో విచారణకు నిర్ణయించబడినది.

సదరు పిటీషన్‌కు మద్దతు తెలుపుటకు / వ్యతిరేకించుటకు ఆసక్తి గల ఏ వ్యక్తి అయినా అతని / ఆమె ఉద్దేశ్యం యొక్క ప్రకటన అతని /ఆమె చే సంతకం చేయబడి అతని / ఆమె న్యాయవాదిచే సంతకం చేయబడి అతని / ఆమె పేరు మరియు చిరునామాతో పిటీషన్ యొక్క విచారణకు నిర్ణయించిన తేదీకి కనీసం రెండు రోజులు ముందు పిటీషనర్ల యొక్క న్యాయవాదికి చేరునట్లుగా పిటీషన్ యొక్క న్యాయవాదికి చేరునట్లుగా పంపవలెను. ఒకవేళ అతని / ఆమె పిటీషన్‌ను వ్యతిరేకించుచున్న యెడల వ్యతిరేకించుటకు గల ఆధారాలు లేదా అతని / ఆమె అఫిడవిట్ యొక్క ప్రతిని ఆ ప్రకటనతో జతపర్చవలెను. పిటీషన్ యొక్క ప్రతి కావలసిన ఏ వ్యక్తి అయినా అందుకు నిర్దేశించిన ఛార్జీల యొక్క చెల్లింపుపై ఈ దిగువ సంతకందారు నుంచి పొందవచ్చును.

శ్రీ వి.బి. రాజు

పిటీషనర్ల కొరకు న్యాయవాది,

చిరునామా: నెం.106, ధనుంజయ టవర్స్, రోడ్డు నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఫోన్: 9849120947, ఇ-మెయిల్: officevbraj@gmail.com

తేది : 22-10-2024
ప్రదేశం: హైదరాబాద్

NOTIFICATION : TGPGECET – 2023 [Admissions] M.Tech / M.Pharm - SPOT Admissions

GURU NANAK INSTITUTIONS TECHNICAL CAMPUS
(Non – Minority)

Khanapur (V), Ibrahimpatnam (M), Ranga Reddy District – 501 506, Telangana, Ph:08414-20 21 20 Courses: M.Tech – CSE, M.Pharm: Pharmaceutics

SPOT Admissions

Left over / Vacant seats / Cancellations - due to non-reporting of admitted students for M.Tech / M.Pharmacy courses will be filled by eligible candidates under Institutions SPOT Admissions, Candidates, may please report with their original certificates for Spot Admission at Campus on 31-10-2024 from 11.00 AM to 03.00 PM.

Date:23-10-2024 by Director / Principal

Fee reimbursement is not applicable to the candidates admitted Under Institutional Spot Admissions. The admission will be made as per the norms of Govt. of TGCHE

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया Central Bank of India

అత్తాపూర్ బ్రాంచ్, చిరునామా: ఇంటి నెం.4-3-143/ ఎ, పిపిఆర్ టవర్స్, పిటి-అత్తాపూర్, జిల్లా: రంగారెడ్డి, స్టేట్: తెలంగాణ, పిన్: 500048.

అనుబంధం-4

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం)(స్థిరాస్తి కొరకు)

ఎవైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) మరియు 13(2) దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాల ద్వారా దిగువ పేర్కొన్న సంతకందారు మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అత్తాపూర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న మరియు రుణగ్రహీతయినటువంటి శ్రీ మోదెగుంట మురళి (దరఖాస్తుదారు), తండ్రి: మోదెగుంట రంగయ్య, ప్లాట్ నెం.202, రెండో అంతస్తు, మైత్రి నివాస్, మణికొండ జాగిర్ గ్రామం, మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్: 500089, సహ-దరఖాస్తుదారు: శ్రీమతి మోదెగుంట ప్రవీణ, భర్త: ఎం.మురళి,ప్లాట్ నెం.202, రెండో అంతస్తు, మైత్రి నివాస్, మణికొండ జాగిర్ గ్రామం, మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్: 500089 వారు బకాయి ఉన్న మొత్తం **రూ.39,58,864.68 (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై నాలుగు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** (ఈ మొత్తం తేది:05-08-2024 నాటికి ఉన్న బకాయి వడ్డీతో పాటుగా అసలుతో కలుపుకొని) దీనితో పాటుగా తేది:05-08-2024 నుంచి వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలుపుకొని సంబంధిత నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయిలను చెల్లించాలని కోరుతూ 05-08-2024 తేదీన డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

రుణగ్రహీత మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు, హామీదారుడికి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 ప్రకారం తేది:18,అక్టోబర్,2024 తేదీన తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దని హెచ్చరించడమైనది. సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా సదరు ఆస్తి **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అత్తాపూర్ బ్రాంచ్** వారి యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని మరియు బకాయి ఉన్న మొత్తాన్ని అనగా **రూ.39,58,864.68 (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై నాలుగు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** (ఈ మొత్తం తేది:05-08-2024 నాటికి ఉన్న బకాయి వడ్డీతో పాటుగా అసలుతో కలుపుకొని) దీనితో పాటుగా తేది:05-08-2024 నుంచి వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుందని తెలియజేయడమైనది.

రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) ప్రకారం బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

స్థిరాస్తి యొక్క వివరణ:

క్ర.సం.	సెక్యూర్డ్ ఆస్తి / తనఖాపెట్టిన ఆస్తి యొక్క వివరాలు
1	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.202 (డోర్ నెం.2-2/48/202, పిటిఐఎన్ నెం.1261107319) రెండో అంతస్తు, మైత్రి నివాస్, దీనితో పాటుగా నిర్మిత విస్తీర్ణం 900 చ.అ. కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ ఏరియాతో పాటుగా, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 18.5చగ. (మొత్తం విస్తీర్ణం 388 చ.గ.) ప్లాట్ నెంబర్లు 36 మరియు 37, సర్వే నెంబర్లు 28 మరియు 29, మణికొండ జాగిర్ గ్రామం, ప్రస్తుతం మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం (ఇంతకుముందు రాజేంద్రనగర్ మండలం), రంగారెడ్డి జిల్లా, తెలంగాణ మరియు హద్దులు: **స్థలం యొక్క హద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.35, దక్షిణం: ప్లాట్ నెం.38, తూర్పు: ప్లాట్ నెంబర్లు 72 మరియు 73, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ యొక్క హద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు మరియు కారిడార్.

ప్రదేశం : హైదరాబాద్
తేది:18-10-2024

సం/- అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తెలంగాణ ప్రభుత్వం

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సరూర్‌నగర్ సర్కిల్-5

తేది : 23.10.2024

నిట్ నెం. 15/EE5/SRNR/GHMC/2024-25 తేది : 23.10.2024 పని యొక్క పేరు (1) సంఖ్య పని కొరకు "సిసి రోడ్" అంచనా వ్యయం రూ. 48.00 లక్షలు బిడ్ల స్వీకరణకు చివరి తేదీ & సమయం 30.10.2024 @ సా. 3.01 గం. ఆఫీసర్ పేరు & చిరునామా, సెల్ నెం. శ్రీ కె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, జిహెచ్ఎంసి, (ఎం) : 9989930602. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://www.eprocurement. telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, జిహెచ్ఎంసి.

DIPR R.O.No.5734-PP/CL/ADVT/1/2024-25, Dt:23.10.2024

CIGNITI TECHNOLOGIES LIMITED

(A Coforge Company)

Regd. Office : Suite 106, 107, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad – 500082

CIN: L72200TG1998PLC030081, Website: www.cigniti.com, E-mail: company.secretary@cigniti.com, Tele Fax No.:9140-40382299

Recommendations of the Committee of Independent Directors (**"IDC"**) of Cigniti Technologies Limited (**"Target Company"**) on the open offer made by Coforge Limited (**"Acquirer"**) along with Coforge Pte.Limited (**"PAC"**) to the public shareholders of the Target Company (**" Shareholders"**) under Regulation 26(7) of the Securities Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto (**"SEBI (SAST) Regulations, 2011"**)

1.	Date	October 22, 2024
2.	Name of the Target Company ("TC")	Cigniti Technologies Limited
3.	Details of the Offer pertaining to TC	The Offer is being made by Acquirer along with PAC pursuant to Regulation 3(1) and Regulation 4 of SEBI (SAST) Regulations, 2011 for acquisition of up to 71,62,210 (Seventy One Lakh sixty Two thousand Two Hundred and Ten only) fully paid-up equity shares of face value of Rs.10 /- representing 26.00% of the Expanded Voting Share Capital of Target Company at the **price** of Rs. 1415/- (One Thousand four Hundred and fifteen Only) **("Offer price")** per equity share in Cash.Public Announcement dated May 2, 2024 ("PA");Detailed Public Statement dated May 8, 2024 which was published on May 9, 2024 ("DPS");Draft Letter of Offer dated May 16, 2024 ("DLoF")
4.	Name of the Acquirers & PAC	1. Coforge Limited **("Acquirer")**
		2. Coforge Pte. Limited **("PAC")**
5.	Name of the manager to the offer	IIFL SECURITIES LIMITED Address: 24th Floor, One Lodha Place, Senapati Bapat Marg, Lower Parel (West), Mumbai 400 013, Maharashtra, India **SEBI registration no.: INM000010940**
6.	Members of the Committee of Independent Directors (IDC)	1. Mr. D.K.Singh
		2. Mr. Manish Sarraf
		3. Ms. Mohua Sengupta
7.	IDC Member's relationship with the Target Company (Director, Equity shares owned, any other contract/relationship), if any	None of the members of the Independent Director Committee is related to Target Company except as Independent Director. Except as mentioned below, none of them is holding any equity shares, or having any contractual or other relationship with the TC : (a) Mr. D.K.Singh is Chairperson of Nomination & Remuneration Committee and member of Audit Committee & Risk Management Committee of the Target Company. (b) Mr. Manish Sarraf is the Chairperson of Audit Committee and member of the Stakeholders Relationship Committee of the Target Company. (c) Ms. Mohua Sengupta is a member of Nomination & Remuneration Committee. Corporate Social Responsibility Committee and Risk Management Committee of the Target Company.
8.	Trading in the Equity shares / other securities of the TC by IDC Members.	No trading in the Equity Shares of the Target Company has been done by any of the IDC Members during the period of (a) 12 Months prior to the date of Public Announcement (b) period from the date of the PA till the date of this recommendation.
9.	IDC Member's relationship with the acquirers (Director, Equity shares owned, any other contract/ relationship), if any	None of the IDC Members: (i) holds any equity shares or other securities of the Acquirer; or PAC and (ii) holds any contracts, nor have any relationship with the Acquirer or PAC in their personal capacities except that Mr.D.K Singh is Independent Director on Board of Acquirer and Mr. Manish Sarraf is Independent Director on the Board of subsidiary Company of Acquirer.
10.	Trading in the Equity shares / other securities of the acquirers by IDC Members.	No trading in the Equity Shares / Other securities of the Acquirer or PAC by any of the IDC Members during the period of (a) 12 Months prior to the date of Public Announcement (b) period from the date of the PA till the date of this recommendation.
11.	Recommendation on the Open Offer, as to whether the offer, is or is not, fair and reasonable.	Based on the review of the public announcement, detailed public statement and draft letter of offer. IDC Members believe that the Offer is fair and reasonable and in line with the regulations and offer price of Rs. 1415/- per equity share is in accordance with the SEBI (SAST) Regulations, 2011.
12.	Summary of reasons for recommendation	IDC has taken into consideration the following for making the recommendation:IDC has reviewed: a) The public Announcement ("PA") dated May 2, 2024; b) The Detailed Public Announcement ("DPS") dated May 8, 2024 which was published on May 9, 2024; c) The Draft Letter of Offer ("DLOF") dated May 16, 2024; Based on review of PA, DPS and DLOF, the IDC Members are of the view that the Offer Price of Rs. 1415/- is in line with the parameters prescribed by SEBI in SEBI (SAST) Regulations, 2011. However, the Public Shareholders should independently evaluate the Offer and take informed decision on the matter. The shareholders have an option to either tender the equity shares held by them or remain invested in the Target Company. The market price of the Target Company has been trading at a price lower than that of the Offer Price.
13.	Disclosure of the voting pattern	All the IDC members unanimously voted in favor of recommending the Open Offer proposal.
14.	Details of Independent Advisors, if any.	None
15.	Any other matter to be highlighted	None

To the best of our knowledge and belief, after making proper enquiry, the information contains in or accompanying this statement is, in all material respect, true and correct and not misleading, whether by omission of any information or otherwise, and includes all the information required to be disclosed by the Target Company under the SEBI (SAST) Regulations, 2011.

For and on behalf of the Committee of Independent Directors of Cigniti Technologies Limited
Sd/-
Mr. D.K.Singh
Chairman of IDC

Place : Hyderabad
Date : 22-10-2024

ZENOTECH LABORATORIES LIMITED

CIN: L27100TG1989PLC010122
Survey No. 250-252, Turkapally (V), Shameerpet (M), Hyderabad - 500078
Phone:+91 90320 44584/585/586 Website: www.zenotechlab.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, వాటా మరియు ఈక్విటీ వాటా డేటా మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
	30.09.2024 Unaudited	30.06.2024 Unaudited	30.09.2023 Unaudited	30.09.2024 Unaudited	30.09.2023 Unaudited	31.03.2024 Audited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1,010.82	1,024.96	1,172.04	2,035.78	2,117.68	4,183.72
మినహాయింపుగల ఐటెంలు మరియు పన్నుకు ముందు నికర లాభం/(నష్టం)	100.25	204.55	389.84	304.80	596.54	1,114.14
మినహాయింపుగల ఐటెంలు	134.80	-	-	134.80	-	-
మినహాయింపుగల ఐటెంలు మరియు పన్ను తరువాత నికర లాభం/ (నష్టం)	134.74	128.97	283.40	263.71	427.88	829.87
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు పన్ను తరువాత ఇతర సమగ్ర ఆదాయం)	134.06	128.29	284.16	262.35	429.48	827.15
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	6,103.06	6,103.06	6,103.06	6,103.06	6,103.06	6,103.06
గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	2,951.10
వాటా ఒక్కింటికి రాబడి/(నష్టం) (బేసిక్ & డైల్యూటెడ్) (ముఖ విలువ వాటా ఒక్కింటికి రూ.10/-)	0.22	0.21	0.46	0.43	0.70	1.36

గమనికలు:

1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 23 అక్టోబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) ఈ ఆర్థిక ఫలితాలు ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలు మరియు దానిలో జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్ధేశించబడిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ("ఐఎన్‌డి ఏఎస్")ను అనుసరించి సిద్ధం చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేయబడిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.zenotechlab.com) పై అందుబాటులో ఉంటాయి.

for **Zenotech Laboratories Limited**
Sd/-
Smt. Kavita Rakesh Shah
Chairperson of the Board meeting
DIN-02566732

Place : Mumbai
Date : October 23, 2024



మహాయుతిలో అసమ్మతి మంటలు

బీజేపీ అభ్యర్థులపై శివసైనికుల తిరుగుబాటు

నాలుగు స్థానాల్లో పోటీకి సన్నాహాలు

ముంబయి : మహారాష్ట్రలో అధికార మహాయుతిలో అసమ్మతి మంటలు చెలరేగుతున్నాయి. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన 99 మంది అభ్యర్థుల జాబితాపై శివసేన మండిపడుతోంది. ముఖ్యంగా కల్యాణ్ ఈస్ట్, థానే, నవీ ముంబయి, ముర్బాద్ స్థానాలలో బీజేపీ ప్రకటించిన అభ్యర్థులకు శివసేన నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ స్థానాలలో పోటీకి దిగాలని స్థానిక శివసేన నేతలు నిర్ణయించుకున్నారు. కల్యాణ్ ఈస్ట్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ భార్య సులభా గైక్వాడ్‌ను బీజేపీ బరిలో దింపింది. ఆమెకు మద్దతుగా ప్రచారం చేసే ప్రశ్నే లేదని స్థానిక శివసేన కార్యకర్తలు తెగేసి చెప్పారు. ఉల్హాస్‌నగర్‌లోని ఓ పోలీస్ స్టేషన్‌లో శివసేన నాయకుడు మహేష్ గైక్వాడ్‌పై గణపత్ కాల్పులు జరిపారు. ప్రస్తుతం ఆయన ఈ కేసులో జైలులో ఉన్నారు. ఆయన భార్యకు బీజేపీ టిక్కెట్ ఇవ్వడాన్ని శివసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారు. అభ్యర్థిని మార్చాలంటూ వారు ప్రదర్శన కూడా నిర్వహించారు.

థానేలో సంజయ్ ఖేల్కర్‌కు బీజేపీ టిక్కెట్ ఇవ్వడాన్ని కూడా శివసేన కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. ఈ నియోజకవర్గం శివసేన అధిపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు కంచుకోట అని వారు గుర్తు చేశారు. నవీ ముంబయిలోని ఐరోలీలో గణేష్ నాయక్‌ను, ముర్బాద్‌లో కిషన్ కాథోర్‌ను బీజేపీ పోటీకి నిలపడం కూడా శివసేన ఆగ్రహానికి కారణమవుతోంది. ఈ స్థానాలలో షిండే నేతృత్వంలోని శివసేన అభ్యర్థులను నిలపాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుండగా షిండే సేన మంగళవారం రాత్రి 45 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం ఏక్‌నాథ్ షిండే థానేలోని కప్రీ-పంచ్‌పకడీ నుండి పోటీ చేస్తారు. ఉద్ధవ్ ఠాక్రేపై తిరుగుబాటు చేసి ఏక్‌నాథ్ పంచన చేరిన ఎమ్మెల్యేలందరికీ టిక్కెట్లు దక్కాయి. మహారాష్ట్రలో నవంబర్ 20న ఎన్నికలు జరుగుతాయి. 23న ఫలితాలు ప్రకటిస్తారు.

ఈడీ మౌనానికి అర్థాలే వేరులే !

'స్కిల్' కేసులో చంద్రబాబుకు తాత్కాలిక ఊరట

- క్లీన్‌చిట్ ఇవ్వని దర్యాప్తు సంస్థ
- పూర్తికాని విచారణ
- అన్ని ఆప్షన్లూ బీజేపీ వద్దే

అడకత్తెరలో పోకచెక్కలా ఏపీ సీఎం



న్యూఢిల్లీ : ఈడీ అధికారులు ఈ నెల 15వ తేదీన హైదరాబాదులో రూ.23.54 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేశారు. ఇవి సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ అండ్ డిజైన్‌టెక్ సిస్టమ్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్‌లకు చెందిన ఆస్తులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణానికి సంబంధించి ఈడీ ఈ చర్య తీసుకుంది. ఈ కేసులోనే ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోయిన సంవత్సరం 53 రోజులు జైలులో గడిపారు. ఇదంతా గత చరిత్ర. అయితే రూ.371 కోట్ల ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఈ కేసులో చంద్రబాబు ప్రమేయం ఉన్నదా లేదా అనే విషయంపై ఈడీ ఇప్పటి వరకూ పెదవి విప్పలేదు. దర్యాప్తు సంస్థ నుండి అధికారిక ప్రకటన ఏదీ విడుదల కానప్పటికీ పలు మీడియా సంస్థలు, సీనియర్ పాత్రికేయులు ఆయనకు క్లీన్‌చిట్ ఇచ్చారు.

అయితే ఇదంతా బీజేపీ 'వాషింగ్ మిషన్' వ్యూహంలో భాగమేనని కొందరు విమర్శకులు వ్యాఖ్యానించారు. కేంద్ర దర్యాప్తు సంస్థల నుండి కేసులు ఎదుర్కొంటున్న నాయకులు ఎన్డీఏలో చేరగానే పునీతులవుతున్నారని, వారిపై ఉన్న కేసులన్నీ అటకెక్కుతున్నాయని వారు గుర్తు చేశారు. చంద్రబాబు ప్రస్తుతం ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే.

ఏమిటీ కేసు?

తాను రూ.23.54 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశానని ఈడీ ఓ పత్రికా ప్రకటనలో ధృవీకరించింది. అయితే చంద్రబాబు పేరును అందులో ప్రస్తావించలేదు. అదే సమయంలో ఆయన ప్రమేయంపై నిర్ధారణకు వచ్చానని కూడా చెప్పలేదు. 2002వ సంవత్సరపు మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద సీమెన్స్ ఎగ్జిక్యూటివ్‌ల ఆస్తులు జప్తు చేశారు. ప్రభుత్వం చేపట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కోసం ఉద్దేశించిన నిధులను దుర్వినియోగం చేశారంటూ వచ్చిన ఆరోపణలపై ఈడీ విచారణ జరుపుతోంది. అందులో భాగంగానే ఆస్తుల జప్తు జరిగింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 2014-19 కాలంలో ఏపీఎస్-ఎస్‌డీసీ ప్రాజెక్టును చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాభివృద్ధి కోసం దీనిని ఉద్దేశించారు. అయితే దీనికి కేటాయించిన రూ.371 కోట్ల నిధులను షెల్ కంపెనీల ద్వారా దారి మళ్లించారని ఆరోపణలు వచ్చాయి. పరికరాలు, సేవల పేరుతో సిమెన్స్ ఎగ్జిక్యూటివ్‌లు, కొందరు కీలక వ్యక్తులు నిధులను పక్కదారి పట్టించారన్నది ప్రధాన అభియోగం.

ఈడీ ప్రకటనలో ఏముంది?

ఈడీ పత్రికా ప్రకటన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చిందంటూ మీడియాలో వార్తలు వచ్చాయి. చంద్రబాబు ప్రమేయంపై ఈడీ మౌనం వహించడం అంటే ఆయన పాత్ర ఏమీ లేదని చెప్పడమేనని చాలా మంది అభిప్రాయపడ్డారు. అయితే ఈడీ ప్రకటనను జాగ్రత్తగా పరిశీలిస్తే అర్థమవుతోంది ఏమిటంటే...ఇప్పటి వరకూ జరిగిన విచారణలో చంద్రబాబు ప్రమేయం ఏమీ కన్పించలేదని ఈడీ చెప్పింది. అదే సమయంలో విచారణ పూర్తయినట్లు ఆ ప్రకటనలో తెలుపలేదు. ఎన్డీఏతో దోస్తీ కారణంగానే చంద్రబాబుకు ఈ కుంభకోణంలో తాత్కాలిక ఊరట లభించి ఉండవచ్చునని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఎన్డీఏ కూటమి నుండి బాబు బయటికి వస్తే పరిస్థితిలో మార్పు రావచ్చునని కూడా వారు చెప్పారు.

'వాషింగ్ మిషన్' వ్యూహం

గడచిన దశాబ్ద కాలంలో రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఈడీ, సీబీఐ, ఆదాయపన్ను వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ పావులుగా వాడుకున్నదని విమర్శకులు ఆరోపిస్తున్నారు. బీజేపీతో చేయి కలపడమో లేదా చట్టపరంగా సవాళ్లను ఎదుర్కోవడమో తప్ప ప్రతిపక్ష నేతలకు మరో ప్రత్యామ్నాయం లేకుండా చేశారు. కాంగ్రెస్, ఎన్సీపీ, తృణమూల్ కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు బీజేపీలో చేరిన తర్వాతే వారిపై కేసుల విచారణ నెమ్మదించింది. కేసులు పూర్తిగా అటకెక్కిన ఉదంతాలూ ఉన్నాయి.

టీడీపీ సైతం...

ఆశ్చర్యకరమైన విషయమేమంటే తెలుగుదేశం పార్టీ ఈ విషయంలో మౌనాన్ని ఆశ్రయించడం. పార్టీ ప్రతినిధులు అప్పుడప్పుడు చంద్రబాబు నిర్దోషిత్వాన్ని గురించి చెబుతున్నప్పటికీ ఈడీ ప్రకటన తర్వాత విజయోత్సవ పత్రికా గోష్ఠులు, సమావేశాలు జరగలేదు. ఈ కేసుతో చంద్రబాబుకు ఎలాంటి ప్రమేయం లేదని ఈడీ స్పష్టం చేయకపోవడమే దీనికి కారణం. ముమ్ముందు జరిగే విచారణలో చంద్రబాబు ప్రమేయం బయటపడినా, లేదా విచారణ కొత్త రూపు తీసుకున్నా ఇబ్బందులు తప్పవన్న భావనతోనే టీడీపీ ఎలాంటి సంబరాలు జరుపుకోలేదు.

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్‌పై నమోదైన ఆదర్శ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కుంభకోణం కేసు విచారణ ఆయన బీజేపీలో చేరగానే నిలిచిపోయింది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్‌పై నమోదైన సహకార బ్యాంక్ కుంభకోణం కేసు సైతం ఆయన బీజేపీ శిబిరంలోకి రాగానే కోల్డ్‌స్టోరేజీలో చేరింది. ఒకప్పటి టీడీపీ నేతలు సీఎం రమేష్, సుజనా చౌదరిపై దర్యాప్తు సంస్థలు పెట్టిన కేసులు సైతం వారు బీజేపీ పంచన చేరగానే నీరుకారిపోయాయి. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డిపై ఈడీ నమోదు చేసిన అక్రమాస్తుల కేసు విచారణలో జరుగుతున్న జాప్యాన్ని చూసి నత్త కూడా సిగ్గు పడుతోంది. జగన్ ఎన్డీఏకు 'అనధికారిక భాగస్వామి'గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

చక్రబంధంలో చంద్రబాబు

కేంద్రంలో చంద్రబాబు కింగ్‌మేకర్ అని, మోడీ దూకుడుకు ఆయన కళ్లెం వేస్తారని రాజధానిలోని పలువురు పరిశీలకులు తొలుత భావించారు. అయితే అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ కోసం చంద్రబాబు కేంద్ర నిధులపై ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. వీటికి తోడు ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలుకు ఏటా రూ.1.2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో మోడీని ప్రసన్నం చేసుకోవడం మినహా చంద్రబాబుకు మరో దారి లేకుండా పోయింది. తిరుపతి లడ్డూ వివాదాన్ని రాజకీయం చేయడం ద్వారా బీజేపీ ఇప్పటికే ఏపీలో పునాదులు వేసుకునే ప్రయత్నం చేస్తోంది. బీజేపీకి అత్యంత నమ్మకమైన భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా 'సనాతన ధర్మం' వాదాన్ని తలకెత్తుకున్నారు. ఈ పరిణామాలన్నీ చంద్రబాబుకు ఇబ్బంది కలిగించేవే. ఈడీ కేసు విచారణను సజీవంగా ఉంచడం ద్వారా చంద్రబాబును, టీడీపీని బీజేపీ అదుపులో ఉంచవచ్చు. ఏదేమైనా చంద్రబాబు పరిస్థితి ఇప్పుడు అడకత్తెరలో పోకచెక్కలా తయారైందని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

అఖిల్ గొగోయ్‌పై ఎన్ఐఏ కోర్టు అభియోగాలు

- హైకోర్టును ఆశ్రయిస్తానన్న అసోం ఎమ్మెల్యే



న్యూఢిల్లీ : అసోం ఎమ్మెల్యే అఖిల్ గొగోయ్, ఆయన ముగ్గురు అనుచరులపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేక కోర్టు.. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), భారతీయ శిక్షా స్మృతి (ఐపీసీ)లోని పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపింది. 2019, డిసెంబర్‌లో వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలు హింసకు దారి తీసిన విషయంలో ఆయన పాత్రపై కోర్టు ఈ అభియోగాలను ఫ్రేమ్ చేసింది. ప్రస్తుతం, అఖిల్ గొగోయ్.. సిబ్‌సాగర్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద కుట్ర పన్నారని ప్రత్యేక కోర్టు జడ్జి ఎస్.కె శర్మ అఖిల్ గొగోయ్‌పై అభియోగాలు మోపారు. అయితే, ఉపాలోని సెక్షన్ 39ని, ఐపీసీలోని సెక్షన్ 124ఎలను చేర్చటానికి కోర్టు తిరస్కరించింది. తనపై అభియోగాలు మోపటాన్ని తాను గువహతి హైకోర్టులో సవాలు చేయనున్నట్టు అఖిల్ గొగోయ్ తెలిపారు. తనను, తన అనుచరులను జైళ్లలో ఉంచటానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. మేము ప్రజలతో ఉన్నామనడాన్ని ఇది రుజువు చేస్తున్నదని అన్నారు. ఫాసిస్టు, మతతత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడటం చాలా కష్టం, ఖరీదైన వ్యవహారమని తెలిపారు. రాజీపడి, లొంగిపోతే తప్ప ప్రభుత్వం ఎవరినీ వదిలి పెట్టదని ఎక్స్ పోస్ట్‌లో గొగోయ్ పేర్కొన్నారు. ఇక్కడ న్యాయమనేది ఒక నిఘంటువు పదమని వివరించారు.

ఏమిటీ కేసు?

సీఏఏకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్న తర్వాత 2019, డిసెంబర్ 12న అఖిల్ గొగోయ్‌ను అధికారులు ప్రివెంటివ్ కస్టడీలోకి తీసుకున్నారు. 'దేశానికి వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రకటించటం', కుట్ర, అల్లర్ల ఆరోపణలపై ఆయన మీద కేసు నమోదు చేసినట్టు ఎన్ఐఏ వెల్లడించింది. ఆయనను అరెస్టు చేసిన మూడు రోజుల తర్వాత.. కఠినమైన ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద అభియోగాలు నమోదయ్యాయి. అఖిల్ గొగోయ్, ఆయన అనుచరులను ఉగ్రవాద వ్యతిరేక చట్టం నుంచి 2021లో ప్రత్యేక న్యాయస్థానం తప్పించింది. కానీ, గువహతి హైకోర్టు మాత్రం ప్రత్యేక కోర్టు ఆదేశాలను తోసిపుచ్చింది. 2023, ఏప్రిల్ 18న అఖిల్ గొగోయ్‌కు బెయిల్‌ను మంజూరు చేసిన సుప్రీంకోర్టు.. హైకోర్టు ఆదేశాలను మాత్రం సమర్థించింది.

ఒక్కో పార్టీకి 85 సీట్లు

'మహా' విపక్ష కూటమి నిర్ణయం

ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష 'మహా వికాస్ అఘాడీ' కూటమిలో సీట్ల సర్దుబాటు వ్యవహారంలో ఏకాభిప్రాయం కుదిరింది. ఈ కూటమిలోని ప్రధాన పక్షాలైన శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ) పార్టీలు 85 స్థానాల చొప్పున పోటీచేయాలని నిర్ణయిం చాయి. మొత్తంగా 270 సీట్ల విషయంలో ఏకాభిప్రాయం కుదరగా.. మిగతా 18 స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ సహా ఇతర భాగస్వామ్య పక్షాలకు ఇచ్చేందుకు చర్చలు జరుగుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే వెల్లడించారు. ఈ మేరకు ఆయన శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఇతర నేతలతో కలిసి ముంబయిలో మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 సీట్లు ఉండగా.. 270సీట్లపై సామరస్యపూర్వకంగా ఏకా భిప్రాయానికి వచ్చినట్టు వెల్లడించారు. అయితే, సీట్ల పంపకాలపై తుది ఒప్పందానికి సంబంధిం చిన చర్చలు ఇంకా కొనసాగుతున్నట్టు చెప్పారు.

దీనిపై సమాజ్‌వాదీ పార్టీతో పాటు కూటమిలోని ఇతర పార్టీలతో చర్చలు జరిపి.. గురువారం నాటికి అంతా పూర్తి చేస్తామని తెలిపారు. తామంతా మహా వికాస్ అఘాడీ కూటమిగా పోటీ చేస్తున్నామని.. ఎన్నికల్లో 'మహాయుతి కూటమి'పై విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. సీట్ల సర్దుబాటులో జరుగుతోన్న జాప్యం పట్ల చిన్న పార్టీలు గుర్రుగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. సమాజ్‌వాదీ పార్టీ, ఆప్, లెఫ్ట్, పీడబ్ల్యూపీలు కూటమిలో ఉన్నాయి. 12 సీట్లు ఆశిస్తున్న సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే ఐదు చోట్ల అభ్యర్థులను ప్రకటించింది.

సీఎం శిందేపై పోటీ ఎవరంటే?

మరోవైపు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు శివసేన(యూబీటీ) అభ్యర్థుల తొలిజాబితా విడుదలైంది. మొత్తం 65మందితో జాబితాను విడుదల చేసింది. ముంబయిలోని వర్లి నుంచి మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే తనయుడు ఆదిత్య ఠాక్రే పోటీ చేయనున్నారు. సీఎం ఏక్‌నాథ్‌శిందే నియోజక వర్గమైన కోప్రి పాచ్‌పఖడి సీటులో ఆయన రాజకీయ గురువు ఆనంద్ దిఘే సోదరుడి కుమారుడైన కేదార్ దిఘేను ఉద్ధవ్ ఠాక్రే బరిలో దించారు. ప్రస్తుతం కేదార్ దిఘే ఠానే జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఉద్ధవ్ అనుయాయుడు, మాజీ ఎంపీ రాజన్ విచారేకు ఠానే అసెంబ్లీ సీటును కేటాయించారు. అవిభాజ్య శివసేన తరఫున 2009 నుంచి ఏక్‌నాథ్ శిందే కోప్రి పాచ్‌పఖడీ సీటు నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిపై 89వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. సీఎం శిందే అక్టోబర్ 28న నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.



జార్ఖండ్ సీపీఐ(ఎం) అభ్యర్థుల జాబితా విడుదల

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జార్ఖండ్ ఎన్నికలకు సీపీఐ(ఎం) అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. సురేష్ ముండా (తమర్ -ఎస్టీ), సపన్ మహతో (బహరగోర), మధువా కచప్ (సిసాయి - ఎస్టీ), పున్ భూయియో (చత్ర - ఎస్సీ), లఖన్ లాల్ మండల్ (జమ్తారా), షేక్ సైఫుద్దీన్ (పాకుర్), గోపిన్ సోరెన్ (మహేశ్‌పూర్ -ఎస్టీ), సనాతన్ డెహ్రి (జామా -ఎస్టీ), కీర్తి ముండా (మహిళ) (మందర్ -ఎస్టీ) అభ్యర్థులను ప్రకటించింది.

సీపీఐ నుంచి తొమ్మిది మంది..

ఇండియా బ్లాక్ మిత్రపక్షాలు ఆఫర్ చేసిన సీట్ల కేటాయింపులపై సీపీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో సొంతంగా అభ్యర్థులను ప్రకటించింది. కన్హై చంద్రమల్ పహాడియా (నాలా), ఛాయా(శరత్), మహదేవ్ రామ్ (బర్కథా), రుచిర్ తివారీ (డాల్తోగంజ్), సంతోష్ కుమార్ రజక్ (కంకే), సురేష్ కుమార్ భుయా (సిమారియా), డోమన్ భుయా (ఛత్ర), మహేంద్ర ఒరాన్ (బిషన్‌పూర్), ఘన్‌శ్యామ్ పాఠక్ (భవన్‌పూర్)లు పోటీ చేస్తున్నారు. రాంచీ, మండు, బర్కాగావ్ హజారీబాగ్, పోరేయాహత్ అభ్యర్థులను రెండు రోజుల తరువాత ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో రెండు దశల్లో జరగనున్నాయి. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

35 మందితో

జేఎంఎం తొలి జాబితా

బర్‌హైత్ నుంచి హేమంత్ సొరేన్ పోటీ



రాంచీ : జార్ఖండ్ ఎన్నికలలో పోటీ చేసే 35 మంది పార్టీ అభ్యర్థుల జాబితాను జేఎంఎం బుధవారం విడుదల చేసింది. ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ బర్‌హైత్ నుండి, ఆయన భార్య కల్పనా సొరేన్ గండే నుండి పోటీ చేస్తారు. జార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీలలో రెండు దశలుగా ఎన్నికలు జరుగుతాయి. 23న ఫలితాలు ప్రకటిస్తారు. హేమంత్ ప్రస్తుతం సాహిబ్‌గంజ్ జిల్లాలోని బర్‌హైత్ (ఎస్టీ) నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికలలో ఆయన ఈ స్థానం నుండి బీజేపీ అభ్యర్థిపై 25,740 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కల్పనా సొరేన్ గండే స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో 27,149 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. జేఎంఎం అభ్యర్థులలో హేమంత్ సోదరుడు బసంత్ సొరేన్, శాసనసభ స్పీకర్ రబీంద్రనాథ్ మహతో, మంత్రి మిధిలేష్ ఠాగూర్ తదితర ప్రముఖులు ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలలో జేఎంఎం, కాంగ్రెస్ కలిసి 70 సీట్లకు పోటీ చేస్తున్నాయి. ఆర్జేడీ, వామపక్షాలు మిగిలిన 11 స్థానాలలో పోటీ చేస్తాయి. ఆర్జేడీ ఇప్పటికే ఆరుగురు అభ్యర్థులను ప్రకటించింది. ప్రతిపక్ష కూటమిలో బీజేపీ 68, ఏజేఎస్‌యూ 10, జేడీయూ 2, ఎల్జేపీ (రాం విలాస్) ఒక స్థానంలో పోటీ చేస్తాయి.



సైనికుడికి హెల్మెట్ సవాల్

అధునాతనమైనవి అందించటంలో భారత్ వెనకంజ

- బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లతో సరి
- నిపుణులు, మాజీ సైనికుల ఆందోళన
- ఇప్పుడిప్పుడే 'బాలిస్టిక్' వైపునకు..
- ఈ విషయంలో అమెరికా, రష్యా, చైనాలు భేష్

ఒకదేశానికి మరో దేశం నుంచి ముప్పు అనేది ఏ రూపంలో, ఎలా వస్తుందో తెలియదు. కాబట్టి, ఒక దేశం తనను తాను రక్షించుకోవటానికి సైన్యం చాలా కీలకం. ముఖ్యంగా, యుద్ధ సమయంలో సైనికులు ముందుండి పోరాడుతూ దేశ రక్షణకు తమ ప్రాణాలనే ఫణంగా పెడతారు. ఇలాంటి సమయంలో సైనికులకు ఆయుధాలు, తగిన యూనిఫామ్‌తో పాటు హెల్మెట్లు కూడా చాలా కీలకం. యుద్ధ సమయంలో ఈ హెల్మెట్లు సైనికులను రక్షించటంలో ఎంతగానో సహాయ పడతాయి. ఇందుకోసం, ప్రపంచంలోనే శక్తివంతమైన సైన్యాన్ని కలిగి ఉన్న చైనా, అమెరికా, రష్యా దేశాలు తమ సైనికుల కోసం అధునాతన హెల్మెట్లను ఉపయోగిస్తుంటే.. భారత్ మాత్రం ఈ విషయంలో వెనకబడి ఉన్నది. బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లతోనే సరిపెడుతున్నది.

న్యూఢిల్లీ : గతనెల రాజస్థాన్‌లో జరిగిన ఇండియా-యూఎస్ 'యుద్ధ అభ్యాస్'లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇందులో భారత్, అమెరికా బలగాలు ధరించిన హెల్మెట్ల మధ్య పోలిక చర్చకు వచ్చింది. ఈ సంయుక్త మిలిటరీ విన్యాసంలో యూఎస్ సైనికులు బాలిస్టిక్ హెల్మెట్లు ధరించగా.. భారత బలగాలు కేవలం బుల్లెట్-ప్రూఫ్ హెల్మెట్లను ఉపయోగించాయి. భారత సైనికులు ధరించిన బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లతో రక్షణ తక్కువ అని నిపుణులు చెప్తున్నారు. భారత్ బలమైన సైనిక శక్తిని, ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నదనీ, మోడీ పాలనలో భారత్ 'విశ్వగురు'గా ఎదుగుతున్నదని బీజేపీ, ఆ కూటమి నాయకులు తరచూ చెప్పే మాట. అయితే, దేశాన్ని రక్షించే భారత సైనికులకు మోడీ ప్రభుత్వం అధునాతన హెల్మెట్లను కూడా అందించలేకపోతున్నదని విశ్లేషకులు అంటున్నారు.

భారత్, యూఎస్ రెండు దేశాల సైనికులు ధరించిన హెల్మెట్ల గురించి చర్చకు రావటం ఇది మొదటిసారేం కాదు. 2018లో ఉత్తరాఖండ్‌లోని చౌబటియాలో భారత్-అమెరికాలు 'యుద్ధ అభ్యాస్'ను నిర్వహించిన సమయంలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. యూఎస్ సైనికులలో ఒకరికి చెందిన అడ్వాన్స్‌డ్ కాంబాట్ హెల్మెట్‌ను ప్రయత్నిస్తున్న భారత ఆర్మీ సిబ్బంది ఫోటోను యూఎస్ ఆర్మీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. దీంతో ఇరు దేశాల సైనికులు ధరించిన హెల్మెట్ల గురించి విపరీతమైన చర్చ నడిచింది. హెల్మెట్లలో తేడాలను ఎత్తిచూపుతూ.. ఆ సమయంలో చాలా మంది నెటిజన్లు కూడా తీవ్రంగా స్పందించారు.

'పట్కా'లతో ఆర్మీ ఆపరేషన్లు

జమ్మూకాశ్మీర్, ఈశాన్యంలో తిరుగుబాటు నిరోధక ఆపరేషన్లలో భాగంగా భారత సైనికులు జుగాడ్-పట్కాస్‌ను తయారు చేశారు. ఇది మందమైన స్టీల్‌ను, దాని చుట్టూ ఒక వస్త్రాన్ని కలిగి ఉంటుంది. మిలిటెంట్లు ఏకే-47 ల ద్వారా జరిపే క్లోజ్ రేంజ్ భారీ ఫైరింగ్ నుంచి పట్కా.. సైనికులను రక్షిస్తుంది. అయితే, ఈ పట్కాలు దాదాపు 2.5 కేజీలతో బరువుగా ఉంటాయి. అంతేకాదు, ఇవి పూర్తి రక్షణ కల్పించవు. సైనికుడి నుదురు, తల వెనక భాగాన్ని మాత్రమే ఇవి కవర్ చేయగలవు. దీంతో సైనికులు ఈ పట్కాలను ఉపయోగించి గాయపడిన సందర్భాలూ అనేకం ఉన్నాయని నిపుణులు గుర్తు చేస్తున్నారు. భారత ఆర్మీ 2018లో.. దాదాపు 1.6 లక్షల కెవ్లర్-బేస్డ్ హెల్మెట్లను ఆర్డర్ చేసింది. ఇవి చాలా తేలికగా ఉంటాయి. అయితే, ఇప్పటికి కూడా తిరుగుబాటుదారులు, మిలిటెంట్లతో జరిగే క్లోజ్ ఎన్‌కౌంటర్లలో భాగంగా పలు ఆపరేషన్లు జరిగే ప్రాంతాలలో సైనికులు పట్కాల మీదనే ఆధారపడుతుండటం గమనార్హం.

40 శాతం బాలిస్టిక్ హెల్మెట్లు సమకూర్చుకున్న సైన్యం

భారత ఆర్మీ 2020లో ఆర్ఎఫ్ఐ (రిక్వెస్ట్ ఫర్ ఇన్ఫర్మేషన్) జారీ ద్వారా బాలిస్టిక్ హెల్మెట్లను సమకూర్చుకోవటం ప్రారంభించింది. ప్రస్తుతం, 4.8 లక్షల ఫ్రంట్‌లైన్ దళాలకు బాలిస్టిక్ హెల్మెట్లు ఉన్నాయి. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. హెల్మెట్లను సమకూర్చుకోవటం 40 శాతం పూర్తి కాగా, 50 శాతం మిగిలి ఉన్నది. ఏవైనా టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్స్ కోసం మిగతా పది శాతాన్ని పక్కకు పెట్టారు. మెరుగైన రక్షణను అందించే, సైనికుడు పలు గాడ్జెట్‌లను ఉపయోగించుకోవటానికి అనువైన ప్రత్యేకమైన బాలిస్టిక్ హెల్మెట్లను పలు ఆర్మీ కమాండోలు, ప్రత్యేక యూనిట్లు సమకూర్చుకున్నాయి. యూఎస్ తయారు చేసిన 'ఎక్స్‌ఫి ల్' హైకట్ బాలిస్టిక్ హెల్మెట్‌ను 2020లో పరిమిత సంఖ్యలో భారత్ పొందింది.

భారత సైనికులకు 2018 వరకు మోడల్ 1974 హెల్మెట్లు ఉండేవి. వీటి స్థానంలో.. కాన్పూర్ కేంద్రంగా పని చేసే ఎంకేయూ కంపెనీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లు వచ్చి చేరాయి. మోడల్ 1974 హెల్మెట్ 9ఎంఎం కార్బైన్ నుంచి వచ్చే ఒక రౌండ్‌ను తట్టుకోగలదు. కానీ క్లోజ్ రేంజ్‌లో ఒక ఏకే-47 రౌండ్ ఆ హెల్మెట్‌ను తేలిగ్గా గుచ్చుకుంటూ వెళ్లగలదని నిపుణులు చెప్తున్నారు. 2018లో భారత ఆర్మీ 1.58 లక్షల బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లను ఎంకేయూ నుంచి ఆర్డర్ చేసింది. అయితే, ఇవి ఏకే-47 బుల్లెట్ల నుంచి రక్షణ కల్పించలేదని నిపుణులు, మాజీ సైనికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యూఎస్, రష్యా, చైనా దేశాల్లో అధునాతన హెల్మెట్లు

యూఎస్.. పర్సనల్ ఆర్మోర్ సిస్టమ్ ఫర్ గ్రౌండ్ ట్రూప్స్ (పీఏఎస్జీటీ) హెల్మెట్ల స్థానంలో అడ్వాన్స్‌డ్ కొంబాట్ హెల్మెట్‌ను తీసుకొచ్చింది. ఇది పీఏఎస్టీటీ కంటే తేలికగా ఉండటంతో పాటు నైట్ విజన్ గాగుల్ (ఎన్‌వీజీ) బ్రాకెట్ హోల్‌ను కలిగి ఉంటుంది. ప్రస్తుతం, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు అడ్వాన్స్‌డ్ హెల్మెట్లను ఉపయోగిస్తున్నాయి. సాంకేతికతను చొప్పిస్తూ తమ దేశ సైనికులకు యుద్ధ రంగంలో పని సులువుగా అయ్యేలా ఈ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా కొత్త వెర్షన్ హెల్మెట్లను యూఎస్ తమ సైనికులకు అందిస్తున్నది. ఆర్మీ టైమ్స్ సమాచారం ప్రకారం.. ఇంటిగ్రేటెడ్ హెడ్ ప్రొటెక్షన్ సిస్టమ్ (ఐహెచ్‌పీఎస్)కు తర్వాతి జనరేషన్ హెల్మెట్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో యూఎస్ ఆర్మీ అందుకున్నది. దీని బరువు కేవలం 1.48 కేజీలు. యూఎస్ కొన్ని పీఏఎస్టీటీతో పాటు మోడ్యులర్ ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్స్ హెల్మెట్ (ఎంఐసీహెచ్)ను ఉపయోగిస్తున్నది.

రష్యన్ ఆర్మీ 6బీ47 హెల్మెట్లను వాడుతున్నది. ఇవి బాలిస్టిక్ హెల్మెట్లు. ది స్టీల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తయారు చేసిన బార్స్-ఎల్ హెల్మెట్‌ను కూడా రష్యా ఉపయోగిస్తున్నది. పాత ఎస్ఎస్‌హెచ్-68 హెల్మెట్ల స్థానంలో తీసుకొచ్చిన 6బీ7 హెల్మెట్లనూ రష్యా దళాలు వాడుతున్నాయి. చైనా గతంలో స్టీల్ జీకే80 హెల్మెట్లను వాడింది. ప్రస్తుతం, చైనా మిలిటరీకి టైప్ 21 పీఎల్ఏ హెల్మెట్ అందుబాటులోకి రానున్నది. అలాగే, బాంబ్-ట్రిగ్గరింగ్ బటన్, 'సెల్ఫ్ డిస్ట్రక్ట్' బటన్ వంటి సాంకేతికతను కలిగి ఉన్న అడ్వాన్స్‌డ్ ఆంటెనా హెల్మెట్లను చైనా కలిగి ఉన్నదని కొన్ని నివేదికలు చెప్తున్నాయి.

సంపాదకీయం

గురివిందలు



చెప్పేవాడికి వినేవాడు లోకువ..బహుశా ఈ సామెత బీజేపీ రాష్ట్ర నేతలకు బాగా నప్పినట్టుంది. తెలంగాణ ప్రజానీకం తామేం చెప్పినా వింటారు..'ఉ' కొడతారనే ధోరణితో వారు వ్యవహరిస్తున్నారు.ఇటీవల కాలంలో రాష్ట్రంలో చోటుచేసుకున్న పలు ఘటనలు, వాటికి సంబంధించి కేంద్ర మంత్రులు గంగవరపు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్, ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. కేంద్రంలో గత పదకొండేండ్ల నుంచి కుర్చీ మీద కూర్చున్న పార్టీ బీజేపీ.అది 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, ముఖ్యంగా ఉద్యోగం, ఉపాధి అవకాశాలు, విదేశాల్లోని నల్లధనాన్ని వెనక్కి తెస్తాం, ప్రతీ ఒక్క భారతీయుడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని చెప్పటమనే అంశాల్లో ఒక్కటంటే ఒక్కటీ నెరవేర్చలేదు. ఇప్పుడు ఈ వాస్తవాలను పక్కనబెట్టి... తగుదునమ్మా అంటూ కిషన్‌రెడ్డి, సంజయ్, రాజేందర్‌లు రాష్ట్ర ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోస్తున్నారు. వాస్తవానికి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి రేవంత్ సర్కార్... పెద్ద కితాబులివ్వాల్సిన పనులేవీ చేయకపోయినా మాటమీద నిలబడని బీజేపీ, కాంగ్రెస్ హామీల అమలు గురించి మాట్లాడటం విడ్డూరమే మరి. పైగా కొన్నిచోట్ల చోటు చేసుకున్న ఘటనల ఆధారంగా మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు చూడటం ఆ పార్టీ నేతల అవకాశవాదానికి పరాకాష్ట.

> తెలంగాణలో బాధ్యతగల ప్రతిపక్షంగా బీజేపీ... రేవంత్ సర్కారుకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇవ్వటాన్ని ఎవ్వరూ తప్పుబట్టరు. కానీ అందుకు భిన్నంగా కాషాయ పార్టీ వ్యవహారిం చటం ప్రమాదకరం. ఇక మోడీ ఏలుబడిలో వివిధ రాష్ట్రాల్లో కొనసాగిన మత కల్లోలాలు, ఉద్రిక్తతలు, మైనారిటీలు, దళితులపై దాడులు దేశ ప్రజానీకం మొత్తానికి ఎరుకే. వాటిని మరిచి, ఇప్పుడు ఈటల రాజేందర్... 'ఒక మతానికి' చెందిన ఆత్మగౌరవం దెబ్బతిన్నది, సంస్కృతి, సంప్రదాయాలను మంటగలుపుతున్నా రంటూ వ్యాఖ్యానిం చటం దేనికి సంకేతం.

కొద్దిరోజుల క్రితం కేంద్రమంత్రి బండి సంజయ్... గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతు ప్రకటించి, నానా యాగీ చేశారు. వారిపట్ల రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఆయన తూర్పారబట్టటమేగాక, ఆ పరీక్షను వాయిదా వేసి తీరాల్సిందేనని పట్టుబట్టారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కాబట్టి, దానిపై ఎవరూ మాట్లాడకూడదు. కానీ 2014 ఎన్నికల్లో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ గద్దెనెక్కిన ప్రధాని మోడీ... ఇప్పటి వరకూ 22 కోట్ల ఉద్యోగాలివ్వాలి కదా? పదకొండేండ్ల ఏలుబడిలో కొత్త ఉద్యోగాల సంగతి తర్వాత, ఉన్న కొలువులను ఊడబెరుకుతున్నది ఎవరు? రైల్వేలో 25 వేలకు పైగా ఖాళీలుంటే వాటిని భర్తీ చేయకుండా వదిలేస్తున్నది ఎవరు? పైగా స్కేల్ 1 నుంచి 7 వరకు (నాన్ గెజిటెడ్ పోస్టులు) ఉన్న విశ్రాంత ఉద్యోగులతో వాటిని భర్తీ చేస్తున్నారు తప్పితే చదువుకున్న యువతీ యువకులక ఉద్యోగాలిస్తున్నారా? చివరకు సైన్యంలో 'అగ్నివీరుల' పేరిట కాంట్రాక్టు వ్యవస్థను తీసుకొచ్చింది ఇదే బీజేపీ కాదా? ఐదేండ్ల కాంట్రాక్టు పేరుతో ఆ అగ్నివీరులను వాడుకునేది, కనీసం చనిపోతే అధికారిక అంత్యక్రియలకు కూడా నోచుకోకుండా చేస్తున్నది మోడీ సర్కారే కదా? వీటన్నింటికీ బండి సంజయ్ సమాధానమేంటి?

ఇదే సమయంలో తెలంగాణలో జీవో 29లోని తప్పొప్పుల గురించి ఆయన ప్రస్తావించటం ఒక ఎత్తయితే, ఇక్కడ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తోందంటూ వితండ వాదన చేయటం మరో ఎత్తు. దేశంలోని ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్లను ఎత్తేసే అధికారం లేదనే విషయం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయిన బండి సంజయ్‌కు తెలియదా? అంటే కచ్చితంగా తెలుసు. కానీ ఉద్దేశపూర్వకంగానే గ్రూప్ అభ్యర్థులను ఆయన తప్పుదోవపట్టిస్తున్నారు. ఇది మరింత దుర్మార్గం.

ఇక గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టిన బీజేపీ, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి... ఇక్కడ మాత్రం మూసీనది ప్రక్షాళన, దాని పునరుజ్జీవాన్ని వ్యతిరేకిస్తుండటం హాస్యాస్పదం. పైగా కేంద్ర ప్రభుత్వ పెద్దలే ధర్నాకు పూనుకుంటామంటూ ప్రకటించటం విడ్డూరం. మూసీ బాధితులు, నిర్వాసితుల పక్షాన నిలబడాలన్న చిత్తశుద్ధి నిజంగా ఉంటే, కేంద్రం వారి చేతిలోనే ఉంది కాబట్టి, అక్కడినుంచి చాలినన్ని నిధులిప్పించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలబడాలి. తెలంగాణలో బాధ్యతగల ప్రతిపక్షంగా బీజేపీ... రేవంత్ సర్కారుకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇవ్వటాన్ని ఎవ్వరూ తప్పుబట్టరు. కానీ అందుకు భిన్నంగా కాషాయ పార్టీ వ్యవహారిం చటం ప్రమాదకరం. ఇక మోడీ ఏలుబడిలో వివిధ రాష్ట్రాల్లో కొనసాగిన మత కల్లోలాలు, ఉద్రిక్తతలు, మైనారిటీలు, దళితులపై దాడులు దేశ ప్రజానీకం మొత్తానికి ఎరుకే. వాటిని మరిచి, ఇప్పుడు ఈటల రాజేందర్... 'ఒక మతానికి చెందిన ఆత్మగౌరవం దెబ్బతిన్నది, సంస్కృతి, సంప్రదాయాలను మంటగలుపుతున్నారంటూ' వ్యాఖ్యానిం చటం దేనికి సంకేతం? తద్వారా ఆయన తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇవ్వదలిచారు?

బీజేపీకి చెందిన ఈ ముగ్గురు అగ్రనేతలు, వారు చేసిన ప్రసంగాలు, వ్యాఖ్యలనుబట్టి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బలపడేందుకు కమలదళం ఇప్పటి నుంచే సన్నాహాలు మొదలుపెట్టిందని విదితమవుతున్నది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు గెలిచిన ఆ పార్టీ... వచ్చేసారి ఎలక్షన్ల కోసం 'ఏమైనా చేస్తాం, ఎంతకైనా తెగిస్తాం...' అనే రీతిలో వ్యవహరిస్తోంది. ఆ వ్యూహంలో భాగంగానే రెచ్చగొట్టుడే లక్ష్యంగా, ఉద్రిక్తతలు రేపటమే ఉద్దేశంగా దాని కార్యక్రమాలుండటం ఆందోళనకరం, అభ్యంతరకరం. ఇది మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న తెలంగాణకు, హైదరాబాద్‌కు ఎంతమాత్రమూ క్షేమదాయకం కాదు. అందువల్ల 'గురివింద తన నలుపెరగదన్నట్టు' తామిచ్చిన హామీలు, వాగ్దానాల గురించి నోరు మెదపకుండా, ప్రజల దృష్టిని వాటిపై నుంచి మరల్చేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ పరివారం ఆటల్ని సాగనివ్వొద్దు. అందుకే సాయుధ పోరాట వారసులైన తెలంగాణ పౌరులారా.. తస్మాత్ జాగ్రత్త...

దాన ధర్మాలకు ధనం ఎక్కడిది?




రంగనాయకమ్మ

ఈ మధ్య 'రతన్ టాటా' అనే ఒక 'శత కోటీశ్వరుడైన', కోట్లు, కోట్లు, కోట్లు, కోటాను కోట్లు గల, పారిశ్రామికవేత్త మరణానికి సంబంధించిన వార్తల్ని, అన్ని భాషల పత్రికలూ ప్రచురించడాలూ, టీవీ చానళ్ళు ప్రసారాలు చెయ్యడాలూ, రెండు మూడు రోజులపాటు నిర్విరామంగా జరిగింది. ఆ శత కోటీశ్వరుడి బాల్యం నించీ, వృద్ధాప్యం వరకూ, ఫొటోలతో సహా సమస్త వివరాలనూ, ఆయా కాలాల లెక్కలతో నిరంతరాయంగా ఇచ్చుకుంటూ వచ్చాయి! పాఠకులూ! ఒక మామూలు వార్త కూడా చదవండి! జెంషెడ్‌పూర్‌లోని, టాటా ఉక్కు ఫ్యాక్టరీలో, మొన్న జులై 7న, నరేష్ ప్రసాద్ అనే 32 ఏళ్ళ కార్మికుడు పని ఒత్తిడిలో, క్రేన్ మీద నించీ జారిపడి, చచ్చిపోతే, అది మాత్రం, అతి చిన్న సాధారణ స్థానిక వార్త అయింది! ధనికుడి మరణానికీ, పేదవాడి మరణానికీ, విలువల్లో ఎంత తేడాయో చూడండి! ఆ యువకుడు, ఈ టాటా కంపెనీలో ఉద్యోగంలో ఎందుకు చేరాడంటే, ఈ కంపెనీలో వున్న ఒక పథకం వల్ల. అదేమిటంటే, 'ఒక ఉద్యోగం వదులుకో, ఒక ఉద్యోగం అందుకో!' (లీవ్ ఎ జాబ్, గెట్ ఎ జాబ్) అనే పథకం అది! ఆ పథకం కింద, ఆ యువ కార్మికుడు ఆ ఉద్యోగంలో చేరాడట! అంటే, అప్పటిదాకా ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తూవుండిన అతని తండ్రి, తన ఉద్యోగాన్ని వదులుకుంటే, ఆ ఉద్యోగాన్ని కొడుక్కి ఇచ్చే పథకం-అన్నమాట అది! ఎందుకా పథకం? కొంచెం పెద్ద వయసు వాళ్ళు పోయి, చిన్న వయసు వాళ్ళు వస్తే, పని ఎక్కువగా జరగవచ్చునీ, కొత్త వాళ్ళకి జీతం తగ్గ వచ్చునీ, కూడా!

రతన్ టాటా బాల్యమూ, యవ్వనమూ, విదేశాల్లో అతడి చదువూ, అతడి ప్రేమ ఉదంతమూ, అతడి అమ్మమ్మ చచ్చిపోవడమూ, అతడి జంతు ప్రేమా! ఒకటేమిటి? ఆహా! ఆ గొప్ప గొప్ప జీవిత విశేషాలు ప్రచురించాయి పత్రికలు! వినిపించాయి టీవీలు! అతణ్ణి, 'పారిశ్రామిక రత్నం' అని ఒక పత్రికా, 'పారిశ్రామిక దిగ్గజం' అని మరొక పత్రికా, 'ఆదర్శనీయుడైన పారిశ్రామిక వేత్త' అని ఇంకో పత్రికా...ఇలా శక్తివంచన లేకుండా అనేకానేక ప్రశంసలు కురిపించాయి!

అన్ని పత్రికలూ, ప్రత్యేకించి ప్రస్తావించిన విషయం, ఒకటి వుంది! ఏమిటంటే, రతన్ టాటా, తన ఆదాయంలోనించీ నూటికి అరవై శాతాన్ని 'ధార్మిక కార్యక్రమాలకి' ఖర్చుపెట్టిన 'ధర్మదాత' అని! ఈ వార్తా కథనాల సందర్భంగా తెలిసిన ఇంకో విషయం: ఇటువంటి 'ధర్మదాతలు', ఈ దేశంలోనే కాదు, అమెరికాలో కూడా వున్నారని!

అమెరికా ధర్మదాతల్ని చూడండి! 'ఫోర్డ్' అనే ఒక పేద్ద కార్ల పెట్టుబడిదారుడు అక్కడ వున్నాడు! అతడు కూడా, తన పేరుతోనే 'ఫోర్డ్ ఫౌండేషన్' అని ఒక సంస్థని పెట్టి, కొన్ని వందల కోట్ల డబ్బుని ప్రపంచవ్యాప్తంగా, 'దాతృత్వ కార్యాలకు' ఖర్చు పెడతాడని సమాచారం! ఈ ఫోర్డ్ దాతృత్వానికి ఒక ఉదాహరణ: ఇక్కడి తెలుగు యూనివర్శిటీకి జానపద సాహిత్యం మీద కొన్ని పనులు జరగడానికి, 1986లో, 25 లక్షలు సహాయం గా ఫోర్డ్ ట్రస్టు ఇచ్చిందట! ఈ విధంగా, ఒక దేశంలో ధనికులు, విదేశీ యూనివర్శిటీలలో జరగవలిసిన పరిశోధనల కోసం దానాలు ఇవ్వడం వల్ల, ఆ పరిశోధనల్లో, ఆ దానాలు పొందే దేశాల్లో దానాలు ఇచ్చే దేశాల పెట్టుబడులు విస్తరించడానికి కావలిసిన సమాచారం దొరుకుతుంది! ఇదీ, ఈ రకం దానాల అర్థం! ఇతర దేశాలనించీ అమెరికాకీ, అమెరికా నించీ ఇతర దేశాలకీ, ప్రొఫెసర్లని కొన్నాళ్ళకోసారి పరిశోధనల పేరుతోనో, మరో పేరుతోనో పంపి, ఫెలోషిప్పులు ఇవ్వడం కూడా ఈ 'ఫోర్డ్ ట్రస్టు' చేస్తుంది.



> అమెరికా ధర్మదాతల్ని చూడండి! 'ఫోర్డ్' అనే ఒక పేద్ద కార్ల పెట్టుబడిదారుడు అక్కడ వున్నాడు! అతడు కూడా, తన పేరుతోనే 'ఫోర్డ్ ఫౌండేషన్' అని ఒక సంస్తని పెట్టి, కొన్ని వందల కోట్ల డబ్బుని ప్రపంచవ్యాప్తంగా, 'దాతృత్వ కార్యాలకు' ఖర్చు పెడతాడని సమాచారం! ఈ ఫోర్డ్ దాతృత్వానికి ఒక ఉదాహరణ: ఇక్కడి తెలుగు యూనివర్శిటీకి జానపద సాహిత్యం మీద కొన్ని పనులు జరగడానికి, 1986లో, 25 లక్షలు సహాయంగా ఫోర్డ్ ట్రస్టు ఇచ్చిందట! ఈ విధంగా, ఒక దేశంలో ధనికులు, విదేశీ యూనివర్శిటీలలో జరగవలిసిన పరిశోధనల కోసం దానాలు ఇవ్వడం వల్ల, ఆ పరిశోధనల్లో, ఆ దానాలు పొందే దేశాల్లో దానాలు ఇచ్చే దేశాల పెట్టుబడులు విస్తరించడానికి కావలిసిన సమాచారం దొరుకుతుంది! ఇదీ, ఈ రకం దానాల అర్థం!

ఫోర్డే కాకుండా అక్కడ ఇంకో ఇద్దరు ప్రసిద్ధ పెట్టుబడిదారీ దాతలు కూడా వున్నారు. 'రాక్ ఫెల్లర్' అనే మానవుడు, పేద్ద పెట్రోల్ పారిశ్రామికవేత్త! ఇతను కూడా తన పేరుతోనే 'రాక్ ఫెల్లర్ ఫౌండేషన్' అని ఒక సంస్థని పెట్టి, అదే పని చేస్తున్నాడు! యూనివర్శిటీలలో, కొంతమంది ప్రొఫెసర్ల గురించి, 'ఆయనకి ప్రతిష్టాత్మకమైన రాక్ ఫెల్లర్ ఫెలోషిప్ వచ్చిందండీ!' అని గొప్పగా చెపుతుంటారట! ఆ పెట్టుబడిదారుడి పేరు వినికిడి చాలు!

పాఠకులారా! ఇంకో దానశీలుణ్ణి చూడండి! అతనే 'కానగీ' అని ఒక పేద్ద ఉక్కు పారిశ్రామికవేత్త! ఇతడూ ధర్మత్ముడే! ఇతని సంస్థా దాన ధర్మాల సంస్థే!

పారిశ్రామిక వేత్తలందరూ ట్రస్టుల్ని తమ పేర్లతో పెట్టి, విద్యా, వైద్యం- ఇంకా అలాంటి సౌకర్యాలకోసం ప్రపంచ వ్యాప్తంగా, ధర్మ కార్యాలు చేస్తూ వుంటారు! ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని పేద దేశాలకి! వీళ్ళ దానాలు, వేలల్లో, లక్షల్లో కాదండీ! ఇంకా నయం, వందల్లో అనుకున్నారు కాదు! కోట్లలో, శత కోట్లలో! ఈ శత కోటీశ్వర పారిశ్రామికవేత్తల గురించి పేపర్లలో చదివి, వాళ్ళ సంపదల్ని చూసీ, వాళ్ళ 'దాతృత్వాల్ని' చూసీ, మూర్ఖులు పడిపోయే వారు వుంటారు!

మొన్న రతన్ టాటా పోయినప్పుడు కూడా ఇదే జరిగింది కదా! పత్రికలూ, టీవీలూ ఎంతెంత ముచ్చట్లలో పడ్డాయి! ఒక ప్రొఫెసరు గారైతే, ఏకంగా, 'రతన్ టాటాని ఆదర్శంగా తీసుకోవాలి' అని బోధించారు. ఎందుకూ ఆదర్శం? దాన ధర్మా ల దాత అట మరి! ఇంతకీ అసలు ప్రశ్నకి పోదాం!

ఈ పెట్టుబడిదారీ దాతలందరికీ, ఆ దానధర్మాలు చేసేసి, కీర్తులు సంపాదించ డానికి కావలిసిన కోట్లూ, శత కోట్లూ ఎలా వచ్చాయం టారూ? ఆ నిజాన్నే ఆ రహస్యాన్నే, మనం తెలుసుకోవాలి! పత్రికల వారికీ, టీవీల వారికీ, అది రహస్యం అవదులెండి! ఎందుకంటే, వీరు కూడా చిన్నా-పెద్దా పరిశ్రమదారులే కదా? కాబట్టి, ఆ రహస్యాన్ని మనం మార్క్సు ద్వారా తెలుసుకోవాలి!

దానధర్మాల్ని అందుకునే 'దరిద్రులు' వుంటేనే కదా, దానాల కోసం అవసరం అయ్యేది? దరిద్రులైన వారు వుంటేనే కదా దానాల్నీ, బిచ్చాల్నీ అందుకునేది? అంటే, ధర్మ దాతలకు కోట్లూ, కీర్తులూ, రావడానికి దరిద్రులు వుండి తీరాలి! నిజానికి సమాజంలో, ఏ 'రహస్యమూ' వుండదు. ప్రతి విషయమూ, సమాజంలో సత్యంగా జరిగేదే! నిత్యం సూర్యోదయం ప్రత్యక్షమైనంత సహజమైన సత్యమే! సమాజంలో నిత్యం దానిని చూస్తూనే వుంటాం. కానీ, దాన్ని గ్రహించం! అందుకే అది రహస్యం! దాన్ని గ్రహించడమే చైతన్యం!

అసలు, ఏ పారిశ్రామికవేత్త అయినా, చేసే పని ఏమిటి? ఆ శత కోట్ల డబ్బు ఎలా సంపాదిస్తారు? ఏదో ఒక 'సరుకు'ని తయారు చేయించి, దాన్ని అమ్మించి, ఎక్కువ డబ్బుని సంపాదిస్తారు!

అమ్మే సరుకుని తయారు చేయించాలంటే మొదట, కొన్ని ముడి పదార్థాలూ, యంత్రాలూ, కావాలి. అవి, ఇతర పనిస్థలాల్లో తయారై వుంటాయి కాబట్టి, వాటిని డబ్బుతో కొనాలి! వాటి కోసం కొంత డబ్బు ఖర్చు పెట్టాలి. దుస్తుల్ని తయారు చేయించడానికి మొదట 'బట్ట' కావాలి కదా? అలాగే, స్టీలుని (ఉక్కుని) తయారు చేయించాలంటే, 'గనుల్లో తవ్వితే' ప్రకృతి సహజంగా దొరికే 'ముడి పదార్థం' యేదో కావాలి! ఇలా, మొదట అవసరం అయిన వస్తువులు, కొత్త ఉత్పత్తి కోసం కావలిసిన వాటిని, ఇతర చిన్నా పెద్దా పని స్థలాల నించి కొనవలసి వస్తుంది. ఇవి, కొత్త సరుకు తయారీ కోసం మొదట కావలసిన 'ఉత్పత్తి సాధనాలు.' ఈ సాధనాలు వుంటేనే కొత్త సరుకుని తయారు చెయ్యడం జరుగుతుంది. 'కొత్త సరుకు' వాళ్ళు, వాటి కోసం కావలిసిన సాధనాల్ని కొనడానికి పెట్టే డబ్బు, మొదటి ఖర్చు!

> ఈ పెట్టుబడిదారీ దాతలందరికీ, ఆ దానధర్మాలు చేసేసి, కీర్తులు సంపాదించ డానికి కావలిసిన కోట్లూ, శత కోట్లూ ఎలా వచ్చాయంటారూ? ఆ నిజాన్నే ఆ రహస్యాన్నే, మనం తెలుసుకోవాలి! పత్రికల వారికీ, టీవీల వారికీ, అది రహస్యం అవదులెండి! ఎందుకంటే, వీరు కూడా చిన్నా-పెద్దా పరిశ్రమదారులే కదా? కాబట్టి, ఆ రహస్యాన్ని మనం మార్క్సు ద్వారా తెలుసుకోవాలి! దానధర్మాల్ని అందుకునే 'దరిద్రులు' వుంటేనే కదా, దానాల కోసం అవసరం అయ్యేది? దరిద్రులైన వారు వుంటేనే కదా దానాల్నీ, బిచ్చాల్నీ అందుకునేది? అంటే, ధర్మ దాతలకు కోట్లూ, కీర్తులూ, రావడానికి దరిద్రులు వుండి తీరాలి! నిజానికి సమాజంలో, ఏ 'రహస్యమూ' వుండదు. ప్రతి విషయమూ, సమాజంలో సత్యంగా జరిగేదే! నిత్యం సూర్యోదయం ప్రత్యక్షమైనంత సహజమైన సత్యమే! సమాజంలో నిత్యం దానిని చూస్తూనే వుంటాం. కానీ, దాన్ని గ్రహించం! అందుకే అది రహస్యం! దాన్ని గ్రహించడమే చైతన్యం!

తర్వాత, ఆ సాధనాలతో కొత్త సరుకుని తయారు చేయించాలి. ఇక్కడ కొత్త సరుకుని 'స్టీలు' (ఉక్కు) అనుకుందాం. దీన్ని తయారు చేయడానికి, ఆ పని తెలిసిన, ఆ ఇంజనీరింగు ప్రాక్టీసులు తెలిసిన పనివారు కావాలి! యజమానుల ఆర్డర్ల ప్రకారం పని చేయవలిసిన వారు, యజమాని దృష్టిలో పనివాళ్ళే (వర్కర్స్)! ఆ పనివారిని 'కార్మికులు' అనీ, 'శ్రామికులు' అనీ, అనవచ్చు.

స్టీలుని చేయించే పరిశ్రమ దారుడు, ఆ పనిచేసే వారికి 'జీతాలు' ఇవ్వాలి! పరిశ్రమ దారుడు చేయించే కొత్త సరుకు కోసం, ఈ జీతాలది రెండో ఖర్చు!

మొదట సాధనాలూ, తర్వాత జరిగే కొత్త సరుకూ, ఈ రెండూ శ్రమలతో తయారైనవే అయినా, సాధనాలు అప్పటికే తయారై వచ్చినవి కాబట్టి, వాటిని చేసిన శ్రమకి, మార్క్సు ప్రకారం, 'పాత శ్రమ'గా లెక్క. వాటితో జరిగే కొత్త సరుకుని చేసిన శ్రమకి 'కొత్త శ్రమ'గా మరో లెక్క. శ్రమలకు 'పాతా-కొత్తా' లెక్కలు ఎందుకంటే, 'కొత్త సరుకు' కోసం 'మొత్తం శ్రమ' ఎంతో, ఆ మొత్తం శ్రమకి మొత్తం విలువ ఎంతో తెలియడానికి!

ఇక, తర్వాత చూడవలిసింది ఏ పారిశ్రామికవేత్త అయినా చేసే పని ఏమిటి-అని! ఏదో ఒక 'కొత్త సరుకుని తయారు చేయించి- ఇక్కడ ఉక్కునే అనుకున్నాం- తయారైన సరుకుని అమ్మించి, దాని కోసం పెట్టిన ఖర్చుల కన్నా 'ఎక్కువ డబ్బు'ని సంపాదించాలన్నదే పారిశ్రామికవేత్తల ఏకైక ఆదర్శం! ఆదర్శనీయులు కదా?

ఆ 'ఆదర్శాన్ని' నెరవేర్చేటట్టుగానే, పరిశ్రమల ద్వారా 'ఎక్కువ డబ్బు' కూడా వస్తుంది!

ఇదేమిటి! ఇదెలా జరుగుతుంది? కొత్త సరుకు కోసం పెట్టే ఖర్చులు 2 మాత్రమే కదా? ఆ 2 శ్రమల వల్లే, కొత్త సరుకు తయారవుతుంది కదా? ఆ 2 శ్రమల కోసం జరిగిన 2 ఖర్చులతో తయారైన సరుకుని అమ్మితే, ఆ 2 ఖర్చుల కోసం పెట్టిందే వెనక్కి వస్తుంది గానీ, అంత కన్నా ఎక్కువ కూడా వస్తుందా? ఇదెలా జరుగుతుంది?

అదెలా జరుగుతుందో ఈ నాడైతే మనం తెలుసుకోవచ్చు. కానీ, నిన్న మొన్నటిదాకా, అది ఒక రహస్యమే! ఆ రహస్యం 150 సంవత్సరాల కిందట ఒక మేధావి కృషి ద్వారా బైటపడింది! ఆ మేధావి పేరు 'కార్ల్ మార్క్సు'.

(ఇంకావుంది)

మనిషిగా అన్నం తింటున్నప్పుడు
దేశానికి కన్నం వేస్తున్న
దోపిడి దొంగల్ని చూడవా...?
దోపిడి అనంతమైతే
నీకు నాకే కాదు
రాసులు పండించే
రైతుకూ అన్నం దక్కదు.
చేతికి నోటికి మధ్య ముద్దను
'ఆ' గద్దలే తన్నుకుపోతాయి
మార్కెట్ మాయను
గమనించకపోతే ఎలా...?
ఎంతకాలం మూఢనమ్మకాల
ప్రాప్తకాలజ్ఞత
ముసుగు దుప్పట్లో దాక్కుంటావు?
పోరాట చేతనం లేని

నిస్సార బతుకు



నిర్జీవ నిస్సార బతుకు
అసహ్యం కాదా...?
నీవు సరే! నీ పిల్లలకూ
అదే గతా..?
ఆ లేత కళ్ళల్లోకి సూటిగా చూడు.
నీ భయాన్ని పిరికితనాన్నే
నూరి పోస్తున్నావుగా...
జీవితం పట్ల ఆశను ధైర్యాన్ని
చిగురింప చేయవా...?
ప్రాపంచిక దృక్పథం కరువైతే
కడకు మిగిలేది కటిక భయమే!
పోరాట వెలుగు కనలేకపోతే
అలముకునేది అంధకారమే!

- కె.శాంతారావు,
9959745723

శామ్‌సంగ్ కార్మికుల పోరాటం చారిత్రాత్మక విజయం



జి.బాలసుబ్రహ్మణ్యం
9490300758

'పోరాడితే పోయేదేమీ లేదు..బానిస సంకెళ్ల తప్ప'-కార్ల్‌మార్క్స్ చెప్పిన మాటల్ని స్ఫూర్తిగా తీసుకున్నారు ఈ కార్మికులు. తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూర్ లోని బహుళజాతి సంస్థ అయిన శామ్‌సంగ్ కంపెనీలో 37 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సమ్మెలో అద్భుత విజయం సాధించారు. వేతనాలు పెంచాలని, యూనియన్‌ను గుర్తించాలని సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన ప్రారంభమైన ఈ సమ్మెకు సీఐటీయూ నాయకత్వం వహించింది. సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి, పోరాడుతున్న కార్మికులను లోబరుచుకోవటానికి, బెదిరించటానికి యాజమాన్యం విశ్వప్రయత్నాలు చేసింది. ప్రభుత్వం, పోలీసులు ప్రత్యక్షంగా యాజమాన్యానికి మద్దతు ప్రకటించారు. సమ్మెలో ఉన్న కార్మికులు చెక్కు చెదరని విశ్వాసంతో, సడలని పట్టుదలతో పోరాటాన్ని కొనసాగించటంతో 'శామ్‌సంగ్ యాజమాన్యం, తమిళనాడు ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చాయి. కార్మికులతో చర్చలు జరిపి..అన్ని డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని, సమ్మెలో ఉన్న ఏ ఒక్క కార్మికుడిని తొలగించబోమని, కక్ష సాధింపులకు పూనుకోబోమని రాతపూర్వక సమాధానం అందించాయి. దీంతో కార్మికులు సమ్మెను విరమించి అక్టోబర్ 17వ తేదీ నుంచి విధులకు హాజరయ్యారు.

దక్షిణ కొరియాకు చెందిన శామ్‌సంగ్ కంపెనీకి భారతదేశంలో ఉన్న రెండు ప్లాంట్లలో ఒకటి తమిళనాడు కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూరు సమీపంలోని శృంగేరి చత్రంలో వుండగా, రెండవది ఢిల్లీ సమీపంలోని నోయిడాలో వున్నది. శామ్‌సంగ్ ఆదాయం రూ.5 లక్షల కోట్లు. ప్రపంచమంతటా ఏడాదికి రూ.4 లక్షల కోట్ల ఆదాయం వస్తే భారతదేశం నుండి రూ.లక్ష కోట్లు వస్తుంది. 30 శాతం వస్తువులు భారతదేశంలోనే ఉత్పత్తవుతాయి. ఇక్కడి నుంచి 15 దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కడ అత్యంత అధునాతన ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, టీవీలు ఉత్పత్తి అవుతాయి. 1700 మంది పర్మినెంట్, మూడు వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఇందులో పనిచేస్తారు. మొత్తం 4700 మంది పదిహేడేండ్లుగా పనిచేస్తున్నారు. అయితే ఇక్కడ ఏ ట్రేడ్ యూనియన్ లేదు. అధిక పని గంటలు, పని భారం, జీతాల కోత, తక్కువ జీతం, కక్ష సాధింపులను కార్మికులు ఆత్మగౌరవం చంపుకుని ఇప్పటిదాకా భరించారు. తక్కువజీతం అది కూడా అసమానతలతో కూడిన వేతనాలు ఇస్తున్నారు. ఒకే సర్వీసు ఉన్నప్పటికీ యాజమాన్యం ఇష్టం వచ్చిన రీతిన జీతాలు చెల్లిస్తున్నది. విశ్రాంతి గదులు లేవు. బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు అంత కన్నా లేవు.

ప్రపంచంలో వారానికి 35 పని గంటల పని విధానం ఉండగా భారతదేశంలో 48 గంటలు, దక్షిణ కొరియాలో 42 గంటలుగా ఉంది. కానీ ఈ కంపెనీలో 66 గంటలుగా ఉంది. వారాంతపు సెలవులు, పండుగలు, జాతీయ సెలవులు లేనే లేవు. ఇక్కడ రెండు షిఫ్టులు వుంటాయి. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు, రాత్రి 8 నుండి ఉదయం 8 గంటల వరకు 12 గంటలుగా ఉంటుంది. హఠాత్తుగా డబుల్ డ్యూటీ వేస్తారు. ఏకబిగిన 24 గంటల పని చేయమంటారు. ఇది చాలా కష్టంగా ఉంటుందని కార్మికులు చెబుతున్నారు.

శ్రీపెరంబదూర్ చుట్టుపక్కల గ్రామాల నుండి కార్మికులు పనికి వస్తుంటారు. ఉదయం 8 గంటల షిఫ్టుకు రావాలంటే 5 గంటలకే నిద్ర లేవాలి. రాత్రి 8 గంటలకు దిగి తమ గ్రామాలు చేరాలంటే రాత్రి 10 దాటుతుంది. పడుకునేటప్పటికి 11 గంటలు దాటుతుంది. కేవలం 5 గంటలు మాత్రమే నిద్రపోవ డానికి ఉంటుంది.ఈ కారణంగా కార్మికులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు.ఒక వస్తువును బిగించడానికి 'రోబో'కి 9.3 నిమిషాలు కేటాయిస్తారు. అదే కార్మికుడికి అయితే 9 నిమిషాలు మాత్రమే. రెప్పపాటున ఏ మాత్రం ఏమారినా మిషన్ ముందుకు వెళ్లిపోతుంది. అలా వెళ్లిపోయిందంటే నెగిటివ్ మార్కులు వేసి జీతాలలో కోత విధిస్తారు. కనురెప్ప వేయకుండా 12 గంటలు పనిచేయాలి. సిబ్బంది కొరత ఉంటుంది. సహాయకులుండరు. కాలకృత్యాలు కూడా బిగపట్టాల్సిందే. రోబోకంటే స్పీడుగా కార్మికులతో పని చేయించుకుంటున్నారు.

దక్షిణకొరియాలో శిక్షణ పూర్తి చేసుకుని పదహారేండ్ల సర్వీసు ఉన్న స్కిల్డ్ కార్మికుడి జీతం రూ.26 వేలు. కాగా దక్షిణ కొరియా సియోల్‌లో పనిచేస్తున్న శామ్‌సంగ్ ఉద్యోగి రూ. జీతం 3 లక్షలా 50 వేలు. యాజమాన్యం ఇష్టానుసారంగా జీతాలు నిర్ణయిస్తుంది. జర్మనీలో ఒక ఉద్యోగికి ఇచ్చే సంవత్సర జీతంతో ఇద్దరు అమెరికన్లకు, నలుగురు యూరోపియన్లకు.. అదే ఇండియన్లు అయితే 118 మందికి చెల్లిస్తారు. భారతీయ కార్మిక శక్తి అంత చౌక. అందుకే దోపిడీ చేయడానికి ఈ కార్పొరేట్ సంస్థ ఇక్కడకు వచ్చింది. గత పదిహేడేండ్లుగా ఈ కష్టాలు భరించలేని శామ్‌సంగ్ కార్మికులు తమ బతుకు భద్రత కోసం సీఐటీయూ నాయకత్వాన 'శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్'ను ఏర్పాటు చేసుకున్నారు. అయితే కార్మిక సంఘం పెట్టుకోవడానికి యాజమాన్యం ఒప్పుకోలేదు. పైగా సీఐటీయూ అసలు అవసరం లేదని కార్మికులను గదులలో నిర్బంధించి బెదిరించింది. యూనియన్ రిజిస్టర్ కాకుండా అనేక ఆటంకాలు కల్పించింది. 'పేరులో శామ్‌సంగ్ ఉన్నందున యూనియన్ ఏర్పాటు చెల్లదన్నారు. తమకు పేటెంట్ హక్కు ఉందని, కార్మిక చట్టాలు వర్తించవని అభ్యంతరం చెప్పారు. వస్తువులపై పేటెంట్ గానీ చట్టాలపై వర్తించదని సీఐటీయూ వాదించింది. సంఘానికి సీఐటీయూ కార్యాలయ చిరునామా ఉందని, అది రాజకీయ కార్యాలయంగా ఉందని, తమ సంస్థలో రాజకీయ పార్టీలకు ప్రవేశం లేదని చెప్పారు.

యూనియన్‌లో ఫ్యాక్టరీ కార్మికులే ఉండాలి, బయటి వారు ఉండకూడదన్నారు. బయటి వ్యక్తులకు గాని, నాయకులకు గాని, సంఘా లకు గాని అనుమతి లేదని ఆక్షేపించారు. భారత కార్మిక చట్టాలు-1926, సెక్షన్ 22 ప్రకారం 1/3 వంతు మంది (ఐదుగురు) బయటి వారు ఉండవచ్చు. 1929లో ఏర్పడిన ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐ.ఎల్.ఓ) ప్రకారం కూడా ఉండవచ్చు. అయితే శామ్‌సంగ్ యాజమాన్యం భారత కార్మిక చట్టాలను, అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించింది. దీన్ని ప్రశ్నించాల్సిన లేబర్ అధికారులు కంపెనీకి ఊడిగం చేస్తూ 45 రోజులు దాటినా కాలయాపన చేశారు. కాంచీపురం జిల్లా కలెక్టర్ అతి నిరంకుశంగా వ్యవహరించారు.

సంబంధం లేని పోలీ సులు శామ్‌సంగ్‌కు దాసోహమై కార్మికులపట్ల అమానుషంగా వ్యవహరించారు. రిజిస్ట్రేషన్ చేయాలని సంఘం కోర్టును ఆశ్రయించింది. కోర్టు కూడా రెండు వారాలు శామ్‌సంగ్ యాజమాన్యానికి వ్యవధి ఇచ్చింది. ప్రభుత్వంపై కార్మిక సంఘం కేసు వేస్తే ప్రభుత్వ న్యాయవాది శామ్‌సంగ్ యాజమాన్యాన్ని థర్డ్ పార్టీగా అడ్డుకోమని కోరడం హాస్యాస్పదం.గత్యంతరం లేని పరిస్థితులలో గత నెల తొమ్మిదవ తేదీ నుండి కార్మికులు సమ్మెకు పూనుకున్నారు. 1700 మంది కార్మికులలో 1550 మంది సమ్మెలో ఉన్నారు. యాజమాన్యం యూనియన్‌లో చీలికలు తెచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయగా ఫలించలేదు. తమకు తొత్తులుగా ఉండే ఒక గ్రూపుతో యూనియన్ పెట్టించింది. ప్లాంట్‌కు సమీపంలో శిబిరం వేసుకుని శాంతియుతంగా సీఐటీయూ పోరాడుతుంటే, తొత్తు యూనియన్ సమ్మె విచ్ఛిన్నానికి డ్యూటీలు చేసింది.

ఈ న్యాయమైన పోరాటానికి డి.ఎం.కె మినహా కూటమిలోని అన్ని పక్షాలూ బలపరిచాయి. అన్ని కార్మిక సంఘాలూ మద్దతు తెలిపాయి. రాష్ట్రంతో పాటు దేశమంతటా నిరసన కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కలెక్టర్, ప్రభుత్వం, కార్మిక శాఖ సమస్య పరిష్కారానికి పూను కోకుండా శామ్‌సంగ్ యాజమాన్యం మెప్పుకోసం సమ్మెలో ఉన్న 640 మంది కార్మికులను అరెస్టు చేశాయి. తమిళనాడు సీఐటీయూ అధ్యక్షులు ఎ.సౌందర్యరాజన్, శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇ.ముత్తుకుమార్‌లను అరెస్టు చేసి నిర్బంధించారు. అర్థరాత్రి నాయకుల ఇళ్ల దగ్గరకు వెళ్లి వారి కుటుంబాలను, స్త్రీలను, పిల్లలను, వృద్ధులనూ కూడా భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యంగా నాయకులను పోలీసులు తీసుకెళ్లారు. సమ్మె చేస్తున్న కార్మికుల పోరాట శిబిరాన్ని కూల్చివేశారు. అది ప్రభుత్వ భూమి..అందుకే ధ్వంసం చేశామన్నారు. వాస్తవానికి ఆ స్థలం ఒక ప్రయివేటు యజమానిది. తను ఇష్టపూర్వకంగా ఇచ్చానని, నా స్థలంలో ఉన్న శిబిరాన్ని కూల్చడం చట్ట విరుద్ధమని, రౌడీల కంటే ఘోరంగా పోలీసులు చేయడం దుర్మార్గమని చివాట్లు పెట్టారు. సోదర సంఘాలు నిధి సహాయం చేశాయి. కోర్టు కూడా శాంతియుతంగా కార్మికులు పోరాటం చేయవచ్చన్నది. దాంతో ప్రభుత్వం కొత్త అవతారమెత్తింది. ముగ్గురు మంత్రులతో కమిటీ వేసింది. వీరు సమ్మె చేస్తున్న కార్మికులతో కానీ, వారి నాయకులైన సీఐటీయూ వారితో కానీ మాట్లాడలేదు. మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసుకున్న తొత్తు యూనియన్ నేతలతో మంతనాలు జరిపారు. అంతటితో ఆగకుండా -అగ్రిమెంట్ (18/1) చేసుకున్నారు. మంచి ఒప్పందం జరిగిందని, సిఐటియు యూనియన్ రిజిస్ట్రేషన్ కోర్టులో ఉందని, డిమాండ్లన్నిటినీ యాజమాన్యం ఉదారంగా ఒప్పేసుకున్నదని-ప్రకటించారు. ఇది బ్రహ్మాండమైన విజయమని కార్మికులు సంతోషంగా ఉరుకులు వేసుకుంటూ పనిలో చేరిపోయారని అబద్ధపు పత్రికా ప్రకటన చేశారు.

నిజానికి ఏ ఒక్క కార్మికుడూ సమ్మె విరమించలేదు. పోరాట శిబిరాన్ని వీడలేదు. తామే కాకుండా పిల్లలతో సహా తమ కుటుంబ సభ్యులను పోరాటంలోకి దింపారు. వీరికి మద్దతుగా ఇరుగు పొరుగు వారు, స్నేహితులు, వారి కుటుంబాలు పాల్గొన్నాయి. కార్మికుల కుటుంబ సభ్యులు కాంచీపురం బజారులో నిరసన తెలపడానికి పూనుకున్నారు. అక్కడ పోలీసులు అనుమతి లేదన్నారు. అడ్డగించారు. అందరూ ప్లాంట్ సమీపంలోని పోరాట శిబిరం వద్ద పాల్గొన్నారు.భారత రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని కాపాడతామని ప్రమాణం చేసిన మంత్రులు..ముద్దాయి శామ్‌సంగ్ పక్షాన నిలవడం ద్రోహం చేయటమే. ప్రభుత్వ పెద్దలు, బీజేపీ, శామ్‌సంగ్ యాజమాన్యం అదే పనిగా దాడి చేస్తున్నా కార్మికులు ఏ మాత్రం సంకోచించకుండా, వీరోచితంగా పోరాడారు. శామ్‌సంగ్ కార్మికుల పోరాటానికి తమిళనాడు రాష్ట్ర ప్రజల నుంచేగాక, దేశ వ్యాప్తంగా మద్దతు లభించింది. దాంతో శామ్‌సంగ్ కంపెనీ ఎట్టకేలకు దిగొచ్చి కార్మికులు సంఘం పెట్టుకోవడానికి అంగీకరించి, వారి డిమాండ్లపై చర్చించేందుకు సిద్ధమైంది. విజయం సాధించిన కార్మిక వర్గానికి జేజేలు.



OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES,MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21,Sai Baba Street,Narayana Bhavanam, Dabagardens,Visakhapatnam-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.650 of 2018 in OA No.21 of 2016

Indian Bank, Narasaraopeta Branch, Guntur District
Versus
M/s. RSB Constructions, rep. by its Prop: Ramayanam Rama Krishna & others

To,
(CD 1) M/s. RSB Constructions, rep. by its Proprietor Ramayanam Rama Krishna, S/o. Surya Bhaskara Cheterji, Door No. 1-1-1814, Ramireddypet, Narasaraopet, Guntur District.
(CD 2) Smt. Guda Leelavathi, W/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 3) Sri Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 4) Sri Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 5) M/s. Origin Tele Services Pvt. Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at Plot No. 8-3-3-216/2, Flat No. 101, Sree Apartments, Srinivasa Nagar, West Ameerpet, Hyderabad-500038.
(CD 6) M/s. GLV Constructions Pvt.Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 7) M/s. Mavens Software Solutions (India) Pvt.Ltd., Rep by its Director (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 8) Sri Buchipudi Srinivasa Reddy, S/o Narasa Reddy, D.No. 11-23-8/8-1, Ramireddypet, Narasaraopet, Guntur District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/21/2016 an amount of **Rs.98,76,566/- (Rupees Ninety Eight Lakh Seventy Six Thousand Five Hundred Sixty Six Only)** along with pendentellite and future interest @18.70% p.a with monthly rests w.e.f.14/07/2015 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **20.12.2024** at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 21/10/2024

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES,MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21,Sai Baba Street,Narayana Bhavanam, Dabagardens,Visakhapatnam-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.222 of 2018 in OA No.29 of 2016

Indian Bank, Narasaraopeta Branch, Guntur District
Versus
M/s. BVRR Constructions, rep. by its Prop: Bala Venkata Reddy & others

To,
(CD 1) M/s. BVRR Constructions, rep. by its Prop: Bala Venkata Reddy, S/o. Venkateswara Reddy, D.No. 11-13-79, Ramireddypet, Narasaraopet, Guntur District.
(CD 2) Smt. Guda Leelavathi, W/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 3) Sri Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 4) Sri Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 5) M/s. Origin Tele Services Pvt. Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at Plot No. 8-3-3-216/2, Flat No. 101, Sree Apartments, Srinivasa Nagar, West Ameerpet, Hyderabad-500038.
(CD 6) M/s. GLV Constructions Pvt.Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 7) M/s. Mavens Software Solutions (India) Pvt.Ltd., Rep by its Director (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 8) Sri K.V.Narasaiah, D.No. 2-77, V.R. Nagar, Ravipadu, Narasaraopet, Guntur District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/29/2016 an amount of **Rs.67,17,622.56 Ps (Rupees Sixty Seven Lakh Seventeen Thousand Six Hundred Twenty Two and Paisa Fifty Six Only)** along with pendentellite and future interest @18.70% p.a with monthly rests w.e.f.14/07/2015 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **20.12.2024** at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 21/10/2024

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES,MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21,Sai Baba Street,Narayana Bhavanam, Dabagardens,Visakhapatnam-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.652 of 2018 in OA No.24 of 2016

Indian Bank, Narasaraopeta Branch, Guntur District
Versus
M/s. PBR Constructions, rep. by its Prop: Kamireddy Pradeep Babu Reddy & others

To,
(CD 1) M/s. PBR Constructions, rep. by its Prop: Kamireddy Pradeep Babu Reddy, D.No. 3-11-3, Lingamuntla Village, Narasaraopet, Guntur District.
(CD 2) Smt. Guda Leelavathi, W/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 3) Sri Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 4) Sri Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 5) M/s. Origin Tele Services Pvt. Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at Plot No. 8-3-3-216/2, Flat No. 101, Sree Apartments, Srinivasa Nagar, West Ameerpet, Hyderabad-500038.
(CD 6) M/s. GLV Constructions Pvt.Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 7) M/s. Mavens Software Solutions (India) Pvt.Ltd., Rep by its Director (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 8) Sri Swarnapu Eswar Reddy, S/o Raghurama Reddy, D.No. 12-8-1/1A, Prakashnagar, Narasaraopet, Guntur District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/24/2016 an amount of **Rs.97,09,432/- (Rupees Ninety Seven Lakh Nine Thousand Four Hundred Thirty Two Only)** along with pendentellite and future interest @18.70% p.a with monthly rests w.e.f.14/07/2015 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **20.12.2024** at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 21/10/2024

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

హైడ్రాపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

- నిబంధనల మేరకు చర్యలుండాలని ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ రివర్ బెడ్స్‌లో నిర్మాణాల కూల్చివేత, రిజర్వాయర్ల రక్షణకు ఏర్పాటైన హైడ్రా చర్యలను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. బాధితులకు నోటీసులు ఇచ్చాకే తదుపరి చర్యలు ఉండాలని ఆదేశించింది. సర్వే చేశాక ఆక్రమణలను గుర్తించాలనీ, ఆ తర్వాత ఆక్రమణదారులకు గడువుతో కూడిన నోటీసులు ఇచ్చాకే కూల్చివేత చర్యలుండాలంటూ ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ వేసిన పిల్‌ను హైకోర్టు బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. భవనాలను కూల్చివేయకుండా హైడ్రాకు ఆదేశాలు జారీ చేయాలని పాల్ వాదించారు. బాధితులకు నోటీసులు జారీ చేయాలనీ, వారు ఇండ్లు ఖాళీ చేయడానికి లేదా కోర్టుల్లో కేసులు వేసేందుకు సమయం ఉండేలా నోటీసులు ఉండాలని కోరారు. పేదలను గుర్తించి పునరావాసం కల్పించాలని కోరారు. మూసీ రివర్‌బెడ్‌లో నిర్మాణాల కూల్చివేతలకు ముందు అధికారులు ఆ ఇండ్లకు మార్కింగ్ చేశాక చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామనీ, బాధితులకు పునరావాస చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం తరపున అదనపు ఏజీ ఇచ్చిన హామీని హైకోర్టు రికార్డు చేసింది. పరిహారంపై సంప్రదిపులు చేశాకే అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపడుతున్నామన్నారు. హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకే కూల్చివేతలు ఉంటాయని హైడ్రా లాయర్ చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు ధర్మాసనం, స్టే జారీ చేయాల్సిన పరిస్థితులు లేవంటూ తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హైడ్రాను ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఐఏఎస్ అమోయ్‌పై ఈడీ ఇంటరాగేషన్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లాలో కోట్లాది రూపాయల విలువైన భూదానోద్యమ భూములను అక్రమంగా ఇతరులకు కేటాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి కలెక్టర్, ప్రస్తుత పశుసంవర్ధక శాఖ సంయుక్త కార్యదర్శి అమోయ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం సుదీర్ఘంగా విచారించారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో అమోయ్‌కుమార్ నాగారంలోని 42 ఎకరాల భూదానోద్యమ భూములను అప్పనంగా నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు కేటాయించారని ఆరోపణలు న్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో సైతం రైతులకు చెందిన 26 ఎకరాల కోట్లాది రూపాయల విలువైన భూములను ఇతరులకు కేటాయించడం ద్వారా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆయనపై ఆరోపణలున్నాయి. వీటికి సంబంధించి బాధితులు, రెవెన్యూ అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా అమోయ్‌కుమార్‌ను విచారించారు. ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయానికి వచ్చిన అమోయ్‌కుమార్‌ను మధ్యాహ్నం భోజన విరామం మినహా రాత్రి ఏడు గంటల వరకు సుదీర్ఘంగా విచారించారు. భూముల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలు, అక్రమాలపైనే ఈడీ అధికారులు ఎక్కువగా దృష్టి సారించారని తెలిసింది. సాయంత్రం ఏడు గంటలకు విచారణ ముగిశాక.. గురువారం కూడా హాజరుకావాలని ఆదేశించి పంపారు.

ద్వైపాక్షిక సహకారం బలోపేతం

(మొదటిపేజీ తరువాయి)

అంగీకరించారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ బుధవారం నాడిక్కడ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జనాభా పరంగా ప్రపంచంలో రెండు అతి పెద్ద దేశాలైన భారత్, చైనాల మధ్య సంబంధాల మెరుగుదల సరిహద్దుల్లో ఉద్రిక్తతలను తగ్గించడమే కాదు, ప్రపంచ శాంతికి కూడా దోహదపడుతుందన్నారు. ప్రపంచ జనాభాలో ఈ రెండు దేశాలు 34 శాతం దాకా వాటా కలిగి ఉన్నాయి. సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు సంబంధించి నాలుగున్నరేండ్లుగా ప్రతిష్టంభనను తొలగించి 2020 మే నెలకు ముందున్న స్థితిని పునరుద్ధరిస్తూ ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. తమ రెండు ఇరుగుపొరుగు దేశాల మధ్య సామరస్యపూర్వక, సుస్థిర సంబంధాలు ఈ ప్రాంతానికి, అలాగే ప్రపంచ శాంతికి చాలా అవసరమన్నారు. ఇరు దేశాల మధ్య విభేదాలను సరైన రీతిలో పరిష్కరించుకోవడానికి కృషి చేస్తూనే కమ్యూనికేషన్, సహకార బంధాన్ని మరింత బలోపేతం గావించడంపై దృష్టి పెట్టాలని జిన్‌పింగ్ మోడీని కోరారు.

2019 తరువాత ఈ ఇరువురి నేతల మధ్య ద్వైపాక్షిక భేటీ జరగడం ఇదే మొదటిసారి. చివరి సారి చెన్నైలో ఇండియా-చైనా ఇష్టాగోష్టి సమ్మిట్ జరిగింది. మొదటి ఇష్టాగోష్టి సమ్మిట్ చైనాలోని వుహాన్‌లో 2018 ఏప్రిల్‌లో జరిగింది.

గోబ్యాక్..అంబుజా

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. విషపు కోరలు చాచే కాలుష్యపు ఫ్యాక్టరీ మాకొద్దురైతులను డ్రైపోర్టు పేరుతో మోసం చేసి 350 ఎకరాల భూములను కొనుగోలు చేసి ఇప్పుడు మాట మార్చేసి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నామని గత నెల 21న పత్రికా ప్రకటన విడుదల చేయడాన్ని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో ఖండిం చారు.

మాకొద్దు ఈ విషపు కోరలు చాచే కాలుష్యపు ఫ్యాక్టరీ అంటూ సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు, ప్రజాసంఘాలు, వృత్తిదారులు, యువకులు, న్యాయవాదులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పడాన్ని విరమించు కోకపోతే న్యాయపోరాటానికి సిద్ధమవుతామని, హైకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలు చేస్తామని హెచ్చరించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032., అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టీటీసీ, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారైన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది, తరువాత తేది.13-11-2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), ఇండియన్ కంపెనీస్ యాక్ట్ 1956 కింద ఓ కార్పొరేట్ బాడీగా మరియు ఓ కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. దాని రిజిస్టర్డ్ ఆఫీస్ :శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టీటీసీ, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(చెప్పబడిన రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు. క్రింద టేబుల్‌లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా చెప్పబడిన డిమాండ్ నోటీసులలో తెలపబడినది. బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ,దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8తో చదువదగిన ప్రకారం అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని 22, అక్టోబర్, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1) రమ్య సోమల, తండ్రి: చంద్రారెడ్డి, వయస్సు: 27 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం:-చిరునామా:-ఇ.నెం. 2-81/11, శ్రీరామ్‌చంద్ర కాలనీ, తూముకుంట, షామీర్‌పేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500078., చిరునామా 2:- ఇ.నెం.7-16, రామ్‌రెడ్డి బావి, కనుకుంట, మెదక్-502313, బి/ఓ: "రామ్‌రెడ్డి చికెన్ మార్ట్ అండ్ ఫుడ్ కోర్టు", ప్లాట్ నెం.3బి వద్ద, సర్వే నెం. 03, జీపీ ఆఫీసు సమీపంలో, తూముకుంట, షామీర్‌పేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి ., 2) దీవకొండ్ల కూసుగుండ్ల, తండ్రి: రామ్‌రెడ్డి, వయస్సు: 36 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం:-చిరునామా:-ఇ.నెం. 2-81/11, శ్రీరామ్‌చంద్ర కాలనీ, తూముకుంట, షామీర్‌పేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500078., 3) కూసుగుండ్ల రామ్‌రెడ్డి, తండ్రి: మల్లా రెడ్డి, వయస్సు: 61 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం:-చిరునామా:-ఇ.నెం. 2-81/11, శ్రీరామ్‌చంద్ర కాలనీ, తూముకుంట, షామీర్‌పేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500078., 4) రంగు ప్రవీణ్‌గౌడ్, తండ్రి: రంగు రాజాగౌడ్, వయస్సు: 35 సం॥లు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం:- ఇ.నెం.3-84,తూముకుంట, షామీర్‌పేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500078, బి/ఓ: "ప్రవీణ్ బిల్డింగ్ మెటీరియల్స్ సప్లయర్" యొక్క ప్రొప్రైటర్. ...... రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/ హామీదారులు/ చట్టబద్ధ వారసులు	రూ. 43,43,271/- (నలభై మూడు లక్షల, నలభై మూడు వేల, రెండు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ:-**HMYTNTF2301300005**- ఆస్తి యజమాని పేరు : కె.రామ్‌రెడ్డి, తాకట్టు దస్తావేజు తేది :**31.01.2023**, డాక్యుమెంట్ నెం.**528/2023** గా రిజిష్టరైనది, సబ్-రిజిస్ట్రార్ షామీర్‌పేట ఆఫీసు ఫైల్‌పై)., కొత్తగా నిర్మించిన ఇల్లు (ఇంటి నెంబర్ స్వీకరించబడలేదు), నెం.11 కలిగిన ప్లాట్‌లో, విస్తీర్ణం : 116 చ.గజాలు లేదా 96.97 చ.మీటర్లు, సర్వే నెం.13 & 14పి లో, తూముకుంట గ్రామం & గ్రామపంచాయితీ వద్ద ఉన్నది,షామీర్‌పేట మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం ., సరిహద్దులు ఈ విధంగా :- తూర్పు: 32'-0' వెడల్పు రోడ్. పడమర : పొరుగువారి భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.10, దక్షిణం: ప్లాట్ నెం.12.

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు కూడా ఈ నోటీసులో హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి తనకు సంక్రమించిన చట్టబద్ధమైన అధికారాలతో పైన వివరించిన స్థిరాస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీస్ అందిన తర్వాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేణా లావాదేవీలుగానీ/మార్పిడం ద్వారాగానీ, బదిలీ చేయలేరు.

తేది: 23-10-2024,
ప్రదేశం: తూముకుంట.

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

RAMADEVI
COLLEGE OF EDUCATION

3-9-29,SHARADANAGAR, RAMANTHAPUR, HYDERABAD
(Affiliated to Osmania University & Approved by NCTE)

NOT REPORTED CANDIDATES SPOT ADMISSIONS-2024

The following candidates have been allotted seats by the convener but they did not take admission in the college, they should take admission in the college on or before **25-10-2024 by 5.00 P.M**, failing which their admission will be treated as cancelled and seats will be filled in the spot admissions by the qualified candidates.

S. NO	RANK	HTNO	NAME OF THE STUDENT	METHO DOLOGY	ALLOTTED CATEGORY
1	495	2425102289	CHENNAMSETTI PRASAD	PHY SCI	REG_BCB_OU_GEN
2	6725	2425112085	JILLA KAMALAKR	SOCIAL	REG_OPEN_OU_GEN
3	19895	2425101820	ALIYA TARANNUM	SOCIAL	REG_BCD_UNR_GEN
4	23715	2415109027	DURGAM SUPRAJA	SOCIAL	REG_BCA_OU_GEN

Eligibility: pass in degree and qualified in Ed.CET 2024 Examination. Interested candidates may attend for spot admission on 28-10-2024.

Sd/-Principal

SREE DATTHA INSTITUTE OF PHARMACY ESTD 2005
Approved by PCI, New Delhi, Affiliated to JNTUH & Accredited with NAAC A+ Grade
Sheriguda (V) Ibrahimpatnam (M) Greater Hyderabad-501510
Email: principalsdip@sreedattha.ac.in Ph: 8801099907/8801099945

TG-PGECET-2024 SPOT ADMISSION NOTIFICATION

Candidates allotted by the Convener of TG-PGECET-2024 were scheduled to report to the college on October 17, 2024. But the following candidates listed below have not yet been reported. The vacant seats will be filled as per the Spot guidelines. Interested candidates can come for spot admission with relevant documents along with tuition fee on 30th October 2024 at college campus.

S.No.	H.T.No.	Rank	Name of the Student	Caste	Sex	Allotment Details
			PHARMACEUTICAL ANALYSIS			
1	9302180189	3804	BAKKURI RASAGNA	SC	F	REG_SC_OU_GEN
			PHARMACOLOGY			
1	9305180341	5141	MUDAVATH SHIRISHA	ST	F	REG_ST_OU_GEN
			PHARM-D(PB)			
1	9304180717	2069	MANTHINA TEJASWINI	OC	F	REG_OPEN_OU_GEN
2	9303180493	2996	AFSHAN NAAZ SADAF	BC-E	F	REG_BCB_OU_GEN

SREE DATTHA GROUP OF INSTITUTIONS ESTD 2010
Autonomous, Approved by AICTE, Affiliated to JNTUH & Accredited with NAAC A+ Grade,
Sheriguda (V) Ibrahimpatnam (M) Greater Hyderabad-501510
Ph: 8801099946, 8686888686

TG-PGECET-2024 SPOT ADMISSION NOTIFICATION

Candidates allotted by the Convener of TG-PGECET-2024 were scheduled to report to the college on 17th October 2024. But the following candidates listed below have not yet been reported. The vacant seats will be filled as per the Spot guidelines. Interested candidates can come for spot admission with relevant documents along with Tuition fee on 30th October 2024 at college campus.

S.No.	H.T.No.	Rank	Name of the Student	Caste	Sex	Allotment Details
			COMPUTER SCIENCE ENGINEERING			
1	9305070065	2318	Jampala Venkata Nikhil Kumar	OC	F	REG_OPEN_UNR_GEN
2	9301070418	2326	Chinthala Akhilapreethi	SC	F	REG_SC_UNR_GEN
3	9302070104	3000	K Mounika	BC-D	F	REG_OPEN_OU_FEMALE
4	9304070865	3221	Sanisetty Yashwanth Sai	OC	M	REG_BCB_OU_GEN

SREE DATTHA INSTITUTE OF ENGINEERING AND SCIENCES ESTD 2001
Autonomous, Approved by AICTE,Affiliated to JNTUH & Accredited with NAAC A+ Grade
Sheriguda (V) Ibrahimpatnam (M) Greater Hyderabad-501510
Ph: 8801099946, 8686888686

TG-PGECET-2024 SPOT ADMISSION NOTIFICATION

Candidates allotted by the Convener of TG-PGECET-2024 were scheduled to report to the college by 17th October 2024. But the following candidates listed below have not yet been reported. The vacant seats will be filled as per the Spot guidelines. Interested candidates can come for spot admissions on 30th October 2024 with relevant documents and fees at college campus.

S.No.	H.T.No.	Rank	Name of the Student	Caste	Sex	Allotment Details
			COMPUTER SCIENCE ENGINEERING			
1	9402070172	2165	JAKKANI SHRIYA	BC-B	F	REG_BCB_OU_GEN
2	9301070051	2358	SRIHASAM SRI LALITHA	OC	F	REG_SC_UNR_GEN
3	9301070410	2732	KOKALA SRAVANTHI	OC	F	REG_SC_OU_FEMALE
4	9302070386	3607	KATKOORI RAJU	SC	M	REG_ST_OU_GEN
5	9302070054	2366	MOHAMMAD AMISHA	BC-B	F	REG_BCB_OU_FEMALE
			POWER ELECTRONICS			
1	9304080803	813	DHUDHIGANI RAJENDAR	BC-A	M	REG_BCA_OU_GEN
2	9301080820	1257	JATAVATH SHIRISHA	ST	F	REG_ST_OU_FEMALE
			STRUCTURAL ENGINEERING			
1	2400814	247	LAVUDYA SHANKAR	ST	M	REG_ST_OU_GEN
2	9304060027	338	KOTA SAI KRISHNA	BC-B	M	REG_BCB_OU_GEN
3	9304060016	598	MOHD SHAFEE AHMED	BC-E	M	REG_BCE_OU_FEMALE
			VLSI			
1	9302090142	799	ANNAPU REDDY SAI SREE	OC	F	REG_OPEN_OU_FEMALE
2	9304090326	812	TUMMETI AKHIL REDDY	OC	M	REG_BCD_UNR_GEN
3	9303090393	1285	KASOJU RADHIKA	BC-B	F	REG_BCA_OU_GEN
4	9302090388	1506	GORATI ABHILASH	SC	M	REG_SC_OU_GEN
5	9303090227	1798	NAKKA SWATHI	SC	F	REG_SC_OU_FEMALE

PRINCETON
SCHOOL OF EDUCATION

(Affiliated to Osmania University & Approved by NCTE)
3-9-7/18, SHARADANAGAR, RAMANTHAPUR, HYDERABAD

NOT REPORTED CANDIDATES SPOT ADMISSIONS-2024

The following candidates have been allotted seats by the convener but they did not take admission in the college, they should take admission in the college on or before 25-10-2024 by 5.00 P.M, failing which their admission will be treated as cancelled and seats will be filled in the spot admissions by the qualified candidates

S. NO	RANK	HTNO	NAME OF THE STUDENT	METHO DOLOGY	ALLOTTED CATEGORY
1	9491	2415301210	ROHINI EMMADI	BIO SCI	REG_OPEN_OU_GEN
2	26776	2415305132	PANDULA SHIREESHA	BIO SCI	REG_BCB_OU_FEMALE
3	6547	2415102396	BADHAVATH JYOTHI	MATHS	REG_ST_OU_FEMALE
4	6124	2425105330	S KEERTHIKA	PHY SCI	REG_OPEN_OU_FEMALE
5	17274	2415113236	GODUGU MAHESHWARI	SOCIAL	REG_BCD_OU_FEMALE
6	20680	2425301038	PAGADALA VINAY KUMAR	SOCIAL	REG_BCB_OU_GEN
7	25979	2425111005	ANOOTHULA SHOBA	SOCIAL	REG_BCA_OU_GEN
8	23715	2415102739	SK FATHIMA SULTHANA	SOCIAL	REG_BCD_OU_FEMALE

Eligibility: pass in degree and qualified in Ed.CET 2024 Examination. Interested candidates may attend for spot admission on 28-10-2024.

Sd/-Principal

pnb Housing Finance Limited — Ghar Ki Baat

రిజిష్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ-110001,
Phones:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
హైదరాబాద్ బ్రాంచ్ :- పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4వ అంతస్తు, పోర్లే దేవిడ్సన్ షోరూం పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

తేదీ నాటికి సవరించిన సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదవగల సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మేము, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (ఇకమీదట "చట్టం"గా పేర్కొనబడును) యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట 'పిఎన్‌బిహెచ్ఎఫ్ఎల్' పేర్కొనబడును) జారీచేసింది. [illegible]

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత(ల) పేరు/ చిరునామా	నోటీసుల పేరు& చిరునామా	తాకట్టుపెట్టిన ఆస్తులు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బాకీపడిన మొత్తం
1.	HOU/HYD/0720/806007, బి.ఓ హైదరాబాద్	శ్రీమతి. కె.అనిత, తండ్రి: రామయ్య బొల్లిమంత, ఫ్లా నెం.504, సాయి టవర్స్, నరసింహనగర్, మల్లాపూర్, కాప్రా, హైదరాబాద్, తెలంగాణ-500076, ఇండియా., ఇక్కడ కూడా అందుబాటులో:- ఆదిత్య పాలిమర్స్, ఇంటి నెం-166, రోడ్ నెం. 24, ఐడిఏ మల్లాపూర్, హైదరాబాద్, తెలంగాణ -500070, ఇండియా., శ్రీ. కె.శ్రీనివాస్, భర్త : కె.అనిత, ఫ్లా నెం.504, సాయి టవర్స్, నరసింహనగర్, మల్లాపూర్, కాప్రా, హైదరాబాద్, తెలంగాణ-500076, ఇండియా., ఆదిత్య పాలిమర్స్ ప్రొప్రైటర్‌షిప్ యజమాని కె.అనిత, ఆదిత్య పాలిమర్స్, ఇంటి నెం-166, రోడ్ నెం. 24, ఐడిఏ మల్లాపూర్, హైదరాబాద్, తెలంగాణ -500070, ఇండియా.,ఆయనా అందుబాటులో ఉన్నా:- ఫ్లాట్ నెం. 501, ఫ్లాట్ నెం. 16, ఇ.నెం.4-1-32, స్నేహపురి కాలనీ, నాచారం, హైదరాబాద్, తెలంగాణ -500076, ఇండియా.	వర్తించదు	ఇ.నెం.4-1-32 (పాతది 1-32) మొత్తం, ఫ్లాట్ నెం.16 యొక్క పార్ట్‌పైన, విస్తీర్ణం : 720 చ.గజాలు,స్నేహపురి కాలనీ, సర్వే నెం. 207/2, 208/2, 208/3, 209, 229/1 మరియు 229/2, నాచారం గ్రామం, హైదరాబాద్ మరియు పరిసర్హులు- ఉత్తరం : పొరుగువారి ఇ.నెం.1-33/1, దక్షిణం : 40' రోడ్, తూర్పు :పొరుగువారి ఇ.నెం.1-32/1, పడమర: 30' రోడ్., షెడ్యూల్ బి.- ఫ్లాట్ నెం.500, ఐదో అంతస్తులో, ప్లింత్ ఏరియా విస్తీర్ణం : 1392 చ.అడుగులు (1735 చ.అడుగుల కామన్ ఏరియాతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 62 చ.గజాలతోపాటు, ఇ.నెం.4-1-32 కలిగిన ప్రాంగణంలో, ఫ్లాట్ నెం.16 పైన, స్నేహపురి కాలనీ, సర్వే నెం. 207/2, 208/2, 208/3, 209, 229/1 మరియు 229/2, నాచారం గ్రామం, హైదరాబాద్ మరియు పరిసర్హులు- ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : కారిడార్ మరియు లిఫ్ట్, దారి, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	10-10-2024	రూ.76,55,164.50/- (రూపాయలు డెబ్బై ఆరు లక్షల, యాభైఐదు వేల, ఒక వంద అరవై నాలుగు మరియు యాభై పైసలు మాత్రమే) 09-10-2024 నాటికి.

ప్రదేశం : హైదరాబాద్, తేది : 24.10.2024.

అధీకృత అధికారి, (ఎం/ఎస్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్).

DODLA

DODLA DAIRY LIMITED

CIN: L15209TG1995PLC020324
Regd.Office: # 8-2-293/82/A, 270/Q, Road No 10-C, Jubilee Hills, Hyderabad – 500 033, Telangana, India.
www.dodladairy.com, Tel: 040-4546 7777, Fax: 040-4546 7788, Email: cs@dodladairy.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. మిలియన్లలో షేర్ డాటాకు మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి		ముగిసిన సం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి		
		30-Sep-24	30-Jun-24	30-Sep-23	30-Sep-24	30-Sep-23	31-Mar-24	30-Sep-24	30-Jun-24	30-Sep-23	30-Sep-24	30-Sep-23	31-Mar-24
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	9,031.94	8,279.14	7,154.83	17,311.08	14,782.25	29,069.04	9,976.22	9,115.97	7,677.50	19,092.19	15,911.78	31,254.65
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలకు ముందు)	797.93	731.97	534.83	1,529.90	897.38	2,058.36	862.74	927.97	592.88	1,790.71	1,100.10	2,437.92
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	797.93	731.97	534.83	1,529.90	897.38	2,058.36	862.74	927.97	592.88	1,790.71	1,100.10	2,437.92
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	594.47	542.21	399.61	1,136.68	670.03	1,538.81	633.76	650.24	436.02	1,284.00	785.73	1,667.36
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం	595.41	538.26	398.80	1,133.67	663.90	1,533.74	646.25	682.16	439.25	1,328.41	795.40	1,666.36
6	ఈక్విటీ వాటా మూలధనం	-	-	-	-	-	594.93	-	-	-	-	-	594.93
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)						9,770.15						10,793.76
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	ఎ) బేసిక్: (రూ.)	9.89	9.11	6.72	19.00	11.26	25.87	10.54	10.93	7.33	21.47	13.21	28.03
	బి) డైల్యూటెడ్: (రూ.)	9.89	9.02	6.66	19.00	11.16	25.61	10.54	10.81	7.26	21.47	13.09	27.75

గమనికలు:

1) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 23 అక్టోబర్, 2024న నిర్వహించిన వారి సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి మరియు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్షకు లోబడి కలవు. ఈ ఫలితాలపై మార్పులుచేయని సమీక్ష అభిప్రాయాన్ని చట్టబద్ధమైన ఆడిటర్లు జారీచేశారు.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి/ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి/సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజీ వెబ్‌సైట్స్: www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.dodladairy.com పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆదేశాల మేరకు
For Dodla Dairy Limited
సం/-
దొడ్ల శేషా రెడ్డి
చైర్మన్
DIN: 00520448

ప్రదేశం: హైదరాబాద్
తేది: 23 అక్టోబర్, 2024

బస్సుల సంఖ్యను పెంచాలి

- అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి
- చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రోడ్డెక్కిన విద్యార్థులు



నవతెలంగాణ-చేవెళ్ల

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని బస్‌స్టేషన్ ఎదురుగా పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలల, పాఠశాలల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. చాలా గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు రావడానికి ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ సాయంత్రమైతే విద్యార్థులతో బస్టాండ్ నిండిపోతుందని, బస్సుల్లో వేలాడుతూ విద్యార్థులు ప్రయాణిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బేగరి తేజ, సాయి గణేష్, చరణ్‌గౌడ్, సమీర్, చందు, నవీన్, సందీప్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి

- డీహెచ్‌కు తెలంగాణ(ప్రభుత్వ)నర్సెస్ అసోసియేషన్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ల పదోన్నతుల కోసం సీనియార్టీ జాబితా ప్రకటించి పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ (ప్రభుత్వ) నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్‌ను కోరింది. ఈ మేరకు బుధవారం కోఠిలోని ఆయన కార్యాలయంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియమ్మ, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్ రుథావత్, నర్సింగ్ ఆఫీసర్లు గీతాంజలి, భవాని, శిరీష కలిసి వినతిపత్రం అందజేశారు. కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాలకులను ఎన్నుకుంటే మా పాకలు.. కూలదోస్తారా ?


- పేదల ఇండ్లు కూలిస్తే ఊరుకోం : ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణలో మార్పు వస్తే పేదల బతుకులు బాగుపడతాయని అనుకొని కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే.. గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం, పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, కంటికి కునుకు లేకుండా చేస్తున్నదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పాలకులను ఎన్నుకుంటే మా పాకలు, కూలదోస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రామంతపూర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాలైన బాలకృష్ణ నగర్, సాయి కృష్ణ నగర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించిన ఖర్మానికి చెరువుల పక్కన, మూసీ నది పక్కన 30-40 ఏండ్లుగా రెక్కల కష్టం మీద సంపాదించిన డబ్బుతో భూమి కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారికి రెండు నెలలుగా కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారన్నారు. శనివారం, ఆదివారం వస్తే భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినా, చానల్స్ వచ్చి మాట్లాడించినా కేసులు పెట్టడం, పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం చేస్తున్నారని అన్నారు. బీజేపీ కచ్చితంగా పేదలకు అండగా ఉంటుందని.. వారి ఇండ్లను కూలగొడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. పార్టీ పరంగా ఈ ప్రాంతాల్లో సందర్శించి ప్రజల మనోభావాలను, అంతరంగాన్ని అర్థం చేసుకొని దాన్ని ప్రతిబింబించే పద్ధతిలో ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేపట్టబోతున్నట్టు చెప్పారు.

బాలికపై సీఐ లైంగికదాడికి యత్నం



- పోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బాలికపై లైంగికదాడికి యత్నించిన సీఐపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు కాజీపేట అడ్మిన్ ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా వడ్డేపల్లిలోని పీజీఆర్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న సీఐ రవికుమార్.. ఆదిలాబాద్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్నారు. సెలవులపై హనుమకొండకు వచ్చాడు. బుధవారం స్థానికంగా నివాసం ఉండే బాలికను లైంగిక వేధింపులకు గురిచేస్తూ లైంగికదాడికి యత్నించగా.. తప్పించుకుని తల్లిదండ్రులకు చెప్పింది. బాధితురాలి తల్లిదండ్రులు కాజీపేట పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేశారు. అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సీఐ రవికుమార్ గతంలో మామునూర్, మడికొండ పోలీస్ స్టేషన్‌ల్లో విధులు నిర్వర్తించారు.

మైక్రోఫైనాన్స్ ఉచ్చులో మహిళలు

ప్రభుత్వమే రుణసౌకర్యం కల్పించాలి

- బీజేపీ హయాంలో స్త్రీలపై దాడులు తీవ్రతరం
- ఐద్వా మహాసభలో ఐదు తీర్మానాలు
- కర్తవ్యాల అమలుకు ఉద్యమాలు : జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, కోశాధికారి పుణ్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి
- ముగిసిన మహాసభలు, నూతన కమిటీ ఎన్నిక
- నేడు అధికారికంగా వెల్లడి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ కొత్తగూడెం

మైక్రోఫైనాన్స్ ఉచ్చులో చిక్కుకొని మహిళలు, యువత అవస్థ పడుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్ర మహాసభల్లో చర్చించామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహాసభల నిర్వహణ వేదిక కొత్తగూడెం క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు, కోశాధికారి ఎస్. పుణ్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మితో కలిసి ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగిత, మహిళల సమస్యలన్నింటిపై ఈ మహాసభల్లో చర్చించినట్టు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో మహిళలు ఏ విధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారో కూడా చర్చించినట్టు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సరిగా అమలుకావడం లేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ మెరుగుపడకపోగా నిరుద్యోగిత, మహిళలపై హింస పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో మహిళలపై మైక్రోఫైనాన్స్ సంస్థల వేధింపులు అధికమయ్యాయని చెప్పారు. వీటి నుంచి మహిళలకు విముక్తి కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు మైక్రోఫైనాన్స్ సంస్థల వైపు మళ్లకుండా ప్రభుత్వమే రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వాల వైఫల్యంతోనే మహిళలపై దాడులు : ఎస్. పుణ్యవతి

ప్రభుత్వాల వైఫల్యంతోనే మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి ఆరోపించారు. ఈ మహాసభల్లో స్త్రీలపై జరుగుతున్న లైంగికదాడులపై రిపోర్టులు అధికంగా వచ్చాయని, బాధితులకు అండగా నిలవడంలో ఐద్వా ముందుందన్నారు. సాధారణ స్త్రీలు బాధిత మహిళలకు తోడుగా ఉంటున్నప్పుడు ప్రభుత్వాలకు ఆపాటి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. స్త్రీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో బర్రెలక్క లాంటి వాళ్లు ప్రభుత్వాలను నమ్ముకోవడం కన్నా గేదెలు కాసుకోవడం ఉత్తమమని నిరసన తెలిపారన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి దాదాపు ఏడాది అవుతుందని, ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారని ప్రశ్నించారు. ఇటీవల బీటెక్ యువకుడు ఉరివేసుకొని చనిపోయాడని, నిరుద్యోగిత, లోన్ యాప్‌ల నిర్వాహకుల వేధింపులే కారణమని విశ్లేషించారు. ఇలాంటి చావులను అరికట్టే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 8 లక్షల కుటుంబాలకు రేషన్‌కార్డులు లేవన్నారు. ఇలాంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1974లో మొదటి రాష్ట్ర మహాసభలకు వేదికైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తిరిగి 2024లో తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు కొత్తగూడెంలో నిర్వహించడం విశేషమన్నారు. నాటి సభలను ఏలూరి జయమ్మ, కొండపల్లి దుర్గమ్మ స్వరాజ్యేశ్వరమ్మ నాయకత్వంలో నిర్వహించారని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు స్త్రీల సమానహక్కుల కోసం ఐద్వా పోరాటం చేస్తోందన్నారు. సారా వ్యతిరేక, అక్షరాస్యత ఉద్యమాల వంటివెన్నో చేసిందన్నారు.

ముగిసిన రాష్ట్ర మహాసభలు

ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలు కొత్తగూడెంలో ముగిశాయి. ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. 21వ తేదీన కొత్తగూడెంలో బహిరంగసభ జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. 22, 23న జరిగిన మహాసభల్లో గడిచిన మూడేండ్లలో ఉద్యమ ప్రస్థానంపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకున్నారు. అంతేకాదు, మహిళల సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించారు. చివరి రోజు నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యుల పేర్లను గురువారం అధికారికంగా వెల్లడించనున్నట్టు ఐద్వా తెలిపింది.

హామీల అమల్లో కేంద్ర, రాష్ట్రాలు విఫలం : మల్లు లక్ష్మి

హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, నిత్యావసర వస్తువుల ధరలు, మహిళలపై దాడులు పెరిగాయని తెలిపారు. వీటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఇచ్చిన హామీల అమల్లో చిత్తశుద్ధి లేదన్నారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడాన్ని ఐద్వా స్వాగతిస్తోందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇస్తామన్న రూ.2,500, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు అమలు చేయాలని 4వ మహాసభ డిమాండ్ చేసిందన్నారు. మహాసభ మరో ఐదు తీర్మానాలను కూడా చేసిందని తెలిపారు. మహిళలపై వివిధ రూపాల్లో పెరుగుతున్న హింసను అరికట్టాలని కోరారు. ఆహార సూచీలో భారతదేశం ప్రపంచంలో 107 స్థానంలో ఉందని, నిత్యావసర వస్తువుల ధరల పెంపుతో మహిళల్లో రక్తహీనత పెరుగుతోందని అన్నారు. ఆహారభద్రత చట్టాన్ని అమలు చేసి అందరికీ ఆహారం అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా సాధికారతలో భాగంగా చట్టసభల్లో స్త్రీలకు 33శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అర్హత కలిగినవారందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. 125 గజాల ఇంటిస్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణానికి రూ.5లక్షలు, కేంద్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళా అక్షరాస్యత తక్కువగా ఉందన్నారు. పాఠశాలలు, హాస్టల్స్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ సౌకర్యాలు కల్పించాలన్నారు. వీటన్నింటి సాధనకు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల సమాచారాన్ని అధ్యయనం చేయండి

- పీయూసీకి స్పీకర్ ప్రసాద్‌కుమార్ దిశా నిర్దేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాసన మండలి ద్వారా ఏర్పాటైన కమిటీల్లో ప్రభుత్వ లెక్కల కమిటీ, అంచనాల కమిటీ, ప్రభుత్వరంగ సంస్థల కమిటీ చాలా కీలక పాత్ర పోషిస్తాయని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని సభ్యులు పూర్తిగా అధ్యయనం చేయాలని సూచించారు. చర్చల్లో క్రియాశీలకంగా పాల్గొనాలనీ, ఆ సంస్థలను బలపరిం చేందుకు తమ విలువైన సలహాలను, సూచనలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక వ్యవహారాలను సమీక్షించి, తగు సూచనలు చేయాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో పీయూసీ చైర్మెన్ కె. శంకరయ్య అధ్యక్షతన కమిటీ సమావేశమైంది.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ ప్రతి సమావేశానికి హాజరు కావాలన్నారు. చైర్మెన్ నాయకత్వంలో కమిటీ చాలా సమర్థవంతంగా పని చేస్తుందనే నమ్మకం, విశ్వాసముందన్నారు.

ఆ సంస్థలలోని అవకతవకలను, లోపాలను సరిదిద్దడం ద్వారా అన్ని ప్రభుత్వరంగ సంస్థలు బలపడి, ఆరోగ్యకరంగా పని చేసి ప్రభుత్వానికి ఆర్థికంగా సహాయ సహకా రాలను అందించాలని కోరారు.

సమావేశానికి మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, లక్ష్మీకాంతారావు, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ పి. మాధవి, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.

నాలుగేండ్ల బాలికపై లైంగికదాడి

నవతెలంగాణ-దుండిగల్

నాలుగేండ్ల బాలికపై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడిన ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై బాలిక కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్టు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. బుధవారం డీసీపీ మాట్లాడుతూ.. ఈ నెల 12న ఘటన జరిగిందని, బాధితులు దుండిగల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు విషయంలో తాత్సారం లేకుండా వెంటనే నిందితుడిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. అయితే ఈ కేసు వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచినట్టు వివిధ మాధ్యమాల్లో ప్రసారం అవుతున్నాయని, తాము మానవీయ కోణంలో ఆలోచించి మీడియాకు కొంత దూరంగా ఉన్నట్టు చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, వైద్య నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ఘటనపై బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా దర్యాప్తు జరపాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద బుధవారం డీసీపీ కోటిరెడ్డిని కలిసి కోరారు. ఈ మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిజాలు నిర్ధారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపడతామని వివరించారు.

అటవీ శాఖ కార్యాలయంలో గిరిజన యువ రైతు ఆత్మహత్యాయత్నం

- లంచం ఇవ్వాలంటూ వేధింపులు
- మెదక్ జిల్లాలో ఘటన



నవతెలంగాణ-కౌడిపల్లి

ప్రభుత్వం తనకిచ్చిన మూడెకరాల భూమిని అటవీ శాఖ అధికారులు అక్రమంగా లాక్కుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ యువ రైతు బర్మావత్ శ్రీను బుధవారం మధ్యాహ్నం ఐదు లీటర్ల డీజిల్ డబ్బాతో అటవీశాఖ జిల్లా కార్యాలయానికి వచ్చి ఒంటిపై పోసుకుని ఆత్మహత్యా యత్నం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం అంతారం గ్రామపంచాయతీ జయరాం తండాకు చెందిన బర్మావత్ శ్రీను భార్య బర్మావత్ పద్మకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో మూడు ఎకరాలు భూమి పంచి పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు. 2010 నుంచి సర్వేనెంబర్ 192/1 లో మూడు ఎకరాలు ఉండగా అందులో ప్రతి సంవత్సరం పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. కాగా, నాలుగు నెలల క్రితం కౌడిపల్లి అటవీశాఖ డీఆర్‌ఓ రాజమణి పొలం పనులు చేయకుండా అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశాడు. పంట దున్నుతుండగా ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేశారని తెలిపారు. తన వద్ద ఉన్న పట్టా సర్టిఫికెట్, పహాణీలు తీసుకువచ్చి అటవీ శాఖ అధికారులకు చూపించినా వినకుండా, ఇది ఫారెస్ట్ భూమి, ఇందులో ఎలాంటి పనులు చేయొద్దని హెచ్చరించినట్టు చెప్పారు. ఈ భూమి విషయం కోర్టులో వేశారని, ఇదేంటని అడిగితే కౌడిపల్లి అటవీ శాఖ డీఆర్‌ఓ రాజమణి, ఎఫ్ఆర్‌వో మనోజ్ కుమార్.. లక్ష రూపాయలు ఇస్తే తన పేర పొలం చూపిస్తామంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం ఎవరికీ చెప్పినా, రాజకీయ నాయకులతో ఫోన్లు చేయించినా పొలం తనకు చెందదని, లక్ష రూపాయలు ఇస్తేనే తనకు పొలం దక్కుతుందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. తన సమస్య పరిష్కారం కాకపోవడంతో చేసేది లేక బుధవారం కౌడిపల్లి అటవీ శాఖ కార్యాలయం ముందు అధికారులు చూస్తుండగానే ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అనంతరం చుట్టుపక్కల ఉన్న వారు వెళ్లి డబ్బాను తీసుకొని అడ్డుకున్నారు. పోలీసులు బాధిత రైతుకు నచ్చచెప్పారు. ఇదే విషయమై అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా నకిలీ కాగితాలు సృష్టించారని తెలిపారు.3

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్‌స్పెక్టర్



నవతెలంగాణ పాల్వంచ

అక్రమంగా విద్యుత్తు వాడుకుంటున్నావంటూ ఓ వ్యక్తిని లంచం డిమాండ్ చేసి రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి విద్యుత్ అధికారి పట్టుబడ్డ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఇల్లు నిర్మించుకుంటూ.. పక్కనే ఉన్న తన మేనమామ ఇంట్లో నుంచి విద్యుత్ కనెక్షన్ తీసుకొని వాడుకుంటున్నాడు. ఈ క్రమంలో పాల్వంచ లైన్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లిన సమయంలో ఆ వ్యక్తిని అక్రమంగా విద్యుత్తును వాడుకుంటున్నావని, తనపై కేసు నమోదు చేస్తానని హెచ్చరించాడు. దాంతో కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.60 వేలు ఇవ్వాలని ఇంటి యజమానిని డిమాండ్ చేశారు. అంత ఇవ్వలేనని చెప్పడంతో రూ.30 వేలు ఇవ్వాలని ఒకసారి, తర్వాత రూ.26 వేలు ఇవ్వాలని చెప్పడంతో ఆ వ్యక్తి ఏసీబీని ఆశ్రయించాడు. దాంతో లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా లైన్ ఇన్స్‌పెక్టర్ నాగరాజును ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

కలర్ టెస్ట్ చేయగా లంచం తీసుకున్నట్టు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్టు డీఎస్పీ రమేష్ తెలిపారు.

గీత కార్మికుల ఉపాధిపై దృష్టి సారించండి

- ప్రభుత్వానికి కల్లుగీత కార్మిక సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గీత కార్మికుల ఉపాధిపై దృష్టి సారించాలని కల్లుగీత కార్మిక సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వి వెంకటనర్సయ్య కలిసి వినతి పత్రం అందించారు.



వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలనీ, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలనీ, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించారు. ప్రకృతి సిద్ధమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందనీ, ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేస్తే గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని చెప్పారు. అందుకు ప్రభుత్వం తగిన కార్యాచరణ రూపొందిస్తున్నదని ఈ సందర్భంగా ఆయన కల్లుగీత కార్మిక సంఘం నాయకులకు వివరించారు.

పరిహారంపై అనుమానాలు

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లాయని అధికారులు చెబుతున్నారు. అయితే వాస్తవంలో మాత్రం ఆ పరిస్థితి కానరావడం లేదు. నదీ గర్భం, ఎఫ్‌టీఎల్ ప్రాంతాల్లో ఉండే 500 పైగా కుటుంబాలు మాత్రమే ఖాళీ చేసి డబుల్ ఇండ్లలోకి మారారు. వాటితో పాటు పరిహారం సైతం వెంటనే ఇవ్వాలనీ, అప్పుడే తరలిపోతామని మిగతా వారు అంటున్నారు. ఇక బఫర్‌జోన్లో నివసించే నిర్వాసితులు తాము ఖాళీ చేయలేమంటూ తెగేసి చెబుతున్నారు. కచ్చితంగా తరలాల్సి వస్తే మాత్రం 2013 ఆర్అండ్ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

పరిహారంపై తేల్చని సర్కార్

మూసీ బాధితుల పరిహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎటూ తేల్చలేదు. ఇప్పటి వరకు తుది నిర్ణయం తీసుకోకపోయినప్పటికీ బాధితులందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ప్రాథమికంగా

నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నిర్వాసితుల కోసం 16వేల ఇండ్లను కేటాయిస్తూ సెప్టెంబరు 26న ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఇండ్లు ఒకే చోట లేవు. జీహెచ్ఎంసీ పరిధిలో 30 కిలోమీటర్ల వరకు వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. బాధితుల్లో చాలా మంది అంత దూరం వెళ్లేందుకు సిద్ధంగా లేరు. మరోవైపు నిర్వాసితులకు ఉపాధి, వారి పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తా మంటూ అధికారులు కొంత ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో మూసీ ప్రాంత కుటుంబాలకు చెందిన దాదాపు 50 మంది పిల్లలకు వివిధ గురుకుల్లాల్లో అడ్మిషన్లు ఇచ్చినట్టు సమాచారం. అలాగే నిర్వాసితుల్లో ఎంపిక చేసిన 17 డ్వాక్రా సంఘాలకు రూ.2లక్షల చొప్పున ఇటీవల ప్రభుత్వం పంపిణీ చేసింది. అయితే ఆ మొత్తం పరిహారం కాదనీ, కేవలం సబ్సిడీతో కూడిన రుణమని వారంటున్నారు. ఈ నేపథ్యంలో నిర్వాసితులను తరలించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 2013 ఆర్ఆండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలా? బాధితులను కేటగిరీల వారీగా విభజించి కోల్పోయిన ఆస్తులు, భూములకు తగు పరిహారం నిర్ణయించి ఇవ్వాలా? మరేదైనా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలా? అనే అంశంపై సర్కార్ కసరత్తు చేస్తున్నదని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

2013 ఆర్అండ్ఆర్ చట్టం ఏంచెబుతోంది?

రైట్ టూ ఫేర్ ట్రాన్స్‌ఫరెన్సీ ఇన్ ల్యాండ్ అక్వేషన్, రిహాబిలిటేషన్, రీ సెటిల్‌మెంట్ (ఆర్ఎఫ్‌సీటీఎల్ఏఆర్ఆర్) 2013 చట్టం ప్రకారం భూ యజమానులకు పునరావాసంతో పాటు న్యాయమైన పరిహారం అందించేందుకు కేంద్రం ఈ ప్యాకేజీని తీసుకొచ్చింది.

గ్రామీణ ప్రాంతాల్లో అయితే మార్కెట్ విలువ కంటే నాలుగు రెట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్లు భూములు, ఇతర ఆస్తులకు పరిహారం చెల్లిస్తారు. ఎక్కువ మొత్తంలో కుటుంబాలు ఉంటే వారికి టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేసి పునరావాసం కల్పిస్తారు. అలాగే నిర్వాసిత ప్రాంతాలకు విద్య, వైద్యం, రోడ్లు, డ్రయినేజీలు, పారిశుధ్యం, సురక్షితమైన తాగునీరు అందించడం తో పాటు ప్రజా రవాణా మొదలగు మౌలిక సౌకర్యాలు కల్పిస్తారు. అయితే ఇప్పటి వరకు మల్లన్న సాగర్, కొండపోచమ్మ తదితర ప్రాంతాల్లో జరిగిన పునరావాసంపై ప్రజల్లో అనేక అనుమానాలు న్నాయి.గత ప్రభుత్వం 2013 ఆర్అండ్ఆర్ చట్టాన్ని బాధితులకు వర్తింపజేశామని చెబుతున్నా, వాస్తవం లో చాలా మందికి పరిహారం అందలేదనే విమర్శ లున్నాయి.రాష్ట్రంలోనే అతి పెద్ద పునరావాసంగా భావిస్తున్న మూసీ విషయంలో ఇదే చరిత్ర పునరావృతం అవుతుందనే అనుమానాలున్నాయి



రెండింతలు పరిహారం చెల్లించాలి :రావుల సురేష్ కుమార్, చైతన్యపురి

నేను ఓ ప్రయివేట్ కంపెనీలో చిరుద్యోగిని. మేం ఇద్దరం అన్నదమ్ములం. మా నాన్న అష్ట కష్టాలు పడి 2013లో 271 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు కట్టాడు. ఆ ఇంటిపై అప్పు కూడా ఇంకా తీరలేదు. ప్రభుత్వం కచ్చితంగా ఖాళీ చేయాలని చెబితే మాత్రం రెండింతల పరిహారం చెల్లించాలి.

2013 ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి :సురేందర్, నాగోల్,



2013 ఆర్అండ్ఆర్ చట్టం ప్రకారం పునరావాసంతో, న్యాయమైన పరిహారం అందించాలి.

ఈ లెక్క ప్రకారం మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం మార్కెట్ విలువ కంటే రెండింతలు పరిహారం చెల్లించాలి. కేవలం డబుల్‌బెడ్ రూం ఇండ్లిచ్చి తరలించాలని చూస్తే ఆందోళన తప్పదు. పరిహారాన్ని తర్వాత ఇస్తాం ముందు ఖాళీ చేయాలంటే కూడా కుదరదు. ఇంటి స్థలాలతో పాటు ఇతర ఆస్తుల విలువను లెక్కకట్టి పరిహారం చెల్లించిన తర్వాతే ఇక్కడి నుంచి కదులుతాం.

బిజినెస్

మూడేండ్లలో డిజిటల్ చెల్లింపులు రెట్టింపు

- 60 శాతం నగదు లావాదేవీలే..
- ఆర్‌బీఐ రిపోర్ట్



న్యూఢిల్లీ : కరోనా తర్వాత భారత్‌లో డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరిగిపోయాయి. గడిచిన మూడేండ్లలోనే రెట్టింపు అయ్యాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. అయినప్పటికీ.. ఇప్పటికీ నగదు చెల్లింపుల లావాదేవీలు 60 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఆర్‌బీఐ రిపోర్ట్ ప్రకారం..2021 మార్చి ముగింపు నాటికి డిజిటల్ చెల్లింపుల వాటా 14-19 శాతంగా ఉండగా.. 2024 మార్చి నాటికి 40-48 శాతానికి ఎగిశాయి. ఇదే సమయంలో నగదు వినియోగం భారీగానే నమోదయ్యిందని ఆర్‌బిఐ కరెన్సీ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన ప్రదీప్ భుయాన్ తెలిపారు. 2021 జనవరి-మార్చి కాలంలో ప్రయివేటు వినిమయంలో నగదు వాటా 81-86 శాతంగా ఉందన్నారు. 2024 జనవరి- మార్చి కాలంలో 52-60 శాతంగా నమోదయ్యిందన్నారు.

మోడీ సర్కార్ 2016లో పెద్ద నోట్ల పేరుతో రూ.500, రూ. 1000 నోట్ల రద్దు చేసిన సమయంలో యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చెల్లింపుల విధానం ప్రారంభమైంది. 2020 కరోనా సమయంలో ఈ చెల్లింపులు మరింత ఊపందుకున్నాయి. 2016-17లో రూ.3,872గా ఉన్న సగటు డిజిటల్ చెల్లింపులు.. 2023-24 నాటికి ఈ సగటు రూ.1,525కు తగ్గినప్పటికీ.. స్థూలంగా చెల్లింపులు అమాంతం పెరిగాయి. ఇది చిన్న విలువ కొనుగోళ్లకు పెరుగుతున్న వినియోగాన్ని సూచిస్తుంది. విలువ పరంగా 2021లో 33 శాతం వాటా కలిగిన డిజిటల్ చెల్లింపులు.. సంఖ్యా పరంగా యూపీఐ చెల్లింపులు 51 శాతం నుంచి 87 శాతానికి పెరిగాయి.

బీమా రంగంలోకి జియో ఫైనాన్షియల్..!

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో ఫైనాన్షియల్ సర్వీసు బీమా రంగంలో జాయింట్ వెంచర్ (జేవీ) ఏర్పాటు చేసే యోచనలో ఉంది. ఇప్పటికే ఈ అంశంపై అలియాంజ్ ఎస్ఈతో జట్టు కట్టేందుకు చర్చలు జరుపుతోందని సమాచారం. జర్మనీకి చెందిన అలియాంజ్ భారత్‌లో ఇప్పటికే ఉన్న రెండు సంయుక్త భాగస్వామ్య సంస్థలను రద్దు చేసుకోవాలని భావిస్తోంది. ఈక్రమంలో అలియాంజ్, జియో కలిసి జనరల్ ఇన్స్యూరెన్స్, లైఫ్ ఇన్స్యూరెన్స్ సేవల సంస్థను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి.

ఇండోఫాస్ట్ ఎనర్జీతో రాపిడో భాగస్వామ్యం

హైదరాబాద్ : ఐఓసీఎల్, సన్ మొబిలిటీ జాయింట్ వెంచర్ అయినా ఇండోఫాస్ట్ ఎనర్జీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రముఖ క్యాబ్ సేవల అగ్రిగేటర్ రాపిడో వెల్లడించింది. ఈ ఒప్పందంలో భాగంగా 10,000 పియాజియో త్రిచక్ర విద్యుత్ ఆటోలను ప్రవేశపెట్టనున్నామని తెలిపింది. వచ్చే 24 మాసాల్లో వీటిని హైదరాబాద్, బెంగళూరు ఇతర దక్షిణ ప్రధాన నగరాల్లో వీటిని అందుబాటులోకి తేనున్నామని పేర్కొంది. 2024 డిసెంబర్ నాటికి 1,000 ఈవీలను రైడర్లకు అందించనున్నామన్నారు.

విస్తరణపై ఎడెల్విస్ లైఫ్ దృష్టి

న్యూఢిల్లీ : తన పంపిణీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడం ద్వారా మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలిపింది. దేశవ్యాప్తంగా ఖాతాదారులను పెంచుకోవడం కోసం వ్యూహాత్మక భాగస్వాములను ఎంచుకుంటున్నట్లు ఆ సంస్థ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అనూప్ సేథ్ అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఈఎస్ఎఎఫ్ బ్యాంక్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామన్నారు.

టాటా మోటార్స్ 'కస్టమర్ కేర్ మహోత్సవ్'

ముంబయి : దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ తన వాణిజ్య వాహన వినియోగదారులకు సమగ్ర సేవలందించడానికి 'కస్టమర్ కేర్ మహోత్సవ్ 2024'ను ప్రారంభించినట్టు తెలిపింది. వాహనాల శ్రేణీకి సంబంధించి తనిఖీలు, విలువ ఆధారిత సేవలు, డ్రైవర్ శిక్షణతో సహా మెరుగైన విక్రయానంతర అనుభవాన్ని అందించడం లక్ష్యంగా ఈ ప్రోగ్రామ్ ఉంటుందని పేర్కొంది. దీన్ని 2500 పైగా డీలర్‌షిప్‌ల్లో 2024 డిసెంబర్ 24 వరకు నిర్వహించనున్నట్టు పేర్కొంది.

చివరి అరగంటలో అమ్మకాలు

- లేచి.. పడిన మార్కెట్లు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కానరావడం లేదు. బుధవారం ఆశాజనకంగానే ప్రారంభమైన సూచీలు.. చివరి అరగంటలో అమ్మకాల ఒత్తిడితో తుదకు నష్టాలను చవి చూశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 79,921 పాయింట్ల వద్ద ప్రారంభం కాగా.. ఇంట్రాడేలో 80,646 గరిష్టానికి చేరగా.. మరో దశలో 79,892కనిష్టానికి పడిపోయింది. తుదకు 138.74 పాయింట్ల నష్టంతో 80,082 వద్ద ముగిసింది. అదే బాటలో నిఫ్టీ 37 పాయింట్ల నష్టంతో 24,435 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎల్అండ్‌టి, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు అధిక నష్టాలను చవి చూడగా.. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభాల్లో ముగిశాయి.

ఐడీబీఐ బ్యాంక్ 'విజిలెన్స్ అవర్‌నెస్' వాకథాన్

నవతెలంగాణ - హైదరాబాద్

అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3వరకు జరగనున్న కానున్న విజిలెన్స్ అవర్‌నెస్ వారోత్సవాల సందర్భంగా ఐడీబీఐ బ్యాంక్ జోనల్ ఆఫీసు ఉద్యోగులు హైదరాబాద్‌లో వాకథాన్‌ను నిర్వహించింది. అవినీతిరహిత సొసైటీపై అవగాహన పెంచడానికి ఎల్‌బీ స్టేడియం చుట్టూ బుధవారం ఈ వాకథాన్ జరిగింది. ప్రజలు అన్ని వేళల ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జోనల్ హెడ్ అండ్ సీజీఎం శరత్ కుమార్ కామత్ సూచించారు. మెరుగైన సమాజం నిర్మాణం కోసం అందరూ పాటుపడాలన్నారు.

త్వరలోనే సభ్యత్వ నమోదు

- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తెలిపింది. బుధవారం ఆ సంఘం సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశాన్ని హైదరాబాద్‌లోని కోఠిలో ఉన్న రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నరహరి, డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ మాట్లాడుతూ వైద్యభవన్‌ను పునరుద్ధరించి త్వరలోనే అందుబాటులోకి తేనున్నట్టు తెలిపారు. సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులను డీఎంఈ, వీవీపీ నుంచి పోస్ట్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడాన్ని వ్యతిరేకించారు. సమావేశంలో డీఎంఈ, డీహెచ్, వీవీపీ, ఈఎస్ఐ ప్రభుత్వ వైద్యుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించారు. అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరించిన నాయకులను సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రవూఫ్‌తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు

హిందూత్వ శక్తుల అరాచకం

యూపీలోని బహ్రైచ్‌లో గాడి తప్పిన శాంతి భద్రతలు

- ముస్లింలే లక్ష్యంగా కాషాయమూకల దాడులు
- ఇండ్లు, దుకాణాలు, వాహనాలకు నిప్పు, ధ్వంసం
- విలువైన వస్తువులు లూటీ.. అందినకాడికి దోచుకున్న వైనం
- ఇనుపరాడ్లు, కర్రలు ఇతర ఆయుధాలు వాడి హింస
- భయాందోళనలో మైనారిటీలు
- ఇది యోగి సర్కారు వైఫల్యమే
- విపక్ష నాయకులు, సామాజిక కార్యకర్తల ఆగ్రహం



లక్నో : యూపీలోని బహ్రైచ్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ కాషాయ శక్తులు రెచ్చిపోతున్నాయి. కొన్ని రోజుల క్రితం హిందూత్వ కార్యకర్త రాం గోపాల్ మిశ్రా మరణించిన విషయం తెలిసిందే. ఇందుకు ప్రతీకారంగా కాషాయమూకలు మత హింసకు తెరలేపాయి. ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నాయి. వారిపై దాడులకు తెగబడ్డాయి. వారి ఇండ్లు, దుకాణాలు, వాహనాలకు నిప్పంటించటం, ధ్వంసం చేయటం వంటి హింసాత్మక చర్యలకు దిగాయి. అంతేకాదు, వారి ఇండ్లలోకి చొరబడి ఇంట్లోని వస్తువులతో పాటు అనేక ఇతర సామాగ్రి, విలువైన వస్తువులను అందినకాడికి దోచుకున్న కేసులూ అక్కడ నమోదయ్యాయి. బహ్రైచ్‌లోని రెండు పోలీసు స్టేషన్ల పరిధిలో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఇక్కడి ముస్లింలు తీవ్ర భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్‌లు

బహ్రైచ్ పోలీసులు మాత్రం ఈ మొత్తం ఎపిసోడ్‌లో 14 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని చెప్తున్నారు. 11 మందిని నిందితులుగా చేర్చినట్టు తెలుపుతున్నారు. అయితే, ఇందులో ఎనిమిది మంది ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన హింస, నిప్పంటించటం వంటి ఘటనలకు చెందినవి ఉన్నాయి. ఈ ఘటనల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని పోలీసులు చెప్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, మూకలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. లాఠీలు, ఇనుప రాడ్లు, పదునైన ఆయుధాలు, గ్లాస్ బాటిళ్లు, పెట్రోల్ వంటి వాటితో కాషాయమూకలు దాడులకు తెగబడ్డాయని స్థానికులు చెప్తున్నారు. అల్లర్లతో మహారాజ్ గంజ్ బజార్, చాంద్‌పారా, చాంద్‌పారా జోట్ గ్రామాలు, రాజీ క్రాసింగ్, మహసి బ్లాక్ కస్బా, సాధువపూర్ గ్రామాలు ప్రభావితమయ్యాయి.

'మేకలు, గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లారు'

హింసాత్మక అల్లర్లతో ముస్లిం కుటుంబాలు తీవ్ర నరకయాతనను అనుభవించాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు భయభ్రాంతులకు గురయ్యారు. హిందూత్వ కార్యకర్తలు తమ ఇండ్లల్లోకి చొరబడి అందినకాడికి దోచుకున్నారని, ఇండ్లకు, దుకాణాలకు, తమ వాహనాలకు నిప్పంటించారని చాంద్‌పారా గ్రామంలోని మహిళలు తమ బాధ, భయాన్ని వ్యక్తం చేశారు. భౌతికదాడులకూ తెగబడ్డారని వివరించారు. తమ ఇండ్లలో ఉన్న మేకలు, గ్యాస్ సిలిండర్లను సైతం ఎత్తుకెళ్లారని ఒక మహిళ తెలిపింది. ఈ మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. హర్ది పోలీసు స్టేషన్‌లో 500 నుంచి 750 మంది వ్యక్తులపై పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేశారు.

'రూ.90 వేలు చోరీ'

బహ్రైచ్‌లోని స్టీల్‌గంజ్ మార్కెట్‌లో నూర్ మొజ్జమ్, అబ్దుల్ మాజిద్, మొహమ్మద్ సలీంలకు చెందిన దుకాలణాలను కాషాయ మూక ధ్వంసం చేసింది. బయట పార్క్ చేసిన ఉన్న వాహనాలకు నిప్పంటించింది. జిల్లా ఆస్పత్రికి సమీపంలో ఉన్న షాదాబ్, నిజాం, నసీంలకు చెందిన దుకాణాలకూ హిందూత్వ శక్తులు నిప్పంటించాయి. ఇది నగరంలో తీవ్ర గందరగోళ పరిస్థితికి దారి తీసిందనీ, భయాందోళనకు గురైన ప్రజలు ఎటు పడితే అటు ఉరుకులు, పరుగులు తీశారని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. జాయ్ చాంద్‌పారా స్థానికుడు ఒకరు.. దుండగులు తన దుకాణంలో ఉన్న రూ.90 వేల నగదును ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో 15 మంది గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ దాఖలైంది.

'నిందితులను వదిలేసి.. బాధితులపై కేసులు'

బహ్రైచ్‌లోని పరిస్థితులపై ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో పాటు విపక్ష నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. యోగి పాలనలో ఇక్కడ శాంతి భద్రతలు అదుపు తప్పాయని ఆరోపించారు. బీజేపీ పాలనలో యోగి సర్కారు అండ చూసుకొనే హిందూత్వ శక్తులు రెచ్చిపోతున్నాయని అన్నారు. దాడులు చేసిన హిందూత్వ కార్యకర్తలకు బదులు.. బాధితులైన ముస్లింలపై పోలీసులు కేసులు పెడుతున్నారని ఎస్పీ నాయకుడు సంభల్ జియా-ఉర్-రెహ్మాన్ బర్క్ సోషల్ మీడియా వేదికగా ఆరోపించాడు. పోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. అయితే, ఆయన ఆరోపణలను పోలీసులు తోసిపుచ్చారు. ఇరు వర్గాల నుంచి హింసలో భాగమైనవారిపై కేసులు నమోదు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు 90 మందికిపైగా అరెస్టు చేసినట్టు పోలీసులు చెప్పారు.

గొడవ ఇలా మొదలు

దుర్గా దేవీ విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఈనెల 13న బహ్రైచ్‌లోని మహసీ ప్రాంతంలో ఊరేగింపు జరిగింది. అయితే, ముస్లింలు ఉండే ప్రాంతం నుంచి వెళ్తున్న క్రమంలో హిందూత్వ కార్యకర్తలు డీజేలో అసభ్యకరమైన, అభ్యంతరకరమైన పాటలను భారీ శబ్దంతో పెట్టుకుంటూ వెళ్లారు. దీంతో అది ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. అది మతం రంగు పులుముకొని, హింసగా మారింది. హింసాత్మక పరిస్థితుల్లో హిందూత్వ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. తమ చేష్టలతో ముస్లింలను రెచ్చగొట్టారు. సాయుధులైన కాషాయకార్యకర్తలు వారిపై దాడికి దిగారు. ఆ సమయంలో రాం గోపాల్ మిశ్రా అక్కడున్న ఒక ముస్లిం ఇంటి పైకి ఎక్కి, అక్కడున్న ఇస్లామిక్ జెండాను తొలగించాడు. ఆ స్థానంలో కాషాయ జెండాను పెట్టాడు. 'జై శ్రీరాం' నినాదాలు చేశాడు. దీని తర్వాత అక్కడ పరిస్థితి మరింత చేజారింది. ఆ తర్వాత జరిగిన కాల్పుల్లో రాం గోపాల్ మిశ్రా చనిపోయాడు. దీంతో అప్పుడు బహ్రైచ్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. హిందూత్వ శక్తుల అతి చర్యలతో అక్కడ శాంతి భద్రతలు అదుపుతప్పాయి. ముస్లింలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులకు, లూటీలకు తెగబడ్డాయి కాషాయ మూకలు.

ప్రయివేట్ పాఠశాల బస్సు ఢీకొని విద్యార్థిని మృతి

- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం
- స్కూలు బస్సులు ధ్వంసం



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలోని సాయి చైతన్య ప్రయివేటు పాఠశాలకు చెందిన బస్సు ఢీకొని అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మృతి చెందింది. అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మత్త లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోయిని చందు, సరితలకు ఇద్దరు కుమార్తెలు. మొదటి కుమార్తె అశ్విని (6) పెద్ద శంకరంపేటలోని సాయి చైతన్య స్కూల్లో ఒకటవ తరగతి చదువుతోంది. ప్రతిరోజు మాదిరిగానే బుధవారం కూడా పాఠశాల ముగిసిన అనంతరం గ్రామాల్లో పిల్లలను దించేందుకు వెళ్లిన బస్సు లక్ష్మాపూర్‌లో అశ్వినిని కిందకు దించారు. బస్సు నుంచి కిందకు దిగిన అనంతరం అశ్విని ఎటు వెళ్తుందో గమనించకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపడంతో పాపను ఢీకొట్టాడు. ఘటనలో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్న గ్రామస్తులు ఆగ్రహంతో డ్రైవర్ నిర్లక్ష్యమే విద్యార్థిని మృతికి కారణమంటూ.. ఆ బస్సు అద్దాలు, కిటికీలను ధ్వంసం చేశారు. సంఘటనా స్థలంలో విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బైఠాయించారు. కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు అందరి మనసులను కలిచివేసింది. పాఠశాల ముగించుకొని బిడ్డ ఇంటికి వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూసిన తల్లిదండ్రులకు, చిన్నారి మృతి తీవ్ర శోకాన్ని నింపింది. పాఠశాల యాజమాన్యంపై, బస్సు డ్రైవర్‌పైనా పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ సునీత, సిబ్బంది వివరాలు సేకరించారు.

రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ వద్దే వద్దు

- మాజీమంత్రి జి .జగదీష్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని మాజీ మంత్రి జి .జగదీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేట ప్రజలు వ్యతిరేకిస్తున్నా సర్కార్ మొండిగా ముందుకు పోతున్నదని విమర్శించారు.కంపెనీకిచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే రామన్నపేట మండలం కకావికలమవుతుందని హెచ్చరించారు. మూసీ, ప్రభుత్వ నిర్ణయాలపై కోదండరామ్, హరగోపాల్ ఎందుకు గొంతు విప్పడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. దామగుండం, రామన్నపేట సిమెంట్ ఫ్యాక్టరీతో మూసీ నది కాలుష్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండకు మూసీ ద్వారా త్రాగునీరు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీకి ఎలా అనుమతిచ్చిందని నిలదీశారు.

శాంతిభద్రతలు దిగజారిపోతున్నాయి : ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్

రాష్ట్రంలో రోజు రోజుకూ శాంతి భద్రతలు దిగజారి పోతున్నాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్యలు, దోపిడీలు, అరాచకాలు మితిమీరుతున్నా సర్కార్ తనకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. అంబర్‌పేట్‌లో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ లింగారెడ్డి దంపతులు దారుణ హత్యపై ఇప్పటి వరకు పోలీసులు ఒక్క నిందితుడిని అరెస్టు చేయలేదని గుర్తు చేశారు.

హైడ్రా కసరత్తు షురూ..!

- ఇక ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాల కట్టడికి చర్యలు
- ఆక్రమణల్లేకుండా కటాఫ్ డేట్ ఫిక్స్ చేసే యోచన



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో చెరువులు, పార్కులు, నాలాలను పరిరక్షించడంతోపాటు ఆక్రమణలు, భూ కబ్జాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కొద్దిరోజుల్లోనే సంచలనం రేపుతోంది. ఐజీ ఏవీ రంగనాథ్ కమిషనర్ నేతృత్వంలో పనిచేస్తున్న హైడ్రా.. నగరంలో అక్రమ నిర్మాణాలు, కబ్జాలపై ఉక్కుపాదం మోపడంతో గ్రేటర్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా, హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఎన్ఆర్ఎస్‌సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) నివేదిక మేరకు 1979-2024 మధ్యకాలంలో ఈ 45 ఏండ్లలో నగరంలో దాదాపు 61శాతం సరస్సులు తగ్గాయని, కేవలం 39 శాతం (విస్తీరణలో) మాత్రమే చెరువులు, సరస్సులు మిగిలాయి. ఈ విషయాన్ని గుర్తించిన హైడ్రా వాటిని పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో భూ కబ్జాదారులు, స్థానిక నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని విమర్శలు వస్తుండటంతో చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు హైడ్రా కసరత్తు మొదలు పెట్టింది. ఎలాగైనా చెరువులు, కుంటలు, నీటి వనరుల పరిరక్షణకు న్యాయ నిపుణులతో హైడ్రా చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది.

భయాందోళనకు గురిచేస్తున్న అక్రమదారులు

కొద్దిరోజుల్లోనే హైడ్రాకు హైక్ రావడం, అందరి దృష్టి హైడ్రాపై మళ్లడంతో కొందరు ఆక్రమణదారులు దాన్ని అవకాశంగా తీసుకుంటున్నారు. మీ ఇంటిని, అపార్టుమెంట్‌ను, మీ ప్లాట్‌ను హైడ్రా కూల్చేస్తోందని తప్పుడు సమాచారంతో స్థానికులను, యజమానులను భయాందోళనకు గురిస్తున్నారు. ఇదే తరహాలో కొందరు మీకు ఏం కాకుండా మేమే చూసుకుంటామని హైడ్రా పేరుతో డబ్బులు దండుకుంటున్నారు. అనుమతులు లేని నిర్మాణాలనే కూల్చేస్తామని, అనుమతులున్న వాటి జోలికెళ్లమని హైడ్రా ప్రకటించినా నగరవాసుల్లో పూర్తి స్థాయిలో భయం తొలిగిపోలేదు. నగర వాసుల్లో భయం తొలిగించడంతోపాటు హైదరాబాద్‌కు చెడ్డపేరు తేకుండా చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రత్యేక కార్యాచరణపై దృష్టి సారించినట్టు తెలిసింది.

ఓ డేట్‌ను ప్రకటించనున్న హైడ్రా?

హైడ్రా సంస్థ 19 జులై 2024లో ఏర్పాటైన విషయం తెలిసిందే. అంతకుముందు కూడా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టొద్దని ఆంక్షలున్నా పెద్దగా అమలు కాలేదు. కొందరు అధికారులు, భూ కబ్జాదారులతోపాటు సంబంధిత శాఖలకు చెందిన సిబ్బంది అవినీతి కారణంగా నగరంలో చెరువులు, నాలాలు కనిపించకుండా పోయాయి. ఇక ఇప్పటి నుంచైనా చెరువులు, నాలాలు, కుంటలు కబ్జాకు గురికాకుండా హైడ్రా చర్యలను మరింత కట్టుదిట్టం చేయనుంది. ఇప్పటి వరకు ఆక్రమించిన భవనాలు కాకుండా భవిష్యత్‌లో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టకుండా హైడ్రా ఓ కటాఫ్ డేట్ ఫిక్స్ చేయనున్నదని తెలిసింది. హైడ్రా నిర్ణయించిన తేదీ తర్వాత ఎవరైనా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడితే అందుకు భారీ మూల్యం చెల్లించేలా చర్యలు తీసుకోనుంది. అనుమతులిచ్చిన అధికారులతోపాటు భూకబ్జాదారులు, బిల్డర్లతోపాటు ఆ వ్యవహారంతో సంబంధమున్న వారందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించేందుకు హైడ్రా కసరత్తు చేస్తోంది. అయితే కటాఫ్ డేట్ ఎప్పటి వరకు ఉండాలి? ఏఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి? ఉల్లంఘించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అన్న పలు అంశాలపై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్టు సమాచారం. కొద్ది రోజుల్లో దీనికి సంబంధించి స్పష్టత వచ్చే అవకాశముందని విశ్వసనీయ సమాచారం.

పునరావాస ప్యాకేజీ అందించాలి

- బ్లాస్టింగ్స్‌తో ఇండ్లు పూర్తిగా ధ్వంసం
- స్పందించకుంటే పనులు అడ్డుకుంటాం
- ఓసీ-3 ఎదుట కాలనీవాసుల ధర్నా



నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని సింగరేణి ఓసీ-3 బాంబు బ్లాస్టింగ్ వల్ల తమ ఇండ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయని, కాలనీని తరలించి పునరావాస ప్యాకేజీ అందించాలని గుర్రంపేట ఎస్సీ కాలనీవాసులు డిమాండ్ చేశారు. బుధవారం ఓసీ-3 ఎదుట టెంట్ వేసుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుర్రంపేట ఎస్సీ కాలనీకి ఆనుకుని ఓసీ-3 ప్రాజెక్టు వచ్చిందని, తమ భూములు తీసుకుంటామని అధికారులు చెప్పినప్పటికీ ఎలాంటి సర్వే చేపట్టలేదని అన్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ తమ కాలనీని పరిశీలించారని, అప్పుడు బాంబు బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు పగుళ్ళు ఏర్పడి నేలమట్టమయ్యే దశకు చేరుకున్నాయని ఆయనతో మొరపెట్టుకున్నామని తెలిపారు. ఆయన వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సింగరేణి అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి బాంబు బ్లాస్టింగ్స్ వల్ల భారీ శబ్దాలతో నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎవరికి చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఓసీ-3 ఎదుట ధర్నా చేస్తుంటే సింగరేణి అధికారులు జోక్యం చేసుకుని మా భూముల్లోనే ధర్నా చేసుకోవాలని హెచ్చరించినట్టు తెలిపారు. చేసేదేమీ లేక అక్కడి నుంచి తమ భూముల వద్దకు వచ్చి ధర్నా చేస్తున్నట్టు తెలిపారు. ధర్నా వల్ల రెండు రోజులుగా బాంబు బ్లాస్టింగులు నిలిపివేసినట్టు తెలిపారు. సింగరేణి అధికారులు స్పందించి తమ కాలనీని సర్వే చేసి, పునరావాస ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున ధర్నాలు చేస్తామని, పనులను అడ్డగిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో కాలనీవాసులు దూడపాక శంకర్, రత్నం శ్రీను, దూడపాక వేణు, మిడిదొడ్డి శ్రీను, జేరుపోతుల భిక్షపతి, దూడపాక ఉపేందర్, విజయ్ కుమార్, రత్నం సరోజన, దూడపాక శారద, దూడపాక స్వాతి, సావడి ప్రమీల, సామర్ల పద్మ, సామర్ల శారద, తగరం భాస్కర్, శనివారం శ్రీకాంత్, జేరిపోతుల నరేష్, శ్రీను, సంజీవ్, నరేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కాలేజీలో విద్యార్థి మృతి

- బిల్డింగ్‌పై నుంచి కిందికి దిగుతుండగా ప్రమాదం
- మాదాపూర్ పీఎస్ పరిధిలో ఘటన


(ఫైల్)

నవతెలంగాణ మియాపూర్

ఓ విద్యార్థి బిల్డింగ్‌పై నుంచి కిందికి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా మాదాపూర్ పీఎస్ పరిధిలోని నారాయణ బాసర, సరస్వతి క్యాంపస్‌లో జరిగింది. సీఐ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా రైల్వే కోడూరుకు చెందిన శివకుమార్‌రెడ్డి (17) నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ సెంకడ్ ఇయర్ చదువుతున్నాడు. విద్యార్థి శివకుమార్‌రెడ్డి తోటి విద్యార్థులతో కలిసి మంగళవారం అర్ధరాత్రి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఐదవ అంతస్తు రూమ్ నెంబర్ 501 కిటికీలో నుంచి కిందికి దిగే క్రమంలో కాలుజారి కిందపడి చనిపోయాడు. గమనించిన ఇతర విద్యార్థులు వెనుకడుగు వేశారు. ఈ విషయాన్ని నిర్వాహకుల దృష్టికి తీసు కెళ్లారు. అయితే ఐదవ అంతస్తు నుంచి విద్యార్థులు ఎలా దిగే ప్రయత్నం చేశారనే విషయంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడా లేక కాలుజారి కిందపడ్డాడా అనే అంశం ఇంకా తేలాల్సి ఉంది. విద్యార్థి మృతి నేపథ్యంలో కాలేజీ వద్ద ఆందోళనలు జరిగే అవకాశం ఉందని పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్ఐలు, 20 మందికి పైగా కానిస్టేబుళ్ళ తో బందోబస్తు నిర్వహించారు. అయితే విద్యార్థి మరణంపై విద్యార్థి సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నారాయణ కాలేజీలో వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా ఇంటర్మీడియట్ బోర్డు తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నారాయణ కాలేజీ గుర్తింపు రద్దు చేయాలి డిమాండ్ చేశారు.

వినియోగదారులకు జొమాటో షాక్

- డెలివరీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు



బెంగళూరు : ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో తన వినియోగదారులపై మరోమారు భారం పెంచాలని నిర్ణయించింది. బుధవారం నుంచి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.10కి పెంచింది. ఇంతక్రితం ప్రతి ఆర్డర్‌పై రూ.7 వసూలు చేస్తుంది. దీనికి అదనంగా మరో రూ.3 పెంచినట్టు వెల్లడించింది. దేశంలో కొనసాగుతున్న పండుగ సీజన్ సందర్భంగా వినియోగదారులకు తమ సర్వీసుల్ని విజయవంతంగా అందించేందుకు వీలుగా ఈ ఫీజును పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. తొలిసారి ప్లాట్‌ఫామ్ ఫీజును 2023లో ప్రవేశపెట్టింది. అప్పుడు రూ.2గా ఉండగా.. దీన్ని క్రమంగా పెంచుతూ వచ్చింది. ఈ సంస్థ రోజుకు సగటున 20-25 లక్షల ఫుడ్ ఆర్డర్లను డెలివరీ చేస్తోందని అంచనా.

బిగ్ సీలో దీపావళి డబుల్ ధమాకా ఆఫర్లు

నవతెలంగాణ- హైదరాబాద్

ప్రముఖ మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ సీ కొనుగోలుదారులను ఆకర్షించడానికి దీపావళి పండుగ సందర్భంగా డబుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. ఈ సీజన్‌లో నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామని బిగ్ సీ సీఎండీ యం బాలు చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు.



ప్రతీ మొబైల్ కొనుగోలుపై రూ.10,000 వరకు విలువ చేసే మొబైల్ ప్రొటెక్షన్ ఉచితంగా పొందవచ్చన్నారు. రూ12వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్, అదే విధంగా రూ.5,999 విలువ గల ఖచ్చితమైన బహుమతిని కూడా అందిస్తున్నామన్నారు. ఎలాంటి వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండా మొబైల్ కొనుగోలు చేసే సౌలభ్యం కల్పిస్తున్నామన్నారు. వివో, ఒప్పో, ఎంఐ, రియల్‌మీ మొబైల్ కొనుగోళ్లపై లక్కీ డ్రాలో కార్లు, బైకులు, మొబైల్స్ తదితర బహుమతులను గెలుచుకోవచ్చన్నారు. బ్రాండెడ్ పరికరాలపై 51 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. ఏటీఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్, ఎయిర్ కండీషనర్‌లను కొనుగోలు చేయవచ్చన్నారు.

ఉద్యోగులకు డీఏలు ప్రకటించాలి

- ఈ-కుబేర్‌లో పెండింగ్ బిల్లులను చెల్లించాలి
- మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలి : సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఐదు విడతల డీఏలను ప్రకటించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బుధవారం ఆయన లేఖ రాశారు. ఈ-కుబేర్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, టీజీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవులు, లీవ్ సాలరీ, సప్లిమెంటరీ బిలులో చేసిన సాలరీలు వంటి బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది మార్చి నుంచి రిటైర్ అయిన ఉద్యోగుల చెల్లింపులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో వివిధ రకాల బిల్లుల చెల్లింపులకు క్రమపద్ధతి ప్రకారం డిసెంబర్‌లోగా చెల్లించేందుకు తగు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకిస్తున్న వేతన స్కేలులో మినిమం బేసిక్ పేను వర్తింప చేసేందుకు తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రతిఏటా కొంత జీతం పెంచాలంటూ పీఆర్సీ సిఫారసు చేసిందని గుర్తు చేశారు. వారి జీతాన్ని ఏటా 10 శాతం చొప్పున పెంచేందుకు తగు నిర్ణయం చేయాలని పేర్కొన్నారు. ఈ అంశాలపై మంత్రివర్గ సమావేశంలో తగు నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ముదిరాజులను
బీసీ-ఏలో చేర్చేందుకు సానుకూలమే

బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్ స్పష్టం


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముదిరాజులను బీసీ- డీ నుంచి బీసీ-ఏలో చేర్చేందుకు సానుకూలంగా ఉన్నట్టు బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్ వెల్లడించారు. త్వరలోనే ఇందుకు సంబంధించి విధి విధానాలను ఖరారు చేస్తామని తెలిపారు. బుధవారం బీసీ కమిషన్ కార్యాలయంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దెల సంతోష్, సలేంద్ర శివయ్య ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో పలువురు రాష్ట్ర కమిటీ నాయకులు బీసీ కమిషన్ చైర్మెన్, సభ్యులు రంగం బాలలక్ష్మితో భేటీ అయ్యారు. కులగణనకు వచ్చే అధికారులకు సైతం ప్రత్యేకమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. నిర్దిష్టమైన ఆదేశాలను అధికారులకు సూచించి, జవాబుదారీగా వ్యవహరించే విధంగా చూడాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో సైతం ముదిరాజ్ సామాజిక వర్గానికి వృత్తిపరమైన ఇబ్బందులను తొలగించాలని సూచించారు.

మూసీ ప్రక్షాళనపై
కేటీఆర్ అపోహలు సృష్టిస్తున్నారు

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



మాజీ మంత్రి కేటీఆర్ మూసీ ప్రక్షాళనపై ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని భువన గిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి విమర్శించారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి అయోమయం కల్పిస్తున్నారని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన కోసం గతంలో అన్ని పార్టీల నాయకులు పాదయాత్రలు, దీక్షలు చేశాయని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తాము అడగకుండానే మాకు మూసీ ప్రక్షాళన అనే వరం ఇచ్చారని తెలిపారు. కేటీఆర్ పదేండ్లలో ఎందుకు మూసీ ప్రక్షాళన చేయలేదని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన కోసం ఉమ్మడి నల్లగండ జిల్లాలో ఉద్యమం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు బీఆర్ఎస్ ప్రధాన శత్రువులా తయారైందన్నారు. ఒక్క ప్రాజెక్టును కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేదని ఆయన విమర్శించారు.

25న రిలయన్స్ నిప్పోన్ జాబ్ మేళా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో రిలయన్స్ నిప్పోన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఈ నెల 25న ఉదయం 11 గంటలకు జాబ్‌మేళా ఏర్పాటు చేసింది. ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ జాబ్ మేళాలో 30 లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. డిగ్రీ, మాస్టర్స్ పూర్తి చేసి 29 నుంచి 45 సంవత్సరాల వయసు గల మహిళలకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్టు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తెలిపింది. మరిన్ని వివరాలకు ఎంప్లాయిమెంట్ అధికారి జోషిని (8340037123) సంప్రదించాలని కోరారు.

ఈఎస్ఐ మందులు ప్రయివేటుకు మళ్లింపు

ప్రభుత్వ ఫార్మాసిస్టుపై కేసు నమోదు

- రూ.4.87లక్షల మందులు సీజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈఎస్ఐలో నిఘా, పారదర్శకత లోపించడంతో ఉచిత మందులను దారి మళ్లిస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్‌లో చేసిన దాడిలో కార్మికుల ఆరోగ్యం కోసం ఉచితంగా ఇవ్వాల్సిన మందులను ప్రయివేటు మెడికల్ స్టోర్స్‌లో నిల్వ చేసినట్టు గుర్తించారు. కరీంనగర్ జిల్లా ఒస్మాన్ పుర, డోర్ నెంబర్ 4-1-67లో ఉన్న శ్రీ శ్రీనివాస మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌లో ఈఎస్ఐ సప్లై నాట్ ఫర్ సేల్ అనే లేబుల్ కలిగిన రూ.4.87 లక్షల విలువైన ఐదు రకాల ఔషధాలను గుర్తించారు. వీటిలో యాంటీ బయాటిక్స్‌తో పాటు తదితర మందులున్నాయి. దీంతో విచారణ చేపట్టగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్, ఎస్పీఎం కాలనీ ఈఎస్ఐ డిస్పెన్సరీలో ఫార్మాసిస్టు గ్రేడ్-2 దునబోయిన మురళీ రావు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు. ఆయన కరీంనగర్‌లోని శ్రీనివాస మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ మేనేజింగ్ పాట్నర్ గంప కృష్ణకు చట్టవిరుద్ధంగా ఈ మందులు



మళ్లిస్తున్నట్టు డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు.

సికింద్రాబాద్‌లో కాలం చెల్లిన మందులు

సికింద్రాబాద్, వారాసీగూడ, నామాలగుండులోని భార్గవి మెడికల్ స్టోర్స్‌లో కాలం చెల్లిన మందులను నిల్వ ఉంచినట్టు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. విశ్వసనీయ సమా చారం మేరకు చేసిన ఈ దాడుల్లో రూ.60 వేల విలువైన 54 రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 15నుంచి 22 వరకు చేసిన దాడుల్లో రూ.9.15 లక్షల విలువైన నిల్వలను స్వాధీనం చేసుకున్నట్టు డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను
రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి జి ఝాన్సీ సౌజన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వి అనిల్‌చారి, కోశాధికారి దుర్గం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకో వాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. రెగ్యులరైజ్ లేదంటే మినిమం టైంస్కేల్ వర్తింపచేయకపోతే సమ్మె నోటీసు ఇస్తామని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా కోసం రూ.10 లక్షలు, జీవిత బీమా కోసం రూ.10 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు కల్పించాలని కోరారు. విద్యాశాఖ పరిధిలో ఉద్యోగాల భర్తీలో తమకు వెయిటేజీ ఇవ్వాలని సూచించారు.

వర్సిటీల ప్రతిష్టను పెంచండి

- పరిశోధనలపై దృష్టిసారించండి
- కొత్త కోర్సులను ప్రవేశపెట్టడంపై ఆలోచించాలి
- మూడు నెలలకోసారి సమావేశమవుదాం : నూతన వీసీలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



విశ్వవిద్యాలయాల ప్రతిష్టను పెంచే బాధ్యత ఉపకులపతుల (వీసీ)దేనని వర్సిటీల చాన్సలర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో నూతనంగా నియామకమైన వీసీలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, గవర్నర్ కార్యదర్శి బుర్రా వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవానీ శంకర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఎస్‌కే మహమూద్, ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌తోపాటు పలు వర్సిటీల వీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీలకు గవర్నర్ పలు సూచనలు చేశారు. విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలు మెరుగుపర్చాలనీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. పరిశోధనలపై దృష్టిసారించాలని సూచించారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే కొత్త కోర్సులను ప్రవేశపెట్టే విధంగా ఆలోచించాలని చెప్పారు. విశ్వవిద్యాలయాల పనితీరుపై ఇకనుంచి మూడు నెలలకోసారి సమావేశాన్ని నిర్వహించి సమీక్ష జరుపుదామని అన్నారు. విశ్వవిద్యాలయాల ప్రగతి, సాధించిన విజయాలు, రావాల్సిన మార్పులు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చిద్దామని వివరించారు. వర్సిటీలను బలోపేతం చేయాలని సూచించారు. జవాబుదారీతనంతో వ్యవహరించాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల స్థితిగతులు, ప్రస్తుత పరిస్థితి గురించి వీసీలు గవర్నర్ దృష్టికి తెచ్చినట్టు సమాచారం. వర్సిటీల పరిస్థితి అధ్వాన్నంగా మారిందనీ, 50 శాతం కూడా పర్మినెంట్ అధ్యాపకుల్లేరనీ, నియామకాల ప్రక్రియ లేకపోవడంతో అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించినట్టు తెలిసింది. ఇంకోవైపు సరిపడా నిధుల్లేవనీ, వర్సిటీల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాల్సి ఉందని గవర్నర్ దృష్టికి తెచ్చినట్టు సమాచారం. అయితే నిధుల విషయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తాను తీసుకెళ్తానని వీసీలకు గవర్నర్ హామీ ఇచ్చినట్టు తెలిసింది.

క్రెచ్ సెంటర్లను ఆపండి

విధివిధానాలు విడుదల చేయాలి

- నూతన జాతీయ విద్యావిధానాన్ని ఉపసంహరించుకోవాలి: మంత్రి డాక్టర్ సీతక్కకు సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


(ఫైల్)

ములుగు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్రెచ్ సెంటర్ల ప్రారంభాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సునీత, పి.జయలక్ష్మి, కోశాధికారి పి.మంగ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు వారు హైదరాబాద్‌లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)కు వినతిపత్రాన్ని అందజేశారు. క్రెచ్‌సెంటర్ల విధివిధానాలను విడుదల చేయాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడో తరగతి వరకు విద్య, నూతన జాతీయ విద్యావిధానం అమలును ఉపసంహరించుకోవాలని విన్నవించారు. ఐసీడీఎస్‌ను బలోపేతం చేయాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ఉద్యోగ భద్రత కలిపించాలని విజ్ఞప్తి చేశారు.

23 మంది కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ

ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 23 మంది కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం (జీవోనెంబర్ 35) ఉత్తర్వులను విడుదల చేశారు. 2016, ఫిబ్రవరి 26న జారీ చేసిన జీవోనెంబర్ 16 ప్రకారం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కొందరు కాంట్రాక్టు అధ్యాపకులు గతంలో క్రమబద్ధీకరణ కాలేదని తెలిపారు. వారు మంజూరైన పోస్టుల్లోనే పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వారి సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు అన్ని అర్హతలూ ఉన్నాయని గుర్తించామని తెలిపారు. గతంలో వారికి క్రమబద్ధీకరణకు అవసరమైన ధ్రువపత్రాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. ఇప్పుడు వారికి అన్ని పత్రాలూ ఉన్నాయనీ, రెగ్యులరైజ్ చేసేందుకు అర్హులని గుర్తించామని తెలిపారు. ఆయా పోస్టులకు సంబంధించి వారి కంటే సీనియర్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. అందుకే వారి సర్వీసులను క్రమబద్ధీకరిస్తున్నామని వివరించారు. 23మంది కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరణ చేయడం పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్‌ఏ-475) అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ హర్షం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొంత మంది అధికారుల సమాచార లోపం, ఇతర కారణాల వల్ల ప్రభుత్వ జూని యర్, డిగ్రీ కాలేజీల్లో క్రమబద్ధీకరణ జరగని కాంట్రాక్టు అధ్యాపకులున్నారని పేర్కొన్నారు. వారి సర్వీసులను కూడా క్రమబద్ధీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

అటవీశాఖ సిబ్బంది సేవలను గుర్తించండి

- ప్రెసిడెన్షిల్ గ్యాలంట్రీ, ఇతర అవార్డులివ్వండి : కేంద్రమంత్రి భూపేంద్రయాదవ్‌కు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశవ్యాప్తంగా అటవీ సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ప్రతిఏటా ప్రెసిడెన్షియల్ గ్యాలంట్రీ అవార్డులతో, ఇతర అవార్డులను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. బుధవారం ఈ మేరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్‌కు ఆమె లేఖ రాశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట కూడా అవార్డుల అంశాన్ని ప్రతిపాదించారు. 'ఆలిండియా రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్స్ ఫెడరేషన్' విన్నపాన్ని తెలుపుతూ అటవీ అధికారులకు ఈ అవార్డును అందించాల్సిన అవసరాన్ని లేఖలో వివరించారు. అవార్డుల అందజేత ద్వారా వారిలో నైతిక సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ఇతర యూనిఫామ్ సర్వీసు ఉద్యోగులతో సమానంగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పోలీసులకు రాష్ట్రస్థాయిలో "పోలీస్ సేవా పతకాలు" అందిస్తున్నట్టుగానే "అటవీ సేవా పతకాలు" అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించారు.

అటవీ, వన్యప్రాణులు సంరక్షణలో ఉత్తమ సేవలందించే వారికి ఇంతకు పూర్వం అందించిన "వన సంరక్షణ సేవా పతకాలు" తిరిగి పునరుద్ధరించాలని కోరారు. వీటితో పాటు అడవులు సంరక్షణ, అభివృద్ధి కోసం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు "చీఫ్ మినిస్టర్ అవార్డు" ను అందజేయాలని విన్నవించారు. అటవీ అధికారులకు గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు ప్రతి ఏటా జనవరి ఒకటి వంటి ప్రత్యేక రోజుల్లో అవార్డులిచ్చేలా కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

విద్యావ్యవస్థలో సంస్కరణలు తేవాలి

- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి : ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థలో సంస్కరణలు తేవాలనీ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్‌చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తంను బుధవారం హైదరాబాద్‌లో ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. గత పదేండ్ల కాలంలో ఉన్నత విద్యావ్యవస్థ పేద, అణగారిన విద్యార్థులకు దూరమైందని మంద కృష్ణ మాదిగ తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలు, అరకొర వసతుల మధ్య విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక స్పృహ, ఉత్తమమైన పరిపాలన అనుభవం కలిగిన బాలకిష్టారెడ్డి, పురుషోత్తం ఉన్నత విద్యామండలికి చైర్మెన్, వైస్ చైర్మెన్‌గా నియమితులు కావడం అభినందనీయమని తెలిపారు. ప్రత్యేకంగా చొరవ తీసుకుని విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి నూతన సంస్కరణలను తేవాలని సూచించారు. పేద, అణగారిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, నాయకులు టీవీ నరసింహ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, అనిల్, కోటి తదితరులు పాల్గొన్నారు.

మలేషియాలో పామాయిల్ సాగుపై
పరిశీలన

- మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పామాయిల్ విస్తరణవకాశాలు, ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్వహణ, సాగులో అనుసరిస్తున్న సాంకేతిక విధానాలు, ఆయిల్ పామ్ ఉత్పాదకాలు తదితరాంశాలను పరిశీలించేందుకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్, ఉద్యానశాఖ ఎండీ ఆయిల్‌ఫెడ్ యాస్మిన్ బాషా బందం మలేషియా పర్యటనలో పర్యటిస్తున్నారు. మలేషియా ప్లాంటేషన్, కమోడిటీస్ మంత్రి జోహరి అబ్దుల్ ఘనీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు కోసం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రస్తుత పరిస్థితి, రానున్న రోజుల్లో ఆయిల్ పామ్ పరిశ్రమ అభివృద్ధికి గల అవకాశాలు వివరించారు. మలేషియా పామ్ ఆయిల్ బోర్డును సందర్శించి, పామ్ ఆయిల్ రంగంలో వాళ్ళ అనుభవాలను ఎంపీవోబీ చైర్మెన్ డా. అహ్మద్ పర్వేజ్ గులామ్ ఖాదీర్ పంచుకున్నారు. ఆయిల్ పామ్ సాగులో ఒక నూతన ఒరవడిని సృష్టించిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే ప్రాంతాలలో పంట విస్తరణకు కావాల్సిన సాంకేతిక సహాయం అందిస్తుందని తెలియజేశారు.

ఏఈవోలను సస్పెండ్ చేయడం సరైందికాదు

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

డిజిటల్ సర్వేకు ఒప్పుకోలేదన్న కారణంతో 163 మంది ఏఈవోలను సస్పెండ్ చేయడాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మహారాష్ట్ర, ఒడిశా, కర్నాటక రాష్ట్రాల్లో ప్రయివేటు కంపెనీలు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ద్వారా డిజిటల్ సర్వే చేయిస్తుంటే, తెలంగాణలో ఏఈవోలపై అదనపు భారాన్ని మోపుతూ వేధింపులకు గురిచేయడం దుర్మార్గమని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సస్పెండ్ చేసిన 163 ఏఈవోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిజిటల్ సర్వే ఏఈవోలకు భారం కాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అది గోడ కాదు.. బ్యూటిఫికేషన్

కూల్చేసిన వారిపై కఠిన చర్యలు : ఈరవత్రి అనిల్, ప్రీతమ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సచివాలయం సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ గోడ కడుతున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ప్రచారం చేసిందని వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు ఈరవత్రి అనిల్‌కుమార్, ప్రీతమ్, మెట్టు సాయికుమార్, పార్టీ నాయకులు సామ రామ్మోహన్‌రెడ్డి, రవళిరెడ్డి, డాక్టర్ లింగం యాదవ్, అనిత విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. అక్కడ గోడ కట్టడం లేదనీ, చుట్టూ బ్యూటిఫికేషన్ చేస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని తెలుసు కోకుండా మాజీ మంత్రి కేటీఆర్ కొంతమందిని రెచ్చగొట్టి పంపించారని విమర్శించారు. పార్లమెంట్ బిల్డింగ్‌లాగా అంబేద్కర్ విగ్రహం ముందు బ్యూటిఫికేషన్ తయారు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఎంగిలి మెతుకులకు ఆశపడి క్రిశాంక్ ఏది పడితే అది మాట్లాడుతున్నారని ప్రీతం విమర్శించారు. ఆయన కాల్‌లిస్టు బయటకు తీస్తామన్నారు. అనంతరం వారు మాజీ మంత్రి కేటీఆర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ ఏడీజీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు.

జీవో 46 బాధితుల సమస్యలను సీఎస్ దృష్టికి తీసుకెళతా

ముఖాముఖిలో మంత్రి శ్రీధర్‌బాబు హామీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో జీవో 46 బాధితుల సమస్యను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళతామని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ జీవో సాధ్యాసాధ్యాలపై బాధితులు చెప్పుకోవాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో బాధితుల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. తమ సమస్యలను విన్నవించుకునేందుకు భారీగా ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా వికలాంగులు, వీఆర్ఏ, డీఎస్సీ అభ్యర్థులు తదితర సంఘాల ప్రతినిధుల సమస్యలను తమ దృష్టికి తెచ్చారని తెలిపారు.

దళిత క్రైస్తవుల కులమేదో తేల్చాలి

కులగణన సర్వేలో దళిత క్రైస్తవుల కులమేదో తేల్చాలంటూ ఏజేసీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగాళ్ల పోచయ్య ఇశ్రాయేల్, కో కన్వీనర్స్ ఎంపీ జాన్సన్, కె డానియల్, ఆంధ్రూ జేవీయర్, నాయకులు బిషప్ ఎం సామ్యూల్ తదితరులు ముఖాముఖిలో మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఇది 80 లక్షల మంది సమస్య అని పేర్కొన్నారు.

గంగారెడ్డి హత్య దురదృష్టకరం

ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన గంగారెడ్డి హత్య దురదృష్టకరమని మంత్రి శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ హత్యను తీవ్రంగా ఖండించారు. జీవన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన సీనియర్ కాంగ్రెస్ నేత కావడంతో ఆయన బాధలో ఉన్నారని తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఆ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆ కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. డీజీకి, జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. పార్టీపరంగా సమన్వయం చేయాలని పీసీసీ అధ్యక్షులు తనకు చెప్పారని వివరించారు. ఈ విషయంపై జీవన్‌రెడ్డితో తాను మాట్లాడినట్టు తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరామన్నారు. ఆ హత్య వెనుక ఎవ్వరు ఉన్న వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు.



9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

గురువారం | అక్టోబర్ 24, 2024 | www.navatelangana.com

ఆరోగ్య బీమాపై అవగాహన పెంచుకోవాలి

● భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వి.ఎస్ ప్రసాద్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆరోగ్య బీమాపై అవగాహన పెంచుకోవాలని భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ అసోసియేషన్ అధ్యక్షులు టీవీఎస్ ప్రసాద్ సూచించారు. బుధవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆరోగ్య బీమాపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా టీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య బీమాతోపాటు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య బీమాకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ శ్రీనివాసరావు, రామడుగు లక్ష్మణావు, కేఎం దస్తూరు, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సుధాకర్, కార్యదర్శి కృష్ణమూర్తి, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలకు స్వేచ్ఛ కరువైంది'



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర రాష్ట్రాల ప్రజలకు స్వేచ్ఛ కరువైందని అధికార దాహంతో ఎవరి ఎజెండా వాళ్ళు అనుసరిస్తున్నారని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ వ్యవస్థాపక అధ్యక్షులు పురుషోత్తం అన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజలకు స్వేచ్ఛ కరువైందని అధికార దాహంతో ఎవరి ఎజెండా వాళ్లే అనుసరిస్తూ ఒకరి మీద ఒకరు విమర్శించుకుంటూ ప్రజల ఓట్లతో గెలిచే ప్రజలనే పక్కదారి పట్టిస్తున్నారన్నారు.బీసీ కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీలో ఉండాలన్నారు. బహు జనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం దిశగా పోరాడుతున్న ఏకైక పార్టీ సోషలిస్టు పార్టీ అని అన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో గత ప్రభుత్వం సహాయం లోనే తెరపైకి వచ్చిందని అందరికీ తెలిసిన విషయమే.. మూసీ సుందరీకరణలో ఇండ్లు కోల్పోతున్న పేద ప్రజలందరికీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయాలి తప్ప ప్రజలను రెచ్చగొట్టకూడదని సూచించారు. నవ సమాజ నిర్మాణ స్థాపన కోసం యువతి,యువకులు భాగ్యసములు కావాలని పిలుపునిచ్చారు.

మంత్రి కొండా సురేఖకు చిత్రపటం అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న వెంటనే సెకండ్ గ్రేట్ ప్రమోషన్స్ 11, ప్రమోషన్ 33 మంది జూనియర్ అసిస్టెంట్స్‌కి ప్రమోషన్స్ ఇస్తూ గత ఎన్నో సంవత్సరాలుగా ఇవ్వని ప్రమోషన్స్ ఇస్తూ వారందరి కుటుంబాల్లో వెలుగు నింపారు. అర్చక ఉద్యోగుల ప్రతి సమస్యలను పరిష్కరిస్తున్నారని అర్చక ఉద్యోగులు హర్షిస్తున్నారు. అర్చక ఉద్యోగుల కొరకు వెల్ఫేర్ పథకాలు ప్రవేశపెట్టనున్నారు. చరిత్రలో గతంలో ఎవరు చేయని పథకాలు ప్రవేశపెడతారని కాంక్షిస్తూ ఉన్నామని అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచారి అన్నారు. అర్చక సంఘం కన్వీనర్ రవీంద్రా చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ మంత్రి సురేఖను కలిసి చిత్రపటాన్ని అందజేశారు.

బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

● పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

బీసీలకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం బీసీ కులగణనకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవోని 18 జారీ చేయడంపై హర్ష వ్యక్తం చేస్తూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరీ కృష్ణగౌడ్, లేబర్ బోర్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణం, శ్రీనివాస్‌గౌడ్, చందు పటేల్, తోలుపునూరీ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

● గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

వరద నీటి సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకుంటామని గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని అరుంధతి నగర్‌లో వర్షాల వల్ల ఏర్పడే వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టేందుకు జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ వారి సిబ్బందితో కలిసి కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అరుంధతి నగర్ బస్తీలో పర్యటించారు. అనంతరం మాట్లాడుతూవరద ముంపు తో బస్తీ వాసులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వరద నీటి వల్ల ప్రజల జీవనం దుర్భరంగా మారిందని వాపోయారు. శాశ్వత పరిష్కార మార్గం ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళిక సిద్ధం చేశామని త్వరలో పనులు ప్రారంభిస్తామని జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్పొరేటర్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గీత, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, బీజేపీ నేతలు ఎం.ఉమేష్, ఆనంద్ రావు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్ సర్కిల్-14లో వ్యర్థాల తొలగింపు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పరిశుభ్రత హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా వారసత్వ వ్యర్థాలను తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ బీజేపీ ఫ్లోర్ లీడర్ జి.శంకర్ యాదవ్ వాహనాన్ని ప్రారంభించి బేగంబజార్ డివిజన్‌లో 21 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్ -14 ఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీపీపీ హెచ్ఎండీఏ కార్మికులకు తగ్గించిన

వేతనాలు పెంచకుంటే సమ్మెలోకి..

● అధ్యక్షులు జెకుమార్ స్వామి
● నగరంలోని బీపీపీ పార్కుల వద్ద కార్మికుల ఆందోళనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పరిధిలోని హౌస్ కీపింగ్ కార్మికులకు తగ్గించిన వేతనాలు తక్షణమే పెంచకుంటే సమ్మెలోకి వెళ్తామని బీపీపీ(హెచ్ఎండీఏ) కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ప్రభుత్వాన్ని హెచ్చరించిం ది. ఈ మేరకు బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని బీపీపీ హెచ్ఎండీఏకు చెందిన వివిధ పార్కుల వద్ద కార్మికులు ఆందోళనలు నిర్వహిం చారు. ఈ ఆందోళన కార్యక్రమాలకు బీపీపీ(హెచ్ఎండీఏ) కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు జె.కుమార్ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు 2023 ఫిబ్రవరి నుంచి వేతనాలను తగ్గించి ఇస్తున్నారని, అంతకు ముందు సంవత్సరం జీవో 60 ప్రకారం రూ.15,600 వేతనం ఇచ్చారన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం గడిచిన ఏడాదిన్నర కాలంగా కార్మికులకు రూ.9,700 మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని, దాదాపు రూ.4వేల వేతనం తగ్గించడం అన్యాయమన్నారు. ఏడాదిన్నర కాలంగా అధికారుల చుట్టూ తిరిగి వినతి పత్రాలు అందించామని, ఆ వినతిపత్రాలన్నీ బుట్ట దాఖలు అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ కార్మికుల సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 23 నుంచి వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడుతున్నామని, ఇప్పటికే ఇచ్చిన సమ్మె నోటీసు ప్రకారం.. 14 రోజుల తర్వాత సమ్మెలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని జె. కుమార్ స్వామి హెచ్చరించారు. ఇకనైన ప్రభుత్వం స్పందించి వెంటనే జీవో నెంబర్ 60 ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు 15,600 వేతనాలివ్వాలనీ, 2023 ఫిబ్రవరి నుంచి తగ్గించిన వేతనాన్ని ఎరియర్స్ రూపంలో ఇవ్వాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులతో పాటు వేతనంతో కూడిన పండగ సెలవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీపీపీ(హెచ్ఎండీఏ) కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సుమిత్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, నాయకులు ఎం. లక్ష్మిదేవీ, ఎస్.సావిత్రి, ఎన్. పరశురాములు తదితరులు పాల్గొన్నారు.







గోషామహల్‌లో కుంగిన నాలా రోడ్డు



● పరిశీలించిన టీడీపీ నాయకులు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్‌లో నాలా కుంగింది. సమా చారం అందుకున్న పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు కుంగిన నాలాను పరిశీలించారు. ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. గోషామహల్ నాలా రోడ్డు అర్ధరాత్రి కుంగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దారుస్సలాం రోడ్డు నుంచి చాక్నా వాడి వెళ్లే రోడ్డు మార్గంలో ప్లైవుడ్ దుకాణాల ఎదుట సీవరేజ్ నాలా ఆకస్మాత్తుగా భూమిలోకి కూలిపోయింది. ఈ సంఘటన తెలుసుకున్న టీడీపీ మాజీ కార్పొరేటర్ రామ్ నారాయణ యాదవ్, రాష్ట్ర నాయకులు కేడి దినేష్, సోమశేఖర్ కుర్మా లడ్డు శివరాజ్ తదితరులు సందర్శించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని సూచించారు. జీహెచ్ఎంసీ జలమండలి అధికారులు వెంటనే నాలా పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

26న జాబ్‌మేళా

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా ఉపాధి, శిక్షణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్‌లో వంద నియమాలకుగాను ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువత హాజరుకావాలని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ఎ.వందన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టెన్త్, ఐటీఐ, డిగ్రీ మొదలగు విద్యార్హతలు గల అభ్యర్థులు శనివారం ఉదయం 10గంటలకు మల్లేపల్లిలోని జిల్లా ఉపాధి కార్యాలయం నందు జరిగే జాబ్‌మేళాకు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8328428933కు సంప్రదించాలని సూచించారు.

అగ్నిమాపక నిబంధనలు పాటించాలి

● గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా దుకాణదారులు అగ్నిమాపక శాఖ జారీ చేసిన నిబంధనలను పాటించాలని గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ ఎన్.ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం గౌలిగూడలోని అగ్నిమాపక కేంద్రంలోని ఆయన చాంబర్ మాట్లాడుతూ బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు జీహెచ్ఎంసీ, స్థానిక పోలీస్ స్టేషన్, అగ్నిమాపక కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. టపాకాయ (బాణా సంచా) దుకాణ నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దుకాణాన్ని రేకుల షెడ్ నిర్మించుకోవాలన్నారు. టపాకాయలు ఏర్పాటు చేసే దుకాణా దారులు నిషేధిత బేరియం టపాకాయలను అమ్మవద్దని కోరారు. దుకాణంలో లూజ్ వైరింగ్ ఉండరాదన్నారు. దుకాణానికి దుకాణానికి 50 మీటర్ల దూరం ఉండాలని సూచించారు. దుకాణాల వద్ద రెండు డ్రమ్ముల్లో నీరు, రెండు బకెట్లు ఉంచుకోవాలన్నారు. దుకాణాల ముందు టపాకాయలు పేల్చవద్దని సూచించారు. అగ్నిమాపక నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. అత్యవసర సమయంలో అగ్నిమాపక కేంద్రం నెంబర్ 101కు కాల్ చేయాలని కోరారు.

బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు



నవతెలంగాణ-అంబర్‌పేట

పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ జనగణనలో కులగణన చేపట్టాలన్నారు. వేలాది మంది బీసీలు పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నేతలు నందగోపాల్, ఉదయ్ నేత, నాల వెంకటేష్, వేముల రామకృష్ణ, రఘుపతి, మోదీ రాందేవ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ ప్రెసిడెంట్ వల్లభనేని ప్రసాద్

నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ.4016 నుంచి రూ.6 వేలకు పెంచాలని ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ ప్రెసిడెంట్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా వికలాం గులు ఉన్నా రని వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 ఆర్‌పీడబ్ల్యుడి ప్రకారం వికలాంగులకు సకలాంగుల సమాన స్థాయికి కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. చేయూత పథకం వికలాంగుల పెన్షన్ రూ. 4016 నుంచి రూ. 6000 వరకు పెంచి వెంటనే పంపిణీ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రమంతట ఆర్‌టీసీలో ఉచిత ప్రయాణంకు వసతి కల్పించాల న్నారు. వికలాంగులకు కేటాయించిన ఉద్యోగాలు క్యాలెండర్ పద్ధతిలో భర్తీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 ను పటిష్టంగా అమలు చేయాలని వికలాంగులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 5శాతం కేటాయించాలన్నారు. వచ్చేనెల 15వ తేదీ వరకు సమస్యలు పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

పీడీఎస్‌యు అర్ధ శతాబ్ద సభను జయప్రదం చేయాలి

● పీడీఎస్‌యూ సంస్థల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల పిలుపు

నవతెలంగాణ-ముషీరాబాద్

నేడు ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పీడీఎస్‌యు అర్ధ శతాబ్ద ఉత్సవ సభను జయప్రదం చేయాలని రెండు పీడీఎస్‌యు సంస్థల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.మహేష్, బోనగిరి మధు, ఎస్వీ శ్రీకాంత్, పొడపంగి నాగరాజ్‌లు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటీ కరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది. ఉస్మాని యా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి, జెసిఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి లాంటి అమరవీరుల నెత్తుటి తర్పణతో పీడీఎస్‌యు ఏర్పడిందన్నారు. పీడీఎస్‌యు చేసిన పోరాటాలతో అనేక మైన హక్కులు విద్యార్థులు సాధించుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల ద్వారా నేడు విద్య పేదవారికి మరింత దూరం అవుతుందని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. 50 ఏండ్ల పీడీఎస్‌యు స్ఫూర్తిని విద్యార్థులకు అందించడం కోసం తద్వారా భవిష్యత్తులో మరింతగా సమరశీల పోరాటాలు నిర్వహించడం కోసం అర్ధ శతాబ్దోత్సవ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ప్రధాన వక్తగా గౌహర్ రజా సైంటిస్ట్, కవి ఢిల్లీ నుండి వస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ, ప్రముఖ రచయిత్రి కాత్యాయని, పీడీఎస్‌యు పూర్వ అధ్యక్షులు బీ.ప్రదీప్, ఎస్.వెంకటేశ్వర రావు, పి. ప్రసాద్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ కాసీం, కొండా నాగేశ్వర్, సమస్త పూర్వ పీడీఎస్‌యు నాయకులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభను అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రవాణా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● మంత్రి శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ కె.ఇలంబర్తిలకు వినతి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రవాణా రంగ కార్మికులకు మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయాలని ఐఎన్‌టీయుసీ తెలంగాణ రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రవాణా శాఖ కమిషనర్ కె.ఇలంబర్తి లకు యూనియన్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోధ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రవాణా రంగా కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు, రవాణా కార్మికులకు ప్రతి ఏడాది రూ.12 వేలు ఇస్తామని మ్యానిఫెస్టో కమిటి చైర్మెన్, ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. స్పందించిన మంత్రి, రవాణా శాఖ కమిషనర్ కు కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి, కమిషనర్లను కలిసిన వారిలో యూనియన్ నాయకులు శ్రీరామకృష్ణారెడ్డి, నాగరాజు, ఎం.అంబదాస్, జక్క నాగ మల్లయ్య, మద్దికుండ జానయ్య, నంద కిషోర్, ముక్తార్, రాజశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గం

● నవంబర్ 5న 'చలో హైదరాబాద్' పేరుతో మహా ధర్నా
● రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గమని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు మండిపడ్డారు. గత 11 సంవత్సరాలుగా ఆటో మీటర్ చార్జీలు పెరగక, ఇంధన, నిత్యావసర వస్తువుల ధరల 100 శాతం పెరుగుదలతో ఆటో డ్రైవర్ల బతుకులు గడవక దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్ నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు బి.వెంకటేశం, ఎండి.ఒమర్ ఖాన్, సిహెచ్.జంగయ్య (ఏఐటీయూసీ), వి.మారయ్య (బీఆర్‌టీయు), వి.ప్రవీణ్ (టీయుసీఐ), పి.శ్రీకాంత్ (సీఐటీయు), సత్తిరెడ్డి (టీపీడీఎస్), జి.శ్రీనివాస్ (జీయుటీఎస్), ఎంఎ.సలీమ్ (యు. టీ.ఏ.డీ.డబ్ల్యూ.ఏ), రఫాత్ బేగ్ (ఆటో ఓనర్స్ అసోసియేషన్) మాట్లాడారు. నవంబర్ 5న జరిగే ఆటో జేఏసీ 'ఛలో హైదరాబాద్' మహా ధర్నా గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. అనంతరం బి.వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్నా ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకుండా అన్యాయానికి గురి చేసిందని, నేడు ఆటో డ్రైవర్ల భవిష్యత్తు అంధకారంలో పడిపోయిందన్నారు. ఆటో మీటర్ చార్జీలు పెంచాలని, మహాలక్ష్మి పథకంతో జీవనోపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం, ఆటో, రవాణా రంగా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు వంటివి నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది ఆటో డ్రైవర్లతో 2024 నవంబర్ 5న 'ఛలో హైదరాబాద్' పేరుతో మహా ధర్నాను హైదరాబాద్, ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్నామని, ఈ మహా ధర్నా తరువాత వారం రోజుల్లో ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాట కార్యక్రమాలను ఉధృతం చేస్తామని బి.వెంకటేశం హెచ్చరించారు.

టీఎస్ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

● బాండ్ డబ్బులు చెల్లించినందుకు సీఎం, మంత్రికి కృతజ్ఞతలు : హనుమంతు ముదిరాజ్
● టీజేఎంయూ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ముషీరాబాద్

టీఎస్ ఆర్‌టీసీని వెంటనే ప్రభుత్వంలోకి విలీనం చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డీవీకే రావు, ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో రాష్ట్ర అధ్యక్షులుగా డీవీకేరావు, ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాములయ్య, అడిషనల్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ నాథ్, వైస్ ప్రెసిడెంట్ గోలి రవీందర్ జల్దా వెంకటేశ్వర్లు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనయ్య, జాయింట్ సెక్రె టరీగా పీకే మూర్తి, కళ్యాణి, కోశాధికారిగా పిఎస్ ఎస్ రావు, సలహాదారులుగా సాయిలు, సురేందర్, అసిస్టెంట్ సెక్రటరీలు నరేందర్, నజీరుద్దీన్, హనుమంతరావు, తిలక్ ,ఆర్గనైజ్ సెక్రెటరీగా జీవన్ రావు, సుధాకర్, లాల్ నాయక్ ,భాస్క ర్, అరుణ, ఆర్ఎన్‌రావు, నరేందర్, టిఎన్‌రెడ్డి, ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా టీఎస్ ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేలా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృషి చేస్తామన్నారు. 20, 21 వేతన సవరణ అయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సీసీఎస్, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరలో చలో బస్ భవన్ కార్యక్రమం నిర్వహి స్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు మనకు జరుగుతున్న అన్యాయంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
10
గురువారం | అక్టోబర్ 24, 2024 | www.navatelangana.com

త్వరలోనే నాచారంలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు..



నవతెలంగాణ-కాప్రా

నాచారం స్నేహపురి కాలనీ పార్కు, వీఎస్‌టీ కాలనీ పార్కు, రాఘవేంద్ర నగర్ లోని రైతు బజార్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను బుధవారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కోరారు. అలాగే పిల్లల ఆట వస్తువులు కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. అందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తామని హామీనిచ్చారు.

గ్రూప్-1 పరీక్ష నిర్వహణ పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

కీసర మండలంలోని చీర్యాలలో గల గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజీలో జరుగుతున్న గ్రూప్-1 పరీక్ష నిర్వహణను బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తనిఖీ చేశారు. పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందా..? సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా..? అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గదుల్లో తిరిగి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. కలెక్టర్ వెంట కాలేజీ ప్రిన్సిపాల్ సూసర్ల ఉదయకుమార్, ఎగ్జామ్స్ కంట్రోలర్ దేవయ్య, కీసర తహశీల్దార్ అశోక్‌కుమార్, పోలీసు అధికారులు, తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటు, స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వద్దు

- సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు బంగారు నర్సింగరావు
- ఎంఈఓ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మధ్యాహ్న భోజన పథకాన్ని పయివేటు, స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వకూడదని, మధ్యాహ్న భోజన పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ.. బుధవారం సీఐటీయూ మేడ్చల్ మల్లికార్జున జిల్లా కమిటీ సభ్యులు, మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు ఆధ్వర్యంలో.. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కార్మికులు మల్కాజిగిరి ఎంఈఓ కార్యాలయంలో అధికారులు రమేష్, కిరణ్‌లకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ మల్కాజిగిరి బాలికల హైస్కూల్ నందు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటు స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని, ఆ ఆలోచనను హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంటనే ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం భోజన పథకానికి ప్రభుత్వం నాసిరకం సరుకులు, నాణ్యత లేని, ఆహార వస్తువులు సరఫరా చేస్తున్నదని, ఈ విషయమై అనేకసార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి. కానీ కుంటి సాకుల పేరుతో పథకాన్ని నిర్వీర్యం చేసి కార్మికులను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల ఉపాధి దెబ్బ తీయాలని చూస్తున్న ప్రభుత్వ చర్యల్ని సీఐటీయూగా ఖండిస్తున్నామన్నారు. అలాంటి నిర్ణయం చేస్తే కనుక మధ్యాహ్న భోజన కార్మికులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు సువర్ణ, శంకర్ బాయ్, భాగ్య, షహీన్ బేగం, రత్న, మంగ, అరుణ, సుశీల, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణలో లోపం, సేకరణలో నిర్లక్ష్యం

- దేవేంద్ర నగర్‌లో చెత్త కుప్పలు
- అధికారులకు విన్నవించినా పట్టించుకోరా?



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించకూడదంటూ ఒకవైపు సర్కిల్ కమిషనర్ చెబుతున్నా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో, దేవేంద్రనగర్ కాలనీలో జెర్సీ వద్ద, ఖాళీ ప్రదేశాలలో, చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. విపరీతంగా ఉన్న చెత్త కుప్పలను తీసుకువెళ్లే సిబ్బంది రాకపోవడంతో దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చుట్టుపక్క కాలనీలలో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెత్తాచెదారం లేకుండా చెయ్యాలి అని కాలనీవాసులు వాపోతున్నారు.

అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు..

దేవేంద్ర నగర్ కాలనీకి, పక్కనే చెత్తాచెదారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెత్తను తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోవడంలేదు. అక్కడి చెత్తను పశువులు తిని అనారోగ్యానికి గురవుతున్నాయి.వెంటనే చెత్తను తొలగించే చర్యలు తీసుకోవాలి.

-సీపీఐ(ఎం) ఉప్పల్ డివిజన్ శాఖ కార్యదర్శి భీష్మాచారి

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సీఐటీయూ మల్కాజిగిరి మండల నాయకులు, కార్మికులు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

అక్టోబర్ 25న సీడీఎంఏ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ బుధవారం ఆయన ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ మల్కాజిగిరి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ జీ. రాజును కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, చనిపోయిన కార్మిక కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని, మున్సిపల్ వర్కర్స్‌కు రైన్ కోట్, స్వెటర్స్, సబ్బులు, కొబ్బరి నూనె, బట్టలు, తదితర సామాగ్రి పూర్తిస్థాయిలో అందజేయాలన్నారు. రాత్రివేళ డ్యూటీ చేసే కార్మికులకు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలని, పని ప్రదేశంలో రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని, రక్షణ చర్యలు చేపట్టాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించి, 8 గంటల పనిని అమలు చేయాలన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు ఖాళీగా ఉన్న వర్కర్స్ స్థానాన్ని భర్తీ చేసి, స్కిల్ మెరిట్ ఉన్న కార్మికులకు జవాన్లుగా, కంప్యూటర్ ఆపరేటర్‌గా, డ్రైవర్‌గా ప్రమోషన్స్ కల్పించాలని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జే వెంకన్న, బి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికైన పి.మంగా



నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ లో జరిగిన సంగతి తెలిసింతే. ఈ సభలలో మౌలాలి డివిజన్ పరిధిలోని పిల్లి నరసింగరావు నగర్ కాలనీకి చెందిన పి మంగ నూతనంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల శాఖ బాధ్యతల్లోనూ, ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యురాలుగా, మల్కాజిగిరి మండల కార్యదర్శిగా బాధ్యతలలో ఉన్న తనకు తన పనిని గుర్తించి, తన పై నమ్మకంతో, రాష్ట్ర కమిటీలోకి తీసుకున్న నాయకత్వానికి, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో మహిళా సంఘం బలోపేతానికి కృషి చేస్తానే, మహిళల సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై కొట్లాడి, మహిళా సమస్యలను, స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకు బాసటగా ఎమ్మెల్యే



- స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేత

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ సాయి వెంకట్ ఎంక్లేవ్‌కు చెందిన బాణాల నవీన్ కుమార్ కుమారుడు నిఖిల్ చారి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. అయితే ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్‌కు అయ్యే ఫీజు రూ. 29,000 చెక్కును వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కనక రాజు, సార అనిల్, కాలనీ వాసులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం



నవతెలంగాణ-శామీర్ పేట

మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అలియాబాద్ విద్యుత్ ఏఈ వెంకట నారాయణ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని లక్ష్మాపూర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లక్ష్మాపూర్ గ్రామంలోని గృహాలకు, వ్యవసాయ పొలాలకు అలాగే లక్ష్మాపూర్ తండాకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా గ్రామ ముదిరాజ్ సంఘం యూత్ ఉపాధ్యక్షుడు, జర్నలిస్ట్ గోపనబోయిన పరమేష్ రూ.10116ల విరాళంను బుధవారం ఆలయ కమిటీ చైర్మెన్ జీ.వెంకటరమణరెడ్డి, మాజీ వార్డు సభ్యులు శేషి కుమార్ యాదవ్‌లకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు. సాయిబాబా ఆలయ నిర్మాణానికి గ్రామంలోని ప్రముఖులు విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో అన్ని ఆలయాలు త్వరలో నిర్మాణం పూర్తి చేసుకొని గ్రామస్తులకు అందుబాటులోకి రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు మార్కాంటీ నాగరాజు,ఉపాధ్యక్షుడు నీరుడి శ్రీరామ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ అభివృద్ధికి సహకరిస్తా



- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ- జవహర్ నగర్

జవహర్ నగర్ అభివృద్ధికి సహకరిస్తామనికాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 20 వ డివిజన్ భాగ్యనగర్ కాలనీ, జై శ్రీరామ్ నగర్, దేవేందర్ నగర్ కాలనీలలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.25 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ పనులను జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ కుతాడి సాయికుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ స్థానిక అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, బింగి సతీష్ గౌడ్, బస్తీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

మోమిన్ బాషాకు సన్మానం



నవతెలంగాణ-నేరేడ్ మెట్

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా తెలంగాణ ప్రెసిడెంట్ గా నియమితులైన మోమిన్ బాషాను బుధవారం హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోమిన్ బాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పిన ఫౌండర్, చైర్మెన్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ నారాయణరెడ్డి, సభ్యులు ఆశ, జాహ్నవి భాగరాణి ,దుర్గ, కోటేశ్వరి, బెల్లిన, నవీన్, ఎస్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై వేసిన పరువు నష్టం దావా కేసుకు సంబంధించి నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణ నిమిత్తం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. ఆయనకు మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కంటెస్టడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డిలు హాజరయ్యారు.

నవతెలంగాణ-కాప్రా



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ హెల్త్ సబ్ సెంటర్‌లో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్...

చర్లపల్లి డివిజన్‌లోని బిఎన్ రెడ్డి నగర్ నగర్ లోని రోడ్లు, స్ట్రీట్ లైట్స్ సమస్యల గురించి వినతి పత్రాన్ని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌కి కాలనీ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ దామోదర్ చారి, సుభాష్, కె రాజు,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చెయ్యండి



- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్

నవతెలంగాణ-ఉప్పల్

ఈ నెల 29న రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పేరుతో మాదిగల ధర్మయుద్ధ మహాసభ తుక్కుగూడలో జరుగనుందని, మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ అన్నారు. బుధవారం ఉప్పల్‌లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పంగ ప్రణయ్ మాట్లాడుతూ మహాసభకు ఉప్పల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య ,ఉద్యోగ రంగాల్లో వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అమలు చెయ్యకుండా మాదిగలను ఉపకులాలను మోసం చేస్తున్నదని అన్నారు కాబట్టి ఈ వైఖరిని వెతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. తోకాట నరేష్ మాదిగ, నాగులపల్లి కేశవ్ మాదిగ, డాక్టర్ అంతగాళ్ల అశోక్, మస్క రమేష్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీలో ప్రజలు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్, సూర్య శేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్ పోతమ్‌చెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, రమేశ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కీసర

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-శామీర్‌పేట

తూముకుంట మున్సిపాలిటీ ఉప్పరిపల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దాతలు కొంపల్లికి చెందిన చెన్నమనేని సత్యరావు వారి కుటుంబ సభ్యులు, అల్వాల్ ప్రాంతానికి చెందిన మన్యం సీతారామయ్య, వెంకటరజని దంపతులు వారి కుటుంబ సభ్యులు, నాగలక్ష్మి, ప్రసన్నల సహకారంతో ఆలయం వద్ద అన్న ప్రసాదం వితరణ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎంపీ



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్‌లోని ప్రగతి నగర్, గోకుల్ నగర్, బందావన కాలనీలో రూ. 92 లక్షలతో చేపట్టిన ఓపెన్ జిమ్‌ను, సీవరేజ్ పైప్ లైన్ పనులను బుధవారం ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ శరీర, దఢత్వానికి, ఆరోగ్యవంతమైన జీవితానికి వ్యాయామం ఎంత ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఓపెన్ జిమ్‌లను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, అధికారులు, కాలనీవాసులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | అక్టోబర్ 24, 2024 | www.navatelangana.com

విద్యా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన జ్యోత్స్నా శివారెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కందాడి జ్యోత్స్నా శివారెడ్డి ఇటీవల విద్యా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన విషయం తెలిసిందే.. కాగా కందాడి జ్యోత్స్నా శివారెడ్డి కొంపల్లి 11వ వార్డు కౌన్సిల్ సభ్యత్వానికి తన రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం అధికారికంగా తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పలువురు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో జాబ్ మేళా



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి రాధిక తెలిపారు. పదో తరగతి మొదలుకుని డిగ్రీ పూర్తి చేసిన 18 మంది నిరుద్యోగ యువతీ, యువకులను కె.ఎల్ గ్రూప్ హెచ్ఆర్ విభాగం సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థుల విద్యార్హతలను బట్టి వివిధ హెూదాల్లో హైదరాబాద్‌లో ఉద్యోగావకాశాలు కల్పించినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామనీ, పత్రికా ప్రకటనలను తరచూ చూస్తూ, నిరుద్యోగులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాధిక కోరారు.

హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలి



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్ బస్తీ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం హైదర్‌నగర్ బస్తీ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో.. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం శంకర్, శ్రీను, రాములు పాల్గొని మాట్లాడుతూ హైదర్ నగర్ బస్తీ హిందూ స్మశాన వాటికలో విద్యుత్ స్తంభాలు నాలుగు వేసి వీధిలైట్లు అమర్చాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, సీసీ రోడ్డు వేయాలని గేటు పెట్టాలని జోనల్ కమిషనర్‌ని కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ వెంటనే చుట్టు ప్రహరీ కూడా విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు వేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహంకాళి నగర్‌లో రామాలయం గుడి వద్ద రోడ్డు ఆక్రమించి గుడి పేరుతో రూములు కడుతున్న బస్తీ వాసులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. ఇట్టి సమస్యను హైడ్రా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్

వెంటనే విడుదల చేయాలి

- విద్యారంగ సమస్యలపై సీఎం వెంటనే సమీక్ష నిర్వహించాలి
- ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారడం లేదు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్





నవతెలంగాణ-సిటీబ్యూరో

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం "ఛలో కలెక్టర్ కార్యాలయం" చేపట్టారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకురావడంతో, ఎంతో మంది విద్యార్థులు లబ్ది పొందారని తెలిపారు. కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందన్నారు. అధికారం చేపట్టి 10 నెలలు కావస్తున్నా ఇంత వరకు విద్యారంగంలో ఉన్న సమస్యల గురించి పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నా, విద్యాశాఖను సీఎం దగ్గరే పెట్టుకుని కనీసం విద్యార్థుల సమస్యలపై దృష్టిపెట్టకుండా, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. మూడేండ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తమ కోర్సులు పూర్తయినా కళాశాలల యాజమాన్యాలు వారి ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో పై చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నెల 27వ తేదీ లోపు నిధులు విడుదల చేయకపోతే వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెహమాన్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు అరవింద్, శశిధర్, మహేష్, దుర్గారావు, సమీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల కబ్జా..!



నవతెలంగాణ-దుండిగల్

శివారు ప్రాంతంలో ముఖ్యంగా దుండిగల్ ఔటర్ రింగ్ రోడ్డులో శరవేగంగా అభివృద్ధి చెంది.. భూముల రేట్లు లక్షల్లో పెరుగడంతో.. అంతకంత వేగంగా ప్రభుత్వ భూముల కబ్జాలు దుండిగల్ మండల రెవిన్యూ పరిధిలో కబ్జాదారులు పెరిగిపోతు ఖాళీజాగా కనిపిస్తే పాగా వెయ్ అనే చందంగా ఎక్కడ చూసిన కబ్జాల పర్వం కొనసాగుతున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. భూకబ్జాలు వీరికి తెలియ కుండానే జరుగుతున్నాయా సిబ్బంది కనుసన్న ల్లోనే జరుగుచున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. దుండిగల్ మండలం పరిధిలో గండి మైసమ్మ సర్వే నెంబర్ 120లో పలుచోట్ల రూమ్‌లు ఒక్కో చోట అయితే ఏకంగా 200గజాల స్థలం అక్రమ కబ్జా చేసి నిర్మించిన వారి పట్ల చర్యలు శూన్యం. అనేక చోట్ల బెస్మిట్లు నిర్మాణాలు, క్రింది స్థాయి సిబ్బంది అండదండలతో జరుచున్నయా అని అనుమానాలు తలెత్తుతున్నాయి. తహసీల్దార్ దృష్టికి తీసుకొనివచ్చినా మౌనం దాల్చడం శోచనీయమంటున్నారు పలువురు. అలాగే భవన్ ప్రధాన రోడ్డులో వరుసగా కంటైనర్‌లతో కబ్జాలు అవుతున్న పట్టించుకోవడం లేదు. కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఫోటోకాపీలు చూపిస్తూ గతంలో కూల్చి వేసిన వాటిలో మరల రూమ్‌లు నిర్మించినా స్వయంగా అధికారులు సిబ్బంది వత్తాసుపలుకడం గమనార్హం. 113, 115, గాగిల్లాపూర్ 214, ఇటీవల బౌరంపేట్ పరిధిలోని సర్వే నెంబర్ 576, అక్రమ నిర్మాణం, ప్రక్కన షెడ్ ఇప్పడికి పనులు కొనసాగుతున్నాయి. గతంలో సారెగూడెం ప్రభుత్వం కేటాయించినా స్మశాన స్థలం గుండా కబ్జాతో ఇటీవల లక్షల రూపాయలతో సీసీ రోడ్డు వేసిన ప్రయివేటు వెంచర్ దారులు మళ్ళీ అప్రమత్తమైన మునిసిపల్ అధికారులతో కలిసి రోడ్డును రోజంతా జెసిబి తీసివేసిన పరిస్థితి అందరికి తెలిసిందే.. అలాగే దుండిగల్ సర్వే నంబర్ 323, 453, 454 ఎకరాల ప్రభుత్వభూములు అన్యాక్రాంతంపై ప్రజావాణిలో పిర్యాదు నేపథ్యంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అట్టి భూములను రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలన చేసిన విషయం విధితమే. ఒక్కగండి మైసమ్మ సర్వే 120లోనే పదుల సంఖ్యలో రూమ్‌లు, బేస్మెంటు కబ్జాలు జరుచున్న తహసీల్దార్ చర్యలు చేపడతామని.. ఎప్పటికప్పుడు చెబుతున్నారు. అయితే మరో వైపు రోజురోజు జరుగుచున్న కబ్జాలపై స్థానికులు విస్మయం చెందుతు న్నారు. ఇప్పటికైనా పై అధికారులు దుండిగల్ రెవిన్యూ మండ లంలో జరుగుతున్న నిత్య భూకబ్జాల విచారణ చేపడితే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు కోరుతున్నారు. అట్టి ప్రభుత్వస్థలాలు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగకరంగా ఉండేందుకు చర్యలు చేపట్టాలంటున్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



- మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సీఐటీయూ దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి

నవతెలంగాణ-దుండిగల్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఈనెల 25న చలో హైదరాబాద్ జయప్రదానికి సహకరించాలని దుండిగల్ గండిమైసమ్మ మున్సిపల్ మేనేజర్ సునంద సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను విస్మరించడం సరైనది కాదని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని అదేవిధంగా కార్మికుల మరణిస్తే మట్టి ఖర్చులు నిమిత్తం రూ.30000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రమాదాల్లో మరణిస్తే రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ పోరాటంలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు నరసింహ, సురేందర్, ఎల్లయ్య, క్రాంతి, విజయ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..



- కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. బుధవారం కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణను కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కలిశారు. అనంతరం సర్వే సత్య నారాయణను శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. భవిష్యత్తులో సైతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీఎస్పి కూకట్‌పల్లి కంటెస్టెడ్ అభ్యర్థి ప్రస్తుత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, చిటకోరు కృష్ణ, రాచమల్ల శేఖర్ గౌడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి జి శేఖర్, రావుఫ్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ సీఐను కలిసిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ డివిజన్ పరిధిలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నరసింహ రాజును బుధవారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా వారు సీఐకి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని జంట డివిజన్‌ల కార్పొరేటర్లు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. అదేవిధంగా అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకుని సమన్యాయం జరిగేలా ఎవరికీ ఇబ్బందులు కలిగించకుండా పోలీసులకు సహకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, నాయకులు మహ్మద్ బాబా, నర్రా దేవేందర్ రెడ్డి, నాగేందర్ గౌడ్, రంగంపేట్ శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికి కాంగ్రెస్ గౌరవం ఇస్తుంది



- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కష్టపడే వారికి తగిన గౌరవం ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కాల్వ సుజాత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్‌గా నియమితులైన టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కాల్వ సుజాతని బుధవారం కూకట్‌పల్లి నియోజక వర్గానికి చెందిన నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కేపీహెచ్ బీ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పెండ్రు రమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షులు గంటా శ్రీనివాస్ గౌడ్ కలిశారు. ఈ సందర్భం గా కాల్వ సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న పథకాలు ప్రభుత్వ ఆలోచనలు సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు ఇంకా నమ్మకం కలుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు గానీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గానీ, ఏ కష్టం వచ్చినా ఆ సమస్య పరిష్కరించడానికి తాను ముందు వరుసలో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు, దార్ల వనజ, వీణ, సుజాత, వాణి రోజా, దుర్గా, సరోజ తదితరులు పాల్గొన్నారు.

'కలేషా' మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ - 1 లో నూతనంగా ఏర్పాటుచేసిన "కలేషా మెడికల్ అండ్ జనరల్ స్టోర్" ను బుధవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు మక్సుద్ అలీ, జానయ్య, సంక్షేమ సంఘం సభ్యులు సత్తి రెడ్డి, సత్యం, దేవేందర్ రెడ్డి, ఖాసీం పీర, బొంబాయి శ్రీను, వేణు, సాంబశివ రావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గజలక్ష్మి అమ్మవారి కటాక్షంతో అష్టైశ్వర్యాలు పొందాలి : ఎమ్మెల్యే..

131 సుభాష్ నగర్ డివిజన్ లిటిల్ స్టార్ స్కూల్స్ గ్రౌండ్ నందు ఒరిస్సా అసోసియేషన్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన గజలక్ష్మి పూజ కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, రుద్రా అశోక్, నాయకులు సాంబయ్య, ఇస్మాయిల్, దుర్గారావు, మల్లేష్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ఆధ్వర్యంలో...

మెడికల్ క్యాంప్



- సీఐటీయు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని ఇంద్రానగర్ బస్తీలోని అంబేద్కర్ భవనంలో ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ సహకారంతో ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా పాల్గొని.. మాట్లాడుతూ మానవ సేవే .. మాధవ సేవ అన్నారు. పేదల బస్తీలలో నిత్యం అనేక సమస్యలు ఎదుర్కొంటారని, ప్రధానంగా ప్రజలకు కంటి చూపు సమస్యలతో పలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సమస్యలను గుర్తించి ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్లో పనిచేసే ఫార్మాన్ సహకారంతో నిరుపేద ప్రజలకు కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సోమలత, మంజుల, మారుత తదితర బస్తీ ప్రజలు పాల్గొన్నారు.



పోచమ్మ దేవత స్థిర ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సూరారం విలేజ్ లక్ష్మీ నగర్ కాలనీలో బర్రెల శ్రీను నివాసంలో జరిగినసత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నోట్ పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ నగర్ డివిజన్ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవతో బాలానగర్ ర్యాడ్ క్లిప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం వరద బాధితుల పిల్లల కోసం రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖకు 5000 నోటు పుస్తకాలు, స్టేషనరీని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మెన్ మామిడి భీమ్ రెడ్డి ఆదేశాల మేరకు.. యూత్ రెడ్ క్రాస్ (వైఆర్సీ) కన్వీనర్ మణిదీప్ ఆధ్వర్యంలో.. కార్పొరేటర్ చొరవతో బాలానగర్‌లో ర్యాడ్ క్లిప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం ఇటీవల తెలంగాణ జిల్లాలోని ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడలో సంభవించిన వరదలలో నష్టపోయిన వరద బాధిత పిల్లల కోసం 5000 పుస్తకాలు, స్టేషనరీని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖకు అందజేశారు. దీనిలో భాగంగా గత కొన్ని రోజుల నుండి హైదరాబాద్‌లోని మొత్తం స్కూల్, కళాశాలల నుండి వరద బాధితుల పిల్లల కోసం రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ పుస్తకాలు, స్టేషనరీని సేకరిస్తున్నారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సేవా భావంతో ఈ కార్యక్రమంలో భాగంమైన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ర్యాడ్ క్లిప్ స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు వరుణ్, పాఠశాల హెడ్ మాస్టర్ మాధవికి రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్‌తో సేవా కార్యక్రమాలను చేయాలని హైదరాబాద్ జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కొలన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం129 డివిజన్ సూరారంలోని లక్ష్మి నగర్ కాలనీ వాసులు అవిర్నేని శ్రీనివాస్ రావు (బార్ల శ్రీను) నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, నూతన వధువువరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, తులసి రెడ్డి, 126 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్, వైస్ చైర్మెన్‌లను కలిసిన ఓయూ జేఏసీ చైర్మెన్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొ. వి.బాలకిష్టా రెడ్డి, వైస్ చైర్మెన్ ప్రొ.ఇటిక్యాల పురుషోత్తంలను బుధవారం ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందరికి అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా ఉన్నత విద్య విధి విధానాలు ఉండాలని, అంతేకాకుండా ఉన్నత విద్య విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని కోరారు. అందుకు విద్యావస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టవల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఉన్నత విద్యను పరిశ్రమలకు అనుసంధానం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎంతో అనుభవం ఉన్నవారని, వారితో ఉన్నత విద్యలో సమూల మార్పులు చోటుచేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ కు ఉత్తమ విధి నిర్వహణ అధికారిగా అవార్డు దక్కింది. పోలీస్ స్టేషన్‌లో ఉన్న అందరితో కలిసి చేస్తున్న టీం వర్క్‌కు గుర్తింపుగా పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం పురస్కరించుకొని ఈ అవార్డును బహుకరించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం నగర సీపీ సీవీ ఆనంద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. నవతెలంగాణ బంజారా హిల్స్

నేడు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా బంద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే కష్టా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-3 లోని 2375 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌కు లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీకి మరమ్మతు పనులు చేయనున్నారు. దాంతో 24 గురువారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు 25 శుక్రవారం ఉదయం 6 గంటల వరకు పనులు కొనసాగనున్నాయి. దాంతో పలు రిజర్వాయర్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఆటంకం ఏర్పడుతుందని జలమండలి అధికారుల ఒక ప్రకటనలో తెలిపారు.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

శాస్త్రిపురం, బండ్లగూడ, భోజగుట్ట, షేక్ పేట్, ఆళ్లబండ, జూబ్లీ హిల్స్, ఫిల్మ్ నగర్, ప్రశాసన్ నగర్, తట్టిఖానా, లాలా పేట్, సాహేబ్ నగర్, ఆటో నగర్, సరూర్ నగర్, వాసవి రిజర్వాయర్లు, సైనిక్ పురి, మౌలాలి, గచ్చిబౌలి, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కావురి హిల్స్, స్నేహపురి, కైలాసగిరి, దేవేంద్ర నగర్, మధుబన్, దుర్గా నగర్, బుద్వేల్, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, 9 నంబర్, కిస్మత్ పూర్, గంధం గూడ, బోడుప్పల్, మల్లికార్జున నగర్, మాణిక్ చంద్, చెంగిచెర్ల, భరత్ నగర్, పీర్జాదిగూడ, పెద్ద అంబర్ పేట్, ధర్మసాయి (శంషాబాద్). కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని అధికారులు విజ్ఞప్తి చేశారు.

చోరీకి యత్నించిన మహిళ రిమాండ్

నవతెలంగాణ- నాగోల్

చోరీకి ప్రయత్నించిన మహిళను నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. నాగోల్ పోలీసు స్టేషన్ సీఐ సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 22న ఉదయం నాగోలు డివిజన్‌లో త్యాగరాయ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ధమ్మంబుల మధుసూదన్ తన ఇంటికి తాళం వేసి తాళం చెవిని ఇంట్లోనే ఒక డబ్బాలో వేసి పని నిమిత్తం బయటకు వెళ్లాడు. అయితే డబ్బాలో వేసిన తాళం చెవిని సూర్యవంశం సంధ్య అనే మహిళ గమనించి తాళం చెవిని తీసుకొని ఇంటి తలుపులు తెరిచి ఇంట్లో ఉన్న అల్మారాను తెరవడానికి ప్రయత్నించింది. అయితే 30 నిమిషాల తర్వాత తిరిగి వచ్చిన మధుసూదన్ తలుపులు తెరిచి ఉండడంతో నేరుగా ఇంట్లోకి వెళ్లి చూడగా సంధ్య అల్మారాలను సర్దుతున్నట్టు గమనించాడు. వెంటనే పక్కవారి సహాయంతో ఆమెను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పాడు. నిందితురాలు బండ్లగూడ ఆనంద్ నగర్ చౌరస్తాలోని వెంకట సాయి అపార్ట్మెంట్‌లో నివాసముంటున్నట్టు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితురాలిని రిమాండ్‌కు తరలించినట్టు నాగోల్ పోలీసులు తెలిపారు.

కంటోన్మెంట్‌లో పడకేసిన స్థానిక పాలన

- త్వరలోనే ఢిల్లీ వెళ్లి రక్షణ శాఖ మంత్రిని, ప్రభుత్వ పెద్దలను కలుస్తా
- ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్‌లో గత మూడేండ్లుగా ఎన్నికలు లేకపోవడంతో స్థానిక పాలన పడకేసిందని, త్వరలోనే తాను ఢిల్లీ వెళ్లి రక్షణ శాఖ మంత్రితో భేటీ అవుతానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.బుధవారం బోయిన్‌పల్లి సంజీవయ్య కాలనీలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తిరుమలగిరి మండల తాసిల్దార్ అశోక్ కుమార్‌తో కలిసి 153 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే ఏకైక లక్ష్యంగా ముఖ్య మంత్రి అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుపరుస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకులు రాష్ట్ర ఖజానాను లూటీ చేసి అవినీతిని పెంచి పోషించి అక్రమణ దారులకు రాష్ట్రాన్ని అడ్డాగా మార్చాలని ఆరోపించారు. ఈ క్రమంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలనే కతనిశ్చయంతో ప్రజా పాలనను ప్రజల ఆశీర్వాదంతో ముందుకు తీసుకుపోతున్నారన్నారు. రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్‌లో గత మూడేండ్లుగా ఎన్నికలు లేకపోవడంతో ప్రజా సంక్షేమం స్తంభించి ప్రజలు మౌలిక వసతులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తీలు, కాలనీలలో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోజు తప్పించి రోజు తాగునీరు వస్తుంటే కంటోన్మెంట్లో 3 రోజులకు ఒకసారి తాగునీరు రావడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులమంతా కలిసి ఈ విషయంపై సీఎంను కలిసి కోరడంతో నీటి సమస్య తగ్గుముఖం పట్టిందని తెలిపారు. రక్షణ శాఖ నుంచి బోర్డుకు రావలసిన సుమారు రూ. 900 కోట్ల నిధులు విడుదల చేయకపోవడంతో అభివద్ధి లేక ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారి ప్రజలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. బోర్డుకు రావలసిన సర్వీస్ ఛార్జీలపై, ఎన్నికల కోసం త్వరలోనే తాను ఢిల్లీకి వెళ్లి రక్షణ శాఖ మంత్రి తో పాటు ప్రభుత్వంలోని పెద్దలను కూడా కల్వనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ నేతలు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, నేతలు ముప్పిడి మధుకర్, బంగారు సదానంద్, సంజీవయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిఎం అశోక్ కుమార్,యాదవరావు తదితరులు పాల్గొన్నారు.



లాల్బమియా బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే

కంటోన్మెంట్ ఏడో వార్డులోని లాల్మియా బస్తీలో బుధవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అలాగే నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బోర్డు ఇంజనీర్ రాజేశ్వరరావు, కాంట్రాక్టర్లకు సూచించారు. బోర మస్లిం స్కూల్ వెనుక భాగంలో నుంచి డ్రయినేజీ పైపులైన్ సాఫీగా వెళ్లేందుకు ముస్లిం సోదరులు, స్కూలు యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో ఏడో వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళి ముదిరాజ్, నాగినేని సరిత, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్‌ను కలిసిన ఓయూ వీసీ

నవతెలంగాణ-ఓయూ

కొత్తగా నియమితులైన రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ఉన్నత విద్యామండలి చైర్మెన్, వైస్ చైర్మెన్లతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం సమావేశమయ్యారు. ఉన్నత విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో విద్యారంగంలో తీసుకురావాల్సిన ఆవిష్కరణలు, సంస్కరణలపై సమావేశం చర్చించింది. ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగారం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో ఓయూ మరింత ఉన్నత స్థితికి తీసుకొచ్చేలా కృషి చేస్తానని అన్నారు.సమావేశంలో పాల్గొన్న ఇతర విశ్వవిద్యాలయాల వీసీలు విద్యారంగ అభివృద్ధి, విద్యార్థులకు ఉత్తమ నైపుణ్యాలను అందించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ. బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్ ప్రొ. ఐ. పురుషోత్తం ఆయా విశ్వవిద్యాలయాల వీసీలు పాల్గొన్నారు.



సియోల్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర ప్రత్యేక బృందంలో మేయర్, డిప్యూటీ మేయర్..

నవతెలంగాణ-ఓయూ

మూసీ నది పునరుజ్జీవం ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు మంత్రి పొంగులేటి, పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ సారథ్యంలో రాష్ట్ర ప్రత్యేక బందం సౌత్ కొరియా సియోల్ నగరంలోని నదుల నిర్వహణ విధానాలను పరిశీలించడానికి వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ అధ్యయనంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఉన్నారు. సియోల్ లోని నదుల పునరుద్ధరణ, నిర్వహణ విధానాలపై సుదీర్ఘ అధ్యయనం చేసిన బందం, ఆ అనుభవాలను హైదరాబాద్‌లో అమలు చేసే దిశగా వ్యూహాలను రూపొందించనుంది. ఈ పర్యటనతో మూసీ పునరుజ్జీవానికి కీలక మార్గదర్శకాలు సిద్ధమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మూసీ నది పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం మరింత బలమైన ప్రణాళికను రూపొందించనుంది.



ది పర్పుల్ పాప్ అప్ ఎగ్జిబిషన్ షురూ

నవతెలంగాణ-బంజారాహిల్స్

కలర్ ఫుల్ ఎగ్జిబిషన్లకు పెట్టింది పేరు ది పర్పుల్ పాప్ అప్ ఎగ్జిబిషన్. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 లోని ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇక్కడ 40 కి పైగా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఉత్పత్తులు నగరవాసులను ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా నిర్వాహకులు పైడి సుచరిత రెడ్డి, శ్రీజలు మాట్లాడుతూ ముంబై, ఢిల్లీ నగరాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన డిజైనర్లు రూపొందించిన భిన్నమైన వస్త్ర ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించినట్టు తెలిపారు. ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో చదువుకున్న డిజైనింగ్ విద్యార్థుల ఉత్పత్తులను సైతం ఈ ప్రదర్శనలో ఉంచినట్టు చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని గూండా ఈశ్వర్ ఫౌండేషన్, పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్‌ల ద్వారా పేద విద్యార్థుల చదువులు, వైద్యం కోసం ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. ఒకవైపు వ్యాపారం చేసుకుంటూనే మరోవైపు సామాజిక బాధ్యతను తాము చాటుకుంటున్నట్టు వెల్లడించారు.

అధికారుల సమన్వయ లోపంతో సమస్యలు



- ఎమ్మెల్యే దానం నాగేందర్
- అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

నవతెలంగాణ-బంజారాహిల్స్

జీహెచ్ఎంసీ, డీఎంసీ రజనీకాంత్ రెడ్డి ఇతర శాఖల ఉన్నతాధికారులు పాటు వాటర్ బోర్డు, జీఎం హరీష్ శంకర్,విద్యుత్తు, ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్, శానిటైజేషన్, ఇతర శాఖ అధికారులతో ఎమ్మెల్యే దానం నాగేందర్ బుధవారం సమావేశమై చర్చలు జరిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వీటిని పూర్తిస్థాయిలో కట్టడి చేస్తేనే పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. లేని పక్షంలో సమస్యల వలయంలో ఖైరతాబాద్ నియోజకవర్గం అంటూ వార్తా కథనాలు ప్రచురమవుతాయని అధికారులకు తెలిపారు. బుధవారం పార్కుల పరిశుభ్రత అటకెక్కిందని నవతెలంగాణలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే.

తాత్కాలిక పనులు చేయడం మానివేసి సుదీర్ఘ ఆలోచనతో ప్రభుత్వం చేస్తున్న పనులకు సహకరించాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని, టౌన్ ప్లానింగ్ అధికారులు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందన్నారు స్థలానికి అనుకూలమైన అనుమతులు విడుదల చేసిన ప్రకారమే నిర్మాణాలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ శాఖలో అవినీతిపై బహిరంగ చర్చలు కొనసాగుతున్నాయని ఇది ప్రభుత్వానికి పనిచేస్తున్న యంత్రం గానికి మంచిది కాదన్నారు. వ్యర్థాల తరలింపు సక్రమంగా లేనందుకు ప్రభుత్వానికి ప్రజల నుంచి ఎక్కువ స్థాయిలో ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రధాన రహదారులపై కనిపించేవి అత్యధికంగా వ్యర్థాలేనని చెప్పారు. ప్రభుత్వ ప్రయివేటు ఖాళీ స్థలాలతో బస్తీలు, కాలనీలో సైతం వ్యర్థాల పారవేత ఎక్కువైందన్నారు. పార్కుల్లో దుర్గంధం వెదజల్లుతున్నా నెలల తరబడి వ్యర్థలు పడి ఉన్న తరలించలేదని మండిపడ్డారు. దీనికి వాటర్ బోర్డు, జీహెచ్ఎంసీ సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నట్టు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు కాలనీ బస్తీ వాసుల ఫిర్యాదుల్లో ఎక్కువగా కనిపించేవి ఇవేనని.. ఇటువంటివి పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులలో అత్యధికంగా వస్తున్న ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వాటిని పరిష్కరిస్తే వారికి భరోసా ఇవ్వొచ్చన్నారు. నిధులు సైతం విడుదల చేసి వాటిని సక్రమంగా వినియోగించుకోకుండా నిరుపయోగం చేస్తున్న శాఖలు కూడా ఉన్నాయన్నారు. నిధులు మంజూరైన పనులను ముందుగా పూర్తిచేసి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఇది ఒక శాఖ కి పరిమితం కాదని అన్ని శాఖల సమన్వయ లోపానికి నిదర్శనం అన్నారు. శాఖల సమన్వయ ఐక్యతతో ఈ సమస్యలను అధిగమించవచ్చని అధికారులకు సూచించారు.

పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు సీపీ అభినందనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024 వజేతలకు నగర సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా తెలంగాణ పోలీస్ అకాడమీలో పోలీస్ డ్యూటీమీట్ జరిగింది. ఈ నెల 14 నుంచి 19వరకు జరిగిన పోలీస్ డ్యూటీ మీట్‌లో నగర కమిషనరేట్ నుంచి 35 మంది విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ నగర పోలీసులు ఐదు బంగారు, రెండు వెండి, ఐదు కాంస్య పతకాలను సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పోలీస్ కమిషనరేట్‌లో విజేతలను ప్రత్యేకంగా అభినందించిన సీపీ.. నగదు బహుమతితో సత్కరించారు. గత అనుభవాలను సీపీ వారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నగర కమిషనరేట్ నుంచి పెద్దమొత్తంలో పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్, క్రీడలల్లో పాల్గొనే సిబ్బందికి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. రాబోవురోజుల్లో మరిన్ని పతకాలను సాధించి నగర పోలీస్ ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు. పోలీస్ డ్యూటీమీట్, క్రీడలతోనే మనలోవున్న ప్రతిభ బయటకు వస్తుందని అభిప్రాయపడ్డారు. పోలీస్‌శాఖలో పురాతన సాంప్రదాయ పద్ధతులు కొనసాగుతున్నాయని, వాటిని మర్చిపోవద్దన్నారు. పోలీసులందరు కుటుంబసభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని, టీమ్ వర్క్‌తో ముందుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు ఎన్.స్వేత, ఏసీపీలు జీ.గురు రాఘవేంద్రా, జే.నందుకుమార్, పూర్ణచందర్‌రావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు, రాజశేఖర్, రాంబాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేథడిస్ట్ కళాశాల మెథడిక్ ఉత్సవ్



- పాల్గొన్న సినీ హీరో నాగ చైతన్య



నవతెలంగాణ-ఓయూ

మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల మెథడిక్ ఉత్సవ్ 2024 వేడుకలను మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. సినీ నటుడు నాగ చైతన్య కార్తికేయ2 సినిమా దర్శకుడు చందు మొండేటి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీ నారాయణ, మెథడిస్ట్ కాలేజ్ కరస్పాండెంట్ క్రిష్టా రావు, ప్రిన్సిపాల్ ప్రభు పాల్గొన్నారు. మెథడిస్ట్ కాలేజ్ కు చెందిన దాదాపు 3 వేల మంది విద్యార్థులు ఈ మెథడిక్ ఉత్సవ్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగ చైతన్య మాట్లాడుతూ. విద్యార్థుల గోల చూస్తుంటే తాను చదువుకున్న కాలేజీ రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు.. విద్యార్థులు తమ కలను నెరవేర్చుకోవడంలో భయాందోళనకు గురవ్వద్దని సూచించారు.విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు.

ఓయూ వీసీ ప్రొ. కుమార్, మెథడిస్ట్ కళాశాల కరస్పాం డెంట్ క్రిష్టారావులు మాట్లాడుతూ. నిత్యం పుస్తకాలతో గడిపే విద్యార్థులకు ఈ మెథడిక్ ప్రోగ్రాం రిఫ్రెష్ లాగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఇన్నోవేటివ్ మెథడ్‌తో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మకత వెలికి తీసేందుకు చేసేందుకు వార్షికోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. మన సాంప్రదాయక కళలపై విద్యార్థులకు అవగాహన కలిగేందుకు వార్షికోత్సవం వేదిక అవుతుందని అభిప్రాయపడ్డారు.



కొత్తపేట సత్యా నగర్‌లో హైడ్రా బాధితులు మూసి ఓనర్స్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్, పైడి రాకేష్ రెడ్డి, కొత్తపేట్ కార్పొరేటర్ నవికోటి ప్రవీణ్ కుమార్, చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈటల మాట్లాడుతూ తాను ఎప్పటికీ బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి నివాసముంటున్న కుటుంబాలను మూసి ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం అడుకుంటుందని ఆరోపించారు.

నవతెలంగాణ-కొత్తపేట్

పీజీ కోర్సుల ఫీజులను తగ్గించాలి



- ఎస్ఎఫ్ఐ ఓయూ నేతలు
- ఓయూ విద్యార్థి సమస్యలపై వీసీకి వినతిపత్రం

నవతెలంగాణ-ఓయూ

పెంచిన పీజీ కోర్సుల ఫీజులను తగ్గించాలని, ఓయూలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, యూనివర్సిటీలో స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాలని ఎస్ఎఫ్ఐ ఓయూ నేతలు కోరారు. మంగళవారం రాత్రి ఓయూ వీసీ ప్రొ.ఎం.కుమార్‌ను వారు కలిసి వినతిపత్రం అందజేసి ,శుభాకాంక్షలు తెలియజేశారు. ఓయూ భూములను కబ్జాల నుంచి పరిరక్షించాలని,ఓయూ పీహెచ్డీ నోటిఫికేషన్ తక్షణం విడుదల చేయాలని కోరారు.రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ లో సీటు పొందిన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని,సెల్ఫ్ ఫినాన్స్ కోర్సులను రెగ్యులర్ గా మార్చాలని,ఓయూని క్లోజ్డ్ క్యాంపస్ గా చేయాలని, లేడీస్ హాస్టల్ లో 24 గంటలు వైద్య సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు వసతి గహాలు నిర్మించాలని, పెండింగ్ లో ఉన్న నూతన హాస్టల్స్ ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఉపాధ్యక్షులు అంజనేయులు, కష్ణ , సాయి కిరణ్ , పవన్ , ఉదయ్ , మనోజ్ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫార్మా ఇండియా ఎక్స్‌పో



నవతెలంగాణ - బంజారా హిల్స్

నేటి నుంచి 26 వరకు నగరంలో మూడు రోజుల పాటు జాతీయ స్థాయిలో ఫార్మా ఇండియా ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్టు ఇండియన్ ఎగ్జిబిషన్ సర్వీసెస్ సీనియర్ అడ్వైజర్ ఎస్.కే.సెగల్ తెలియజేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నేషనల్ బీసీ ప్రెసిడెంట్ దుంద్ర కుమార్ స్వామి,డా.వినయ్ సరికొండలతో కలిసి ఆయన ఇందుకు సంబంధించిన బ్రోచార్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ప్రముఖ ఫార్మా కంపెనీలన్నింటితో ఒక సదస్సును హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో నిర్వహించనున్నారు. ఫార్మా రంగం ప్రస్తుత కాలంలో ఎదుర్కొంటున్న సవాళ్ల,సరికొత్త ఆవిష్కరణలు, ఉద్యోగ అవకాశాలు,హెల్త్ కేర్ ఇండస్ట్రీస్ అవసరత గురించి ఈ సదస్సులో చర్చ జరుగుతుందన్నారు. సుమారు 100 మంది స్పీకర్స్, 250 స్టాల్స్, 500 మంది డెలిగేట్స్,1 5 వేలకు పైగా సందర్శకులు రానున్నట్టు తెలియజేశారు.ఈ సమావేశంలో డా.మొయినుద్దీన్,డా.శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గోర్ బోలి' భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్



నవతెలంగాణ-బంజారాహిల్స్

"గోర్ బోలి" భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడారు. లంబాడి కులానికి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాల పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రెండు యూనివర్సిటీలకు వీసీలుగా బంజారాలు ఉండగా ప్రస్తుతం 10 యూనివర్సిటీలకు కనీసం ఒక యూనివర్సిటీకి కూడా బంజారాలకు వీసీగా అవకాశం ఇవ్వకపోవడాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ముక్తకంఠంతో నిరసన తెలియజేసింది. బంజారా బాష "గౌరబోనిని" ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా సుమారు 25 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్టు అవుతుందని తద్వారా బంజారాలకు సరైన న్యాయం చేకూరుతుందని చెప్పారు. కనీసం 50 పైగా నియోజకవర్గాలలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగలిగిన జనాభాతో బంజారాలు ఉన్నారని, ఏ పార్టీ లేదా ప్రభుత్వం బంజారాలను విస్మరిస్తుందో వారికి తప్పక గుణపాఠం నేర్పిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలకంటే ముందే డిమాండ్‌ను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎల్ హెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు నాగేశ్వర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీహెచ్‌డబ్ల్యూ/ఏఎన్‌ఎం శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రభుత్వ, గ్రాంట్ ఇన్ ఎయిడెడ్, ప్రయివేట శిక్షణ సంస్థల్లో 2024-25 విద్యా సంవత్స రానికిగాను ఎంపీహెచ్‌డబ్ల్యూ/ఏఎన్‌ఎం శిక్షణ కోసం రెండేండ్ల కోర్సుల్లో ప్రవేశానికి అర్హత గల అభ్యర్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు హైదరాబాద్ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ జుమ్మిడి వెంకటి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని శిక్షణ సంస్థల వివరాల కోసం ఆరోగ్య సంస్థ కార్యాలయంలో సంప్రదిం చాలనీ, పూర్తి వివరాలను chfw.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఉంచినట్టు తెలిపారు.

26న ఇంటర్వ్యూలు : డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటి

సీఈఓ ఎంప్లాయిస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీం కింద బార్కాస్ సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్, హైదరాబాద్‌లో పని చేయుటకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగ నియామకాలకు ఈ నెల 26న ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు హైదరాబాద్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.hyderabad.telangana.gov.inలో పొందుపర్చిన మార్గదర్శ కాలు, దరఖాస్తు ఫారంను డౌన్‌లోడ్ చేసుకుని, విద్యార్హత, కుల ధ్రువీకరణ, స్థానిక, బోనఫైడ్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. మల్టీ జోన్-2లో 3 మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయనీ, రోస్టర్ ఓసీ(డబ్ల్యూ)-1, ఎస్సీ(డబ్ల్యూ)-1, ఓపీ-1 ఉందనీ, విద్యార్హత ఎంబీబీఎస్‌తోపాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో నమోదై ఉండాలని తెలిపారు. జోనల్-6లో స్టాఫ్ నర్సులు 2 పోస్టులు ఉన్నాయనీ, ఓసీ (డబ్ల్యూ)-1, ఎస్సీ (డబ్ల్యూ)-1 రోస్టర్ ఉందనీ, జీఎన్‌ఎం/బీఎస్సీ/ఎమ్మెస్సీ నర్సింగ్‌తోపాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదై ఉండాల ని తెలిపారు. జోనల్-6లో ఫార్మసిస్టులు 2 పోస్టులు ఉన్నాయనీ, ఓసీ (డబ్ల్యూ)-1, ఎస్సీ (డబ్ల్యూ)-1 రోస్టర్ ఉందనీ, విద్యార్హత డిప్లమో డిగ్రీ ఫార్మసీ, ఎం-ఫార్మసీ, ఫార్మా-డితోపాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదై ఉండాలని తెలిపారు. జోనల్- 6లో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఉందనీ, ఓసీ (డబ్ల్యూ)-1 రోస్టర్ ఉందనీ, విద్యార్హత ఇంటర్మీడియట్, డీఎంఎల్‌టీ, బీఎస్సీ (ఎంఎల్‌టీ)తోపాటు తెలంగాణ పారా మెడికల్ బోర్డులో నమోదై ఉండాలని తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు 2 ఉన్నాయనీ, ఓసీ (డబ్ల్యూ)-1, ఎస్సీ (డబ్ల్యూ)-1 రోస్టర్ ఉందనీ, ఏదైనా డిగ్రీతోపాటు కంప్యూటర్ కోర్సు/బీకాం కంప్యూటర్స్, డాటా ఎంట్రీలో రెండేండ్ల అనుభవం ఉండాలని తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి మూడేండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-హాయత్ నగర్

బాలికను ప్రేమ పేరుతో వెంబడిస్తూ, అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో మీర్ పేటలో నిందితుడు గడ్డం సాయికుమార్, ఉప్పరిగూడ చౌని, సైదాబాద్, వాసిని పోక్సో చట్టం ప్రకారం ఎల్‌బీ నగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి పద్మావతి బుధవారం దోషిగా నిర్ధారించినటు ఇన్స్ పెక్టర్ నాగరాజు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి మూడేండ్ల కఠిన కారాగార శిక్ష రూ.5,000/- జరిమానా విధించినట్టు చెప్పారు. బాధితురాలికి నష్టపరిహారం రూ. 1,00,000/- అందించినట్టు వెల్లడించారు.

వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-మలక్‌పేట్

ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎఐఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మహమ్మద్ నయ్యర్ అలీ ఆధ్వర్యంలో బుధవారం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం వివిధ ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

డివిజన్ అభివృద్ధికి పాటుపడతా : కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్‌లో నెలకొన్న మౌలిక సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి.. డివిజన్ అభివృద్ధికి పాటు పడతానని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని జెడ్.పి రోడ్‌లో గల ఓ పెట్రోల్ బంక్ వద్ద నీరు నిలవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం తెలుసుకున్న కార్పొరేటర్...డీఈ కార్తీక్, ఏఈ మల్లికార్జున్ గౌడ్‌లతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నుండి నిధులు మంజూరీ చేయించామని, త్వరత గతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట టీచర్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుల్ల సాయి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

51 ఏండ్ల రోగికి ఎక్మో చికిత్స



నవతెలంగాణ-సిటీబ్యూరో

51 ఏండ్ల ఓ వ్యాపారికి డెంగ్యూ కారణంగా ఊపిరితిత్తులు బాగా దెబ్బతిన్నాయి. ఆక్సిజన్ శాచ్యురేషన్ బాగా పడిపోవడంతో రోగిని ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తీసుకొచ్చారు. అత్యాధునికమైన ఎక్మో సాయంతో 6 రోజుల పాటు చికిత్స చేయగా.. రోగి వెంటనే కోలుకున్నారు. వివరాలను కామినేని ఆస్పత్రి క్రిటికల్ కేర్ మెడిసిన్ కన్సల్టెంట్స్ డాక్టర్ కె.వెంకటరమణ, డాక్టర్ శృంగల దేవిజన్ మీడియాకు వివరించారు. "రోగిని పరిశీలించి, కుటుంబ సభ్యుల సహకారంతో వెంటనే ఎక్మో అమర్చి చికిత్స ప్రారంభించాం.

6 రోజుల తర్వాత అతడి ఊపిరితిత్తులు విశ్రాంతి ఫలితంగా కోలుకున్నాయి. దాంతో వెంటిలేటర్ మీద ఒక రోజు ఉంచి, తర్వాత అది కూడా తీసేశాం. 9వ రోజున అన్నీ బాగుండటంతో డిశ్చార్జి చేశాం. రోగ నిరోధక వ్యవస్థ ఊపిరితిత్తులపై దాడి చేయడంతో అవి తీవ్రంగా దెబ్బతిన్నాయి. చాలా మంది ఎక్మో చికిత్స అంటే దాదాపుగా ఆశలు వదిలేసుకున్నట్టే అనుకుంటారు.

చికిత్స చేయించడానికి రోగుల కుటుంబ సభ్యులు కూడా వెనకాడతారు. కానీ సరైన సమయానికి తీసుకొచ్చి, ఎక్మో చికిత్స ప్రారంభిస్తే కోలుకునే అవకాశాలు చాలా ఎక్కువ. ఎక్మో అంటే కృత్రిమ ఊపిరితిత్తుల్లాంటిది. ఊపిరితిత్తులు మన రక్తంలోకి ఆక్సిజన్ నింపి, దాన్ని శరీరంలోని అన్ని భాగాలకు పంపుతాయి. కానీ, ఊపిరితిత్తులు ఆ పని చేయలేనప్పుడు ఎక్మో యంత్రం శరీరం వెలుపల అదే పని చేస్తుంది. శరీరంలోంచి రక్తం తీసుకుని, దాంట్లో ఆక్సిజన్ నింపి మళ్లీ శరీరంలోకి పంపుతుంది. దానివల్ల ఊపిరితిత్తులకు విశ్రాంతి దొరికి, అవి కోలుకునేందుకు అవకాశం దక్కుతుంది" అని తెలిపారు.

కండక్టర్లకు అవగాహనా సదస్సు

- సయ్యద మహమూద్, గొడిశాల అబ్రహం

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీజీఎస్ఆర్టీసీ కండక్టర్లకు ఆర్టీసీ రెగ్యులేషన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుయూ-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమూద్, వైస్ చైర్మెన్ గొడిశాల అబ్రహం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25న మధ్యాహ్నం 2గంటలకు నారాయణగూడలోని జీఎస్ఆర్ భవన్ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి రీజియన్ ఏఎం(పి) పగుడాల సుదర్శన్ హాజరు కానున్నారని వారు తెలిపారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలపై కండక్టర్లకు ఆయన అవగాహన కల్పిస్తారని, ప్రతిఒక్కరూ దీనిని





సద్వినియోగం చేసుకోవాలని సయ్యద్ మహమూద్, గొడిశాల అబ్రహం కోరారు.

ప్రభుత్వానికి, ఆర్టీసీ ఎండీకి కృతజ్ఞతలు

టీజీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుయూ-ఐఎన్‌టీయూసీ విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ కార్మికులకు బాండ్ డబ్బులు చెల్లించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమూద్, వైస్ చైర్మెన్ గొడిశాల అబ్రహం చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, పెండింగ్ డీఏలు చెల్లించాలని వారు విన్నవించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జోక్యం చేసుకొని ఆర్టీసీని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



- మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్‌లోని సిపిఎస్ ఆర్ టౌన్ షిప్ 2 కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బండారి మనోహర్‌తో కలిసి మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, నాయకులు అప్పారావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

'ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి'

నవతెలంగాణ-హయత్‌నగర్

పెండింగ్‌లో ఉన్న రూ.7700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రంగా రెడ్డి జిల్లా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట జిల్లా అధ్యక్షులు మధు అధ్యక్షతన బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-24 విద్యాసంవత్సరం నాటికే రూ.7700 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు. ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రధానంగా అధ్యాపకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలల నిర్వహణ చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ నిరసనలో ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకటేష్, శివ, వీరేష్, జిల్లా నాయకులు సంజీవ, నాగరాజు, గణేష్, భాను ప్రకాష్, గండికోట శివ, మోహన్, బాబు, వెంకటేష్, చిరంజీవి, రాజు పాల్గొన్నారు.



సర్కిల్ కార్యాలయం చుట్టూ పార్కింగ్

పట్టించుకోని అధికారులు









నవతెలంగాణ -ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంలో బయటి వ్యక్తులు వచ్చి నిత్యం తమ వాహనాలను పార్కింగ్ చేసి వెళ్తున్నారు. సర్కిల్ కార్యాలయంలో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే వారికి పార్కింగ్ సహకార్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. బయట వ్యక్తులు వచ్చి సర్కిల్ కార్యాలయంలో పార్కింగ్ చేసి వెళ్లినా సెక్యూరిటీ గార్డులు పట్టించుకోవడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ కార్యాలయం చుట్టూ అనేక వాహనాలు పార్కింగ్ చేసి ఉంటున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు రోడ్లపైన తోపుడు బండ్లు, వాహనాలు ఉంటే తొలగిస్తారు.. అదే సర్కిల్ కార్యాలయంలో ఇతర వ్యక్తులు వచ్చి తమ వాహనాలు పార్కింగ్ చేసి వెళ్లినా పటించుకోవడం లేదు. కార్యాలయం చుట్టూ ఆటోలు, తోపుడు బండ్లు, చెరుకు రసం బండ్లు, పార్కింగ్ చేసి నెలల తరబడి ఉంటున్నా అధికారులకు ఎలాంటి పట్టింపు లేదు. బయట వ్యక్తులు వచ్చి సర్కిల్ కార్యాలయంలో తమ వాహనాలను పార్కింగ్ చేసి వెళ్తుతున్నారు. దీనివలన నిజంగా వివిధ పనుల కోసం వచ్చే వారికి పార్కింగ్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.

నెలల తరబడి తోపుడు, చెరుకు రసం బండ్లు..

సర్కిల్ కార్యాలయం చుట్టూ విచ్చలవిడిగా ఆటోలు, తోపుడు బండ్లు, చెరుకు రసం బండ్లు నెలలు తరబడి ఉంటున్నా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. జీహెచ్ఎంసీ అధికారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నా తోపుడు బండ్లను తొలగిస్తారు. కానీ సర్కిల్ కార్యాలయం చుట్టూ ఆటోలు, తోపుడు బండ్లు పెట్టినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా బయటి వ్యక్తులు వచ్చి సర్కిల్ కార్యాలయంలో తమ వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలని వివిధ పనుల కోసం సర్కిల్ కార్యాలయానికి వచ్చే వారు కోరుతున్నారు.

హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్ కార్యాలయాలు ఒకే చోట ఉండడంతో సర్కిల్ కార్యాలయం నిర్వహణ బాధ్యతను సరూర్ నగర్ ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించారు. సరూర్‌నగర్ ఇంజనీరింగ్ అధికారులు కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారు. బయట వ్యక్తులు వచ్చి సర్కిల్ కార్యాలయంలో తమ కార్లను పార్కింగ్ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కార్యాలయం చుట్టూ నెలల తరలబడి పార్కింగ్ చేసిన ఆటోలను, వాహనాలను, తోపుడు బండ్లను, తొలగించి.. కార్యాలయం పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

నకిలీ విక్రయదారులపై టీటీకే ఉక్కుపాదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ కిచెన్ ఉపకరణాల బ్రాండ్ టీటీకే ప్రెస్టీజ్ లిమిటెడ్ నకిలీ 'ప్రెస్టీజ్' ఉత్పత్తుల విక్రయదారులపై ఉక్కుపాదం మోపింది. ప్రెస్టీజ్ బ్రాండ్ పేరుతో నకిలీ విజిల్స్, సేఫ్టీ వాల్వ్‌ల విక్రయాలను సంస్థ బృందం గమనించి మెసర్స్ ఓం స్టీల్ ప్యాలెస్ యజమాని నవీన్ అగర్వాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంది. హైదరాబాద్ పోలీసులు జీడిమెట్ల, సైబరాబాద్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి మెసర్స్ టీటీకే ప్రెస్టీజ్ లిమిటెడ్ బ్రాండ్ పేరుతో ఉన్న 408 డూప్లికేట్ విజిల్స్, 1800 డూప్లికేట్ సేఫ్టీ వాల్వ్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాపీ రైట్ చట్టం 1957లోని సెక్షన్ 63, 65 కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి నవీన్ అగర్వాల్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనపై టీటీకే ప్రెస్టీజ్ ప్రతినిధి స్పందిస్తూ, "నకిలీ అనేది వినియోగదారులను తప్పుదారి పట్టించే, కంపెనీ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రధాన సమస్య. దీన్ని ఎదుర్కోవడానికి టీటీకే ప్రెస్టీజ్ అధీకృత డీలర్ల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలి. ఎల్లప్పుడూ రసీదును తీసుకోవాలి. నకిలీ ఉత్పాదల కార్యకలాపాల్లో నిమగ్నమైన వారిపై కంపెనీ తగు చర్యలు తీసుకుంటుంది" అని అన్నారు.

ఫతుల్లాగూడ చెరువు కాపాడాలని వినతి



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని ఫతుల్లాగూడ చెరువును మరమ్మతులు చేసి..చెరువును కాపాడాలని ఫతుల్లాగూడ గ్రామానికి చెందిన కాటేపాక రవితో పాటు పలువురు గ్రామస్తులు బుధవారం ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న చెరువు కట్ట తెగిపోక ముందే మరమ్మతులు చేపట్టి, ఎత్తును కూడా పెంచాలని కోరారు. అదేవిధంగా చెరువులో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తా_చెదారాన్ని తొలగించి శుభ్రపరచి సుందరీకరణ చేపట్టాలని వినతిలో పేర్కొన్నట్టు తెలిపారు. చెరువు కట్ట ఎత్తును పెంచినట్లయితే చెరువులో నీటి సామర్థ్యం కూడా పెరిగి పరిసర ప్రాంతాలలో వేసవి సమయంలో కూడా భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉంటాయని అన్నారు. వెంటనే ప్రభుత్వానికి మా వినతిని ప్రతిపాదించి.. తగిన నిధులను మంజూరు చేయించి చెరువును కాపాడాలని తహసీల్దార్‌ను కోరినట్టు తెలిపారు.

ఫ్లైఓవర్ పనులు

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసంపూర్తిగా ఉన్న పలు ఫ్లైఓవర్లను హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి పరిశీలించారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్ పనుల కోసం భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. హెచ్.ఎం.డీ.ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మాణంలో ఉన్న శిల్ప లేఅవుట్ ఫేస్ 2 ఫ్లైఓవర్ పనులు, ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు చేపట్టిన ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల్లో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను కోరారు. కమిషనర్ వెంట ప్రాజెక్ట్ పీఇ దేవా దేవానంద్, జోనల్ కమిషనర్లు ఉపేందర్ రెడ్డి, వెంకన్న, డిప్యూటీ ఈఈ హరీష్, విద్యుత్ శాఖ రైల్వే శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

ఆర్‌సీఐ రోడ్డు విస్తరణ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి..త్వరగా పూర్తిచేయాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో హెచ్ ఆర్‌డిసిఎల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సమావేశంలో మాట్లాడుతూ..ఆర్‌సీఐ ఎక్స్ రోడ్డు నుండి పహాడి షరీఫ్ ఎర్‌పోర్టు హెూటల్ వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించడానికి అవసరమైన సూచనలను చేశారు. అనంతరం రోడ్డు యొక్క హద్దులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌డిసిఎల్ ఈఈ విజయ్ కుమార్, డీఈఈ నర్సింహా రాజు, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృక్షాల పరిరక్షణపై హైడ్రా ప్రత్యేక దృష్టి

- జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫారెస్టు విభాగాలతో జోన్లవారీ బృందాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వృక్షాల పరిరక్షణపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. నగరంలో భారీ వృక్షాలు నేలకూలిన సందర్భాలల్లో పలు ప్రాంతాలల్లో ప్రాణనష్టం చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా వర్షాకాలంలో చెట్లుకూలీ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావడంతోపాటు పలు సందర్భాలాల్లో మరణించిన సంఘటనలున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో వృక్షాల పరిరక్షణతో పాటు ప్రమాదకరంగా మారిన వృక్షాలపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫారెస్టు విభాగాలతో జోన్లవారీగా ఒక బృందాన్ని ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం హైడ్రా కార్యాలయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, అటవీ శాఖ అధికారులతో హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జోన్లవారీగా ఏర్పాటు చేయనున్న బృందాలతో క్షేత్రస్థాయిలో వృక్షాల స్థితిగతులపై సర్వే చేయాలని, కూలడానికి సిద్ధంగా ఉన్న వృక్షాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సమీక్షలో చర్చించారు. ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, వాల్టా (తెలంగాణ వాటర్ ల్యాండ్ అండ్ ట్రీ యాక్ట్) చట్టం అమలౌతున్న విధానంపై పరిశీలించారు. 100 శాతం వృక్షాలు బతికేలా జాగ్రత్తలు తీసుకోవడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారు. వృక్షాలు ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న వాటిని గుర్తించి, ప్రాణహాని జరగకముందే వాటిని తొలగించడం, ట్రాఫిక్‌కు ఇబ్బందిగా, కూలేందుకు సిద్ధంగా ఉన్న వృక్షాలతోపాటు ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతున్న వాటి కొమ్మలను ట్రిమ్మింగ్ చేయడం, ఇంకా ఇబ్బందిగా ఉంటే వాటిని వేరే చోటుకు తరలించి ట్రీ ప్లాంటేషన్ విధానంలో పెంచడం, లేదా వృక్షాలు తొలగించిన ఆ ప్రాంతంలోనే మరో మొక్క నాటడం, విద్యుత్ తీగలకు, వాహనాలకు తగులుతున్నాయని అశాస్త్రీయంగా వృక్షాల కొమ్మలు నరకడంతోపాటు ఒక వైపే కొమ్మలను తొలగించడం వల్ల వృక్షాల బ్యాలెన్సు కోల్పోయి పడిపోయే ప్రమాదంలేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కొమ్మలు తొలగించడంలో శాస్త్రీయ విధానాలను అనుసరించడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.



పోలీసులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రతి నిత్యం 24గంటలూ ప్రజల కోసం పనిచేస్తున్న పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివేరా హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. బుధవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసు అధికారులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు.



సీతాఫల్‌తో స్వీట్‌గా...



సీజనల్ ఫ్రూట్ అయిన సీతాఫలంలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అలాగే శరీరంలో డోపమైన్ ఉత్పత్తిని పెంచుతాయి. ఈ సూపర్‌ఫుడ్ వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. సీతాఫలంలో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. అధిక రక్తపోటును తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. ఈ పండులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇందులో నియాసిన్ విటమిన్ ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది. కాకపోతే షుగర్ పేషంట్లు ఈ పండును మితంగా తీసుకోవటమే మంచిది. ఎన్నో ప్రయోజనాలున్న ఈ పండుతో చేసే కొన్ని వెరైటీ రెసిపీలు...

రబ్డీ

చాలా సింపుల్‌గా రెడీ అయ్యే ఈ ఫ్యాన్సీ రెసిపీ తయారీ ఎలాగో చూద్దాం. సీతాఫలం వాడటం వల్ల తీపి కోసం ఎక్కువగా పంచదార వాడాల్సిన అవసరం లేకుండా హెల్తీగా ఉంటుంది. సీతాఫలం సీజన్ మొదలైనట్లే. ఈ పండ్లు పుష్కలంగా దొరికినప్పుడే ఒక్కసారన్నా ఈ స్వీట్ రెసిపీ ట్రై చేయండి. రుచి మాత్రం అమోఘంగా ఉంటుంది.

కావలసిన పదార్థాలు : పాలు - ఒక లీటర్, 1/4 కప్పు బెల్లం, 1/2 టీస్పూన్ యాలకుల పొడి, సీతాఫలం గుజ్జు - ఒక కప్పు.

గార్నిష్ కోసం: గులాబీ రేకులు, పిస్తా తరుగు, కుంకుమపువ్వు కలిపిన పాలు కొద్దిగా.



తయారీ విధానం: ముందుగా పాలను ఒక కడాయిలో వేసి మరిగించాలి. రెండు మూడు సార్లు బాగా ఉడుకు వచ్చాక మంట తగ్గించి సగానికి ఇంకిపోయి చిక్కబడే వరకు పాలను మరిగించాలి. మధ్య మధ్యలో కలియబెడుతూ మరగబెట్టాలి. లేదంటే పాలల్లో అడుగున చిన్న స్టీల్ ప్లేట్ వేసేస్తే పొంగకుండా ఉంటాయి. పాలు సగానికి ఇంకిపోయి చిక్కబడ్డ తర్వాత అందులో యాలకుల పొడి, బెల్లం లేదా పంచదార, సీతాఫలం గుజ్జు వేసి కలపాలి. బెల్లం వేస్తే బాగా కలిసేవరకూ తిప్పాలి. అది కరిగిన తర్వాత స్టవ్ ఆపేసి చల్లారనివ్వాలి. చివరగా కుంకుమపువ్వు కలిపిన పాలు, గులాబీ రేకులు, పిస్తాపప్పులతో గార్నిష్ చేసుకోవాలి. కనీసం ఓ గంటపాటు ఫ్రిజ్‌లో పెట్టుకుని సర్వ్ చేసుకుంటే అద్భుతమైన డెజర్ట్ రెడీ అవుతుంది.

ఐస్‌క్రీమ్

కావలసిన పదార్థాలు : సీతాఫలం గుజ్జు - 4 కప్పులు, పాలు - 2 కప్పులు, పంచదార పొడి - అర కప్పు, పాల పొడి - ఒక కప్పు, వెనిలా ఎసెన్స్ - ఒక స్పూను, తాజా క్రీమ్ - అరకప్పు.



తయారీ విధానం : ఒక పెద్ద పాత్రలో బాగా కాచి చల్లార్చిన పాలు, పంచదార పొడి, పాల పొడి, వెనిలా ఎసెన్స్ వేసి పంచదార కరిగి వరకూ బాగా కలపాలి. సీతాఫలం.. గుజ్జు జత చేసి, మరోమారు బాగా కలిపి లోతుగా ఉన్న పాత్రలో పోసి మూత పెట్టి, ఫ్రిజ్‌లో ఉంచాలి. సుమారు నాలుగు గంటల తరువాత బయటకు తీసి, మిక్సీలో వేసి, మెత్తగా చేయాలి. ఈ ఆ మిశ్రమాన్ని లోతుగా ఉన్న పాత్రలో పోసి, గాలి పోకుండా ఉండేలా మూతపెట్టాలి. డీప్ ఫ్రీజర్లో పెట్టి నాలుగైదు గంటల తరవాత తీసేయాలి. ఎంతో ఈజీగా సీతాఫలం ఐస్‌క్రీం సిద్ధమయినట్టే. కప్పులలో పెట్టుకొని సర్వ్ చేసుకోవటమే.

కేక్

కరిగించిన బటర్ - 1 టీ స్పూన్, పంచదార పొడి - 125 గ్రాములు, దాల్చిన చెక్క పొడి - కొద్దిగా. బటర్- 100 గ్రాములు, కోడిగుడ్లు-2, మైదా పిండి - ఒకటిన్నర కప్పులు, పాలు - 100 మి.లీ., సీతాఫలం గుజ్జు - 2 కప్పులు.

తయారీ విధానం : ముందుగా వెన్నను ప్రీ హీట్.. చేసుకోవాలి. పంచదారను మెత్తగా పొడి చేసుకోవాలి. మందంగా ఉన్న ఒక అల్యూమినియం పాత్రను తీసుకొని పంచదార, దాల్చిన చెక్క పొడి వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత అందులో బటర్ వేసి గిలకొట్టుకోవాలి. తర్వాత కోడి గుడ్లు కూడా వేసి బాగా నురగ వచ్చే వరకూ బాగా కలపాలి. ఆ తర్వాత మైదా పిండి కూడా వేసి బాగా గిలకొట్టాలి. అందులోనే సీతాఫలం గుజ్జు కూడా వేసి బాగా కలిపి ఈ పాత్రను హీట్ చేసిన ఓవెన్‌లో ఉంచాలి. సుమారు 45 నిమిషాల తర్వాత బయటకు తీయాలి. బాగా చల్లారిన తర్వాత కేక్‌ను పాత్ర నుంచి వేరు చేయాలి. దీనిని ముక్కలుగా కట్‌చేసుకోవటమే. ఎంతో ఈజీగా చేసుకునే సీతాఫల్ కేక్ రడీ అయినట్టే.

మిల్క్ షేక్

పాలు - 4 కప్పులు, డ్రైఫ్రూట్స్ పొడి అర కప్పు, పంచదార తగినంత, సీతాఫలం గుజు - రెండు కప్పులు.

తయారీవిధానం : మిక్సీలో సీరావులు గుజ్జు, పాలు, పంచదార, డ్రైఫ్రూట్స్ పొడి వేసి, మెత్తగా అయ్యే వరకూ మిక్సీ పట్టాలి. అంతే వాటిని గ్లాసులలో పోసి అందించాలి. కావాలనుకుంటే కొద్దిసేపు ఫ్రిజ్‌లో పెట్టినా... చల్లచల్లగా ఎంతో రుచిగా ఉంటుంది.



బ్యాగులు శుభ్రం చేయడానికి...

పిల్లల స్కూల్ బ్యాగ్ అయినా, మన ఆఫీస్ బ్యాగ్ అయినా, త్వరగా మురికి పడతాయి. వాటిని ప్రతి వారం ఉతకడం కష్టమే. నీటిలో నానపెడితే కొన్ని బ్యాగులు పాడయిపోయే ప్రమాదముంది. అటువంటి పరిస్థితిలో, మురికిగా కనిపించే బ్యాగును ఉతకకుండానే శుభ్రం చేసేందుకు కొన్ని చిట్కాలను చూద్దాం. ఈ క్లీనింగ్ హ్యాక్‌ల గురించి తెలిస్తే బ్యాగులు శుభ్రపరచడం చాలా సులువు.



డిటర్జెంట్‌తో

మీ బ్యాగ్ పై మొండి మరక ఉంటే, బ్యాగు మరీ పాతదిలా కనిపిస్తుంది. దానిని సులువుగా తొలగించుకోవచ్చు. దీని కోసం, ఒక గిన్నెలో కొద్దిగా డిటర్జెంట్ లేదా సబ్బు ద్రావణాన్ని తీసుకోండి. ఇప్పుడు ఈ సబ్బు ద్రావణంలో స్పాంజిని ముంచి బాగా పిండేయాలి. ఆ స్పాంజితో బ్యాగ్ పై ఉన్న మొండి మరకలను బాగా రుద్ది తొలగించుకోవచ్చు. ఈ ట్రిక్‌తో మీ బ్యాగ్ పై ఉన్న మొండి మరకలు చాలా సులువుగా పోతాయి. మీరు బ్యాగును ఉతకాల్సిన అవసరం లేదు.

మురికి వాసన పోయేందుకు

బ్యాగును తరచూ శుభ్రం చేయకపోతే మురికి వాసన వస్తుంది. ఆ వాసన భరించడం కష్టంగానే ఉంటుంది. ఈ వాసనను తొలగించడానికి మీరు బ్యాగును ఉతకాల్సిన అవసరం లేదు. ఉతక్కుండానే ఈ వాసనను తొలగించవచ్చు. దీని కోసం, తడి గుడ్డతో బ్యాగ్‌ను తుడిచి, ఎర్రటి ఎండలో ఆరబెట్టండి. ఇలా చేస్తే బ్యాగు మురికి వాసన చాలా వరకూ పోతుంది. బ్యాగ్ లోపలి భాగంలో సబ్బుతో తయారుచేసిన నీటిని స్ప్రే చేసి.. పొడి బట్టతో తుడిస్తే ఇంకా శుభ్రం అవుతుంది.

బ్రష్‌తో

స్కూలు లేదా ఆఫీస్ బ్యాగ్‌పై దుమ్ము, ధూళి పేరుకుపోతే, దాని వల్ల బ్యాగు చాలా మురికిగా కనిపిస్తుంది. అలాంటప్పుడు బ్యాగ్ కడగవలసిన అవసరం లేకుండానే లాండ్రీ సాఫ్ట్ బ్రష్ సహాయంతో దాన్ని శుభ్రం చేయవచ్చు. ఇందుకోసం బ్యాగును ఖాళీ చేసి దాని బయటి, లోపలి భాగాన్ని బ్రష్‌తో శుభ్రం చేయాలి. ఈ విధంగా బ్యాగ్ పై ఉండే దుమ్ము, మరకలు సులువుగా పోతాయి. బ్రష్ తో రుద్ది తడి గుడ్డతో తుడిచేస్తే చాలు బ్యాగు కొత్తదిలా మెరుస్తుంది.

ఇట్ల చేద్దాం

బియ్యం పురుగు పట్టకుండా ఉండా లంటే అందులో కరివేపాకు ఆకులు వేసి ఉంచాలి.





వంకాయ ముక్కలు కోసేటప్పుడు నల్లబడకుండా ఉండాలంటే ఒక స్పూను పాలు వేయాలి.

బండికి కేటీఆర్ లీగల్ నోటీస్

తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని నోటీసులో పేర్కొన్న కేటీఆర్

వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

లేనిపక్షంలో లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ తనపై నిరాధారమైన, తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్ ఆయనకు లీగల్ నోటీసులు పంపారు. తనపై చేసిన నిరాధారమైన వ్యాఖ్యలకు వారం రోజుల్లోగా బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ నెల 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ నోటీసులో పేర్కొన్నారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటాడనీ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డాడని బండి సంజయ్ ఆరోపణలు చేశారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ చేసిన నిరాధారమైన కామెంట్లను నోటీసులో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరు కూడా తీశారని చెప్పారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని నోటీసులో తెలిపారు. కేవలం తనను అప్రతిష్ట పాలు చేయాలన్న దురుద్దేశంతోనే బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటాననీ, ఫోన్ ట్యాపింగ్ చేశాననీ, కేసుల నుంచి తప్పించుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రహస్యంగా కలిసిపోయానంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు విస్తృతంగా మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయబడ్డాయనీ, దీని కారణంగా ప్రజలు తనను తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉందని కేటీఆర్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా డ్రగ్స్ ఆరోపణలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. వాటన్నింటిని ఉద్దేశపూర్వకంగా కల్పించిన కట్టుకథలుగా కొట్టిపారేశారు. కేంద్రమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ లాంటి వ్యక్తి చేసే ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి ఉంటుందన్నారు. ఎలాంటి ఆధారాల్లేకుండా కేవలం తనపై బురద చల్లాలన్న దురుద్దేశం, తమ పార్టీ రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లాలనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ నోటీసులో తెలిపారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, తొమ్మిదేండ్లు రాష్ట్ర మంత్రిగా తెలంగాణ ప్రయోజనాల కోసం కృషి చేసిన తనను ఉద్దేశపూర్వకంగా బద్నాం చేసే కార్యక్రమం పెట్టుకున్నారని చెప్పారు. గతంలోనూ బండి సంజయ్ తనపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తుచేశారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే శక్తి లేకనే తన వ్యక్తిత్వంపై బురదచల్లే ప్రయత్నం గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదే పదే ఇలాంటి ఆరోపణలు చేయటం ద్వారా ప్రజల్లో తన ప్రతిష్ఠను నాశనం చేయాలనే కుట్ర తప్ప వారి ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేశారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేటీఆర్ నోటీసులో పేర్కొన్నారు.

నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం



కొండా సురేఖ వ్యాఖ్యలు నాతో పాటు పార్టీకి నష్టం కలిగించాయి..

వాటిని తిరిగి చెప్పలేను : కేటీఆర్

కేటీఆర్, దాసోజు శ్రావణ్ స్టేట్‌మెంట్ రికార్డు చేసిన కోర్టు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మంత్రి కొండా సురేఖ పై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో హైదరాబాద్ నాంపల్లి కోర్టులో బుధవారం కేటీఆర్ వాంగ్మూలం ఇచ్చారు. కొండా సురేఖ వ్యాఖ్యలు తనతో పాటు పార్టీకి కూడా తీవ్రంగా నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని కేటీఆర్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. తనపై ఆమె చేసిన కామెంట్లను చూసి సాక్షులు తనకు ఫోన్ చేశారన్నారు. కొండా సురేఖ వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని వాటిని విని షాక్‌కు గురయ్యానని తెలిపారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉండి అత్యంత దిగజారుడు వ్యాఖ్యలను కొండా సురేఖ చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో తెలిపారు. ఆమె మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని చెప్పారు. తాను డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం పబ్లిసిటీ కోసమే కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు అన్ని చెప్పలేకపోతున్నానని, ఫిర్యాదులో ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కోర్టును కేటీఆర్ కోరారు. దాదాపు అరగంట పాటు కోర్టులో కేటీఆర్ తన వాంగ్మూలాన్ని ఇచ్చారు. కొండా సురేఖ చేసిన కామెంట్ల వీడియోలను ఈ సందర్భంగా కోర్టుకు సమర్పించారు. కేటీఆర్‌తో పాటు సాక్షిగా ఉన్న దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్‌ను కూడా కోర్టు నమోదు చేసుకుంది. మిగతా సాక్షుల స్టేట్‌మెంట్ల రికార్డ్‌ను కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది. ఈ నెల 21నే స్టేట్‌మెంట్ రికార్డ్ చేయాల్సి ఉన్నప్పటికీ కేటీఆర్ అభ్యర్థన మేరకు గురువారం వరకు కోర్టు సమయమిచ్చింది. ఈ మేరకు తెలంగాణ భవన్ నుంచి కేటీఆర్ సహా ఈ కేసులో సాక్షులుగా ఉన్న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బాల్క సుమన్, మాజీ మంత్రి జగదీష్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు నాంపల్లి కోర్టుకు వచ్చారు.

రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకనే

భయపెడితే భయపడేవారెవ్వరూ లేరు : కేంద్రమంత్రి బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు లీగల్ నోటీసు జారీ చేశారనికేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. ఆయన్ను చూస్తుంటే జాలేస్తున్నదని పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీమంత్రి కేటీఆర్ నాకు లీగల్ నోటీసు పంపినట్టు మీడియాలో చూశానని తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవ్వరూ లేరనీ, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని తెలిపారు. అందుకు బదులుగానే తాను మాట్లాడానని పేర్కొన్నారు. ఆయన సుద్దపూస అనుకుంటున్నాడనీ, ఆయన బాగోతమంతా ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో అందరికీ తెలుసని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

మాఫీ చేసిందని తెలిపింది. మిగిలిన 20 లక్షల మంది రైతులకు కూడా రుణమాఫీ చేయాలని పేర్కొంది. పంటకాలం పూర్తవుతున్నప్పటికీ వానాకాలం రైతుభరోసా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేసింది. రైతు భరోసాను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసింది. కౌలురైతులకు చట్టపరమైన హక్కులు కల్పించి "రుణ గుర్తింపు కార్డు"లను ఇవ్వాలని సూచించింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినట్టు కౌలురైతులు, వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలని కోరింది.గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలనీ, అభ్యర్థులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధులతోపాటు, రాష్ట్రం నిధులు కేటాయించి గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాలని తెలిపింది. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ.600 కూలి ఇస్తూ, ఏడాదికి 200 పనిదినాలను కల్పించాలని కోరింది. పనిచేసిన వారికి బకాయిలు పెట్టకుండా వెంటవెంటనే చెల్లించాలని పేర్కొంది. యాంత్రీకరణ పేరుతో ఉపాధి హామి నిధుల్లో 45 శాతం కేటాయిస్తున్నారని తెలిపింది. దీన్ని తగ్గించి కూలీల ద్వారా పనిచేయించాలని సూచించింది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించాలనీ, రోజుకు రూ.700 కూలి నిర్ణయించి అమలు చేయాలని తెలిపింది. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల ఇండ్లు పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలిచ్చి, ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు సబ్సిడీగా ఇవ్వాలని కోరింది. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఆయా రంగాల ప్రజలు పోరాడుతున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వాటిని పరిష్కరించాలని కోరింది.

ఓటు అడగటం నాకు ఇదే తొలిసారి

(మొదటిపేజీ తరువాయి)

కల్పేట: వాయనాడ్ ఉప ఎన్నికల నేపథ్యంలో తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకాగాంధీ బుధవారం నామినేషన్ వేశారు. ఇక్కడి రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సోదరుడు రాహుల్ గాంధీ, తల్లి సోనియా గాంధీ, భర్త రాబర్ట్‌వాద్రా, కుమారుడు రైహాన్ వాద్రా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఇతర యూడీఎఫ్ నేతలు సహా కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆమెతో కలిసి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అయితే వాయనాడ్ స్థానానికి రాహుల్ గాంధీ రాజీనామా చేయడంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. అంతకు ముందు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ 1989లో 17ఏండ్ల వయస్సులో తాను తన తండ్రి రాజీవ్‌గాంధీ కోసం ఓట్లు అడగటానికి రాజకీయ ప్రచారంలో పాల్గొనడం ప్రారంభించానని అన్నారు. ఇప్పుడు తనకు ఓటు వేయాలని ప్రచారం చేసుకోవడం ఇదే తొలిసారి అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అధికారంలో ఉన్నవారు విభజన, ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రియాంకాగాంధీ ఎన్నికైతే లోక్‌సభలో వాయనాడ్‌కు ఇద్దరు ప్రతినిధులు ఉంటారని అన్నారు. "నేను అనధికారిక ప్రతినిధిని, ప్రియాంకా గాంధీ అధికారిక ప్రతినిధి. వాయనాడ్ ప్రజలతో నాకున్న సంబంధాన్ని మీరందరూ బాగా అర్థం చేసుకున్నారని నేను భావిస్తున్నా" అని అన్నారు.వాయనాడ్ స్థానానికి ప్రియాంకాగాంధీని గెలిపించాలని ఈ సందర్భంగా రాహుల్ కోరారు. ఖర్గే మాట్లాడుతూ పియాంకాగాంధీని ఆశీర్వదించండి. ఆమె వాయనాడ్‌కు మంచి ఫలితాలను అందజేస్తుందని అన్నారు. వేదికపై కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఉన్నారు.కల్పేట బస్టాండ్ నుంచి గూడాలాయి వరకు సాగిన రోడ్ షోలో ఐయూఎంఎల్ రాష్ట్ర అధ్యక్షుడు పానక్కడ్ సయ్యద్ సాదిక్ అలీ షిహాబ్ తంగల్, జాతీయ ప్రధాన కార్యదర్శి పికె కున్హాలికుట్టి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, కేపీసీసీ అధ్యక్షుడు కె సుధాకరన్, ఇతర నాయకులు సుమారు కిలోమీటరు మేర వాహనంలో ప్రయాణించారు. వేలాది మంది యూడీఎఫ్ కార్యకర్తలు వీరికి ఘనస్వాగతం పలికారు. వాయనాడ్‌లో నవంబర్ 13న పోలింగ్ జరగనుంది.

ప్రియాంక వద్ద రూ.77 కోట్ల ఆస్తులు

ప్రియాంకా గాంధీ వద్ద రూ.77 కోట్ల ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అందులో స్థిర ఆస్తుల విలువ రూ.42.16 కోట్లు కాగా చరాస్తుల విలువ రూ. 35.38 కోట్లుగా ఉన్నది. రూ.1.4 కోట్లు విలువ చేసే ఆభరణాలు, రూ.62.5 లక్షలు విలువ చేసే మూడు కార్లు, రూ.4.22 లక్షలు విలువ చేసే బైక్ ఉన్నట్టు తెలిపారు.

130కి పైగా ప్రశ్నలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ మళ్లీ మొదలైంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్, క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిపై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. ఓపెన్ కోర్టులో వాడీవేడిగా విచారణ సాగింది. దాదాపు మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్టు తెలుస్తోంది. కమిషన్ ముందు సదరు ఇంజినీర్లు కీలకాంశాలు వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్టు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. ఈ సందర్భంగా క్వాలిటీ చెక్ చేయకుండా అఫిడవిట్ ఎలా ఇస్తారంటూ కాళేశ్వరం కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు ఎన్నిసార్లు మేడిగడ్డ, అన్నారం విజిట్ చేశారో చెప్పాలనీ, అదే సమయం లో సుందిళ్లను ఎందుకు పరిశీలించలేదంటూ కమిషన్ ప్రశ్నించింది. అయితే, తాము మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను ప్రమాదం జరగకముందు విజిట్ చేశామంటూ క్వాలిటీ కంట్రోల్ సీఈ సమాధానమిచ్చారు.

నిబంధనలు ఏమైనా పాటించారా..?

కాళేశ్వరం కమిషన్ ఓపెన్ కోర్టు విచారణలో బుధవారం మధ్యాహ్నం తర్వాత క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ కమిషన్ ఎదుట హాజరయ్యారు. అజయ్ కుమార్‌పై కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. క్వాలిటీ కంట్రోల్ సీఈ స్థాయిలో ఉండి రికార్డ్స్ చెక్ చేయకుండా అఫిడవిట్ ఎలా సబ్మిట్ చేస్తారని ప్రశ్నించింది. క్వాలిటీ కంట్రోల్ పని ఏంటి? పరిధి ఏంటి? ఇప్పటివరకు ఏం పని చేశారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను ఎన్నిసార్లు విజిట్ చేశారని అడిగింది. దీనికి ఈ రెండు బ్యారేజీలను ప్రమాదం జరగక ముందు పరిశీలించానని తెలిపారు. సుందిళ్లను ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించింది. మొదటి సారి ఫ్లడ్స్ వచ్చిన తర్వాత మూడు బ్యారేజీలను క్వాలిటీ కంట్రోల్ సీఈగా విజిట్ చేశారా..? అని కమిషన్ ప్రశ్నించింది. గ్రౌండ్‌లో సమస్యలు ఉన్నాయని రిపోర్టులు రావడంతో విజిట్ చేయలేదని అజయ్ కుమార్ వివరణ ఇచ్చారు.

ఈఎన్సీకి 130 ప్రశ్నలు

అంతకు ముందు ఉదయం విచారణకు హాజరైన ఈఎన్సీ నాగేందర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపిస్తూనే ఆగ్రహం వ్యక్తం చేసింది. దాదాపు మూడు గంటలపాటు ఆయనను ప్రశ్నించింది. దాదాపు 130కి పైగా ప్రశ్నలు వేసినట్టు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. ఆయన నిబంధనలు పాటించలేదని తెలిపారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా? అంటూ ఈఎన్‌సీ నాగేందర్‌ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించినట్టు తెలుస్తోంది. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు. 2021 జనవరిలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ టీం ఫామ్ అయిన తర్వాత రామగుండం ఈఎన్‌సీకి రిపోర్టు ఇచ్చామని తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్టు కమిషన్ ముందు చెప్పడంతో.. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీల్లో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదనీ, పరిమితికి మించి బ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది.

చేయలేదు.. పాటించలేదు..!

ఈ క్రమంలోనే రామగుండం ఈఎన్‌సీ నిబంధనలు పాటించలేదని కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పినట్టు తెలుస్తోంది.

దీపావళి నుంచి 3ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఏపీ క్యాబినెట్ నిర్ణయం

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది.ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ చార్జీల రద్దుకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ చార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు, సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.విశాఖ శారదాపీఠానికి భూ కేటాయింపు రద్దుచేసింది.

నవచిత్రం


చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్

సరికొత్త లవ్‌స్టోరీ

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.
ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. సాయి కిషోర్ మచ్చా దర్శకుడు. గోపీ మోహన్ స్టోరీ, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. నవంబర్ 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది.
ఈ నేపథ్యంలో డైరెక్టర్ మారుతి ఈ సినిమా టీజర్‌ని రిలీజ్ చేశారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ చాలా బాగుందని, మూవీ టీమ్‌కు మారుతి బెస్ట్ విషెస్ తెలిపారు.
హీరో, హీరోయిన్లు చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ లవ్ స్టోరీతో టీజర్ ప్రారంభమైంది. ఈ లవ్‌స్టోరీతో పాటు తండ్రీ కొడుకుల మధ్య ఎమోషనల్ బాండింగ్ ఈ సినిమాలో చూపించబోతున్నట్లు టీజర్‌తో తెలుస్తోంది.
చేతన్ కృష్ణ చేసిన విలేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకుంటోంది. వెన్నెల కిషోర్ పెళ్లి సందడిలో డిజైన్ చేసిన కామెడీ ట్రాక్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది. లవ్, ఫ్యామిలీ, ఎమోషన్, యాక్షన్, కామెడీ..ఇలా థియేటర్‌లో ప్రేక్షకుడు చూసి ఎంజాయ్ చేసే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ ఇంప్రెస్ చేస్తోంది అని చిత్ర యూనిట్ తెలిపింది.
'ఇదొక భిన్న ప్రేమకథా చిత్రం. ఇప్పటివరకు వచ్చిన ప్రేమకథలతో పోలిస్తే ఇది చాలా వినూత్నంగా ఉంటుంది. ముఖ్యంగా హీరో, హీరోయిన్ల పాత్రలు అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తాయి. ఈ పాత్రలతో ప్రేక్షకులు ట్రావెల్ అవుతారు. ఇక వినోదం పుష్కలంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా అందర్నీ మెప్పిస్తుంది' అని దర్శకుడు సాయికిషోర్ మచ్చా అన్నారు.

భావోద్వేగభరితంగా
నరుడి బ్రతుకు నటన


నితిన్ ప్రసన్న, శివకుమార్ రామచంద్రవరపు

శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం 'నరుడి బ్రతుకు నటన'. శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వైవా రాఘవ్ ఇతర ప్రముఖ తారాగణంతో రాబోతోన్న ఈ చిత్రానికి రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించారు.
టిజివిశ్వ ప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి ఈ సినిమాను నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. సుధీర్ కుమార్ ప్రాజెక్ట్ హెడ్‌గా ఉన్నారు.
ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్‌కు రెడీ అవుతోంది.
ఈ నేపథ్యంలో హీరో శివ కుమార్ రామచంద్రవరపు మాట్లాడుతూ, "సత్యమే శివం', 'శివపుత్రుడు' తరహాలో ఒక మంచి అనుభూతికి, ఎమోషన్‌కు ప్రేక్షకులను గురిచేసే చిత్రమిది. సత్య అనే క్యారెక్టర్‌లో నటించాను. సత్య డబ్బున్న కుటుంబంలో పుట్టిన యువకుడు. తండ్రి పోషణలో సకల సౌకర్యాలతో హాయిగా బతుకుతుంటాడు. తనకు నటుడు కావాలనే కోరిక. అలాంటి సంపన్న కుటుంబంలోని యువకుడు అనుకోకుండా కేరళలోని ఓ తెలియని ప్రాంతానికి వెళ్తే అక్కడ ఎలా జీవనం సాగించాడు. అతనికి తోడుగా ఎవరు నిలిచారు అనేది ఈ సినిమా కథ' అని తెలిపారు.
'నేను అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా తర్వాత చేస్తున్న చిత్రమిది. ఈ స్క్రిప్ట్ దర్శకుడు రిషికేశ్వర్ చెప్పగానే హార్ట్ టచింగ్‌గా అనిపించింది. ఈ మూవీలో నటించడం మంచి ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది. ఈ సినిమా చూస్తున్న ప్రేక్షకులకు మనుషులు ఇలా ఉంటే మన సమాజం ఎంత బాగుంటుంది అనిపిస్తుంది. అలాగే మన లైఫ్‌లో ఇలాంటి స్నేహితుడు ఉండాలని కోరుకుంటారు. హ్యూమన్ ఎమోషన్స్ గురించి హార్ట్ టచింగ్‌గా ఈ చిత్రాన్ని రూపొందించారు దర్శకుడు రిషికేశ్వర్. కేరళ బ్యాక్‌డ్రాప్‌లో చాలా అందంగా సినిమాను చిత్రీకరించారు. శివకుమార్‌తో కలిసి నటించడం హ్యాపీగా అనిపించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి గొప్ప సంస్థ మా చిన్న సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్తుండటం సంతోషంగా ఉంది' అని మరో హీరో నితిన్ ప్రసన్న చెప్పారు.


ప్రభాస్

అదే రాజా సాబ్ ప్రత్యేకత

ప్రభాస్ హీరోగా డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న చిత్రం 'రాజా సాబ్'. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హర్రర్ జోనర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొదిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ బాగా పెరిగింది. ఈ సినిమా నుంచి రెబెల్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న అప్డేట్ వచ్చేసింది. బుధవారం ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ చెబుతూ ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు.
ఈ మోషన్ పోస్టర్‌ను యూనిక్‌గా డిజైన్ చేశారు. ఒక అడవిలో నడిచి వెళ్తున్న వ్యక్తి పెద్ద భవంతికి చేరుకుంటాడు. అక్కడ సింహాసనం లాంటి కుర్చీలో కూర్చున్న రాజా సాబ్‌ను మోషన్ పోస్టర్‌లో పరిచయం చేశారు. చేతిలో సిగార్, సాల్ట్ అండ్ పెప్పర్ హెయిర్ స్టైల్‌తో ప్రభాస్ రాజా సాబ్ క్యారెక్టర్ వింటేజ్ లుక్ అదిరిపోయింది. మోషన్ పోస్టర్‌కు తమన్ చేసిన థీమ్ సాంగ్ ఆకర్షణగా నిలుస్తోంది. హర్రర్ ఈజ్ ది న్యూ హ్యూమర్ అనే క్యాప్షన్ మోషన్ పోస్టర్ చివరలో వేయడం ద్వారా ఒక కొత్త ట్రెండ్ సెట్ చేసే హర్రర్ ప్లస్ కామెడీ ఇందులో ఉండబోతున్నట్లు మేకర్స్ తెలియజేశారు. వరుస సక్సెస్‌లు అందుకుంటున్న టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో, ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా నిర్మిస్తోంది. డైరెక్టర్ మారుతి ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోయే మాస్టర్ పీస్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు.
పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో వచ్చే ఏడాది ఏప్రిల్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది.
నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిధి కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటింగ్ - కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ - కార్తీక్ పళని, మ్యూజిక్ - తమన్, ఫైట్ మాస్టర్ - రామ్ లక్ష్మణ్, కింగ్ సోలొమన్, వీఎఫ్ఎక్స్ - ఆర్.సి. కమల్ కన్నన్, ప్రొడక్షన్ డిజైనర్ - రాజీవన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ఎస్ కేఎన్, కో ప్రొడ్యూసర్ - వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - కృతి ప్రసాద్, ప్రొడ్యూసర్ - టీజీ విశ్వప్రసాద్, రచన, దర్శకత్వం - మారుతి.

దీపావళి కానుకగా రిలీజ్


శివకార్తికేయన్, సాయిపల్లవి

శివకార్తికేయన్ నటిస్తున్న బాహుభాషా బయోగ్రాఫికల్ యాక్షన్ మూవీ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం దీపావళి కానుకగా ఈనెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హీరో నాని ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.
ట్రైలర్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ అమరవీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని పరిచయం చేస్తుంది. మేజర్ ముకుంద్, అతని కుమార్తె హార్ట్ టచ్చింగ్ ఫుటేజ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది.
మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో శివకార్తికేయన్, అతని భార్యగా సాయి పల్లవి, ఆన్-స్క్రీన్ డాటర్ క్యారెక్టర్స్‌లోకి ట్రైలర్ నేచురల్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అవ్వడం కట్టిపడేసింది. తన దేశానికి సేవ చేయడంలో మేజర్ ముకుంద్ నిబద్ధత గూస్ బంప్స్ తెప్పించింది. ట్రైలర్‌లో ధైర్యం, త్యాగం థీమ్స్‌తో పాటు మేజర్ ముకుంద్ సైనిక జీవితం, ఫ్యామిలీ బాండింగ్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు అని చిత్ర బృందం తెలిపింది. హీరో నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ఠ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.


చాందిని చౌదరి

భిన్న కాన్సెప్ట్‌తో సంతాన ప్రాప్తిరస్తు

విక్రాంత్, చాందిని చౌదరి హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. ఈ చిత్రాన్ని మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'ఏబీసీడీ', 'అహ నా పెళ్లంట' వెబ్ సిరీస్‌లను తెరకెక్కించిన సంజీవ్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. బుధవారం హీరోయిన్ చాందిని చౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.
ఈ సినిమాలో కల్యాణి ఓరుగంటి అనే పాత్రలో చాందినీ చౌదరి నటిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగి తన జీవిత భాగస్వామిగా కావాలని, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ వద్దని ఆమె కోరుకుంటున్నట్లు పోస్టర్ ద్వారా రివీల్ చేశారు. ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న సమస్య సంతానలేమి. ఆ సమస్యను ఈ సినిమాలో వినోదాత్మకంగా చూపించబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది.

ఈసారి యాక్షన్ సినిమా..


రాజ్ దాసి రెడ్డి

దర్శకుడు మారుతి దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కి, మంచి విజయం సాధించిన చిత్రం 'భద్రం బి కేర్ ఫుల్ బ్రదరు'. ఈ చిత్రంతో హీరోగా పరిచయమైన రాజ్ దాసిరెడ్డి త్వరలో ఓ యాక్షన్ ఎంటర్టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. అమెరికా, ఊటీ, హైదరాబాద్, వైజాగ్ తదితర ప్రదేశాల్లో రూపొందే ఈ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ కథా చిత్రం కోసం దాసిరెడ్డి అమెరికాలో యాక్షన్‌కు సంబంధించిన పలు అంశాల్లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు.
'భద్రం బి కేర్ ఫుల్ బ్రదరు' సినిమా తర్వాత రాజ్ దాసిరెడ్డికి తెలుగులో పలు ఆఫర్స్ వచ్చినప్పటికీ ఓ హాలీవుడ్ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడంతో అమెరికా వెళ్ళారు. అయితే అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఆలస్యమవుతుండటంతో ఈ యాక్షన్ ఎంటర్టైనర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కబోయే ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ తనకి మంచి పేరు తీసుకొస్తుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయి.

ధాన్యం కొనుగోళ్లపై నివేదిక రెడీ

సీఎంకు అందజేయనున్న
మంత్రివర్గ ఉపసంఘం
- కీలక నిర్ణయాలు తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఉమ్మడి నిజామాబాద్ ప్రజాప్రతినిధులతో సమీక్షించిన ఉపసంఘం



26న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
ధాన్యం కొనుగోళ్లపై నివేదిక రెడీ అయింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గ ఉపసంఘం ఈ నివేదికను అందజేయనున్నది. 26న మంత్రివర్గ సమావేశంలో ఆమోదించాలని నిర్ణయించింది. కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనున్నది. ఈ నేపథ్యంలో బుధవారం ఉమ్మడి నిజామాబాద్ ప్రజాప్రతినిధులతో ఉపసంఘం సమీక్షించింది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, విప్ లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి , కమిషనర్ డీ.ఎస్. చౌహన్ తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివిధ అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసులతో కూడిన తుది నివేదికపై అక్టోబర్ 26న జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నట్టు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం ధాన్యం కొనుగోలుపై బ్యాంకు గ్యారంటీతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలపై పలు సిఫారసులతో కూడిన నివేదికను రూపొందించినట్టు వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, ఐసీడీఎస్ వంటి పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించి సన్నబియ్యంపై (10 శాతం పగిలిన బియ్యం) ఉన్న ఖర్చులను పెంచడంతో పాటు వ్యవసాయ శాఖ పాత్ర, ఎస్‌డబ్ల్యూసీ /ఏఎంసీ గోదాముల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయడంతో పాటు ధాన్యం నిల్వఉంచే సమయంలో 'డ్రైయేజ్' నష్టంపై ఉప సంఘం అధ్యయనం చేసినట్టు ఆయన తెలిపారు.
రాష్ట్రంలో 60.73 లక్షల ఎకరాల భూమిలో ధాన్యం సాగు చేయబడిందనీ, 146.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్టు ఆయన చెప్పారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఇందులో 30 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు ధాన్యం, 50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్‌ను అందజేయనున్నట్టు ఆయన పునరుద్ఘాటించారు.
సన్నరకం ధాన్యం నిల్వలకుగాను ప్రత్యేకంగా గోదాముల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న బోనస్‌ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే నేరుగా రైతుల ఖాతాల్లో పడేలా ఆర్థికశాఖకు చెందిన ఈ-కుబేర్ ప్లాట్‌ఫారమ్ ద్వారా జమ చేసే ఏర్పాట్లు చేశామన్నారు. ధాన్యం కొనుగోళ్ళకు ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు అదనంగా చెల్లించే బోనస్‌పై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకుగాను గోడపత్రికలు ముద్రించి రైతులకు చేరేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.
మొత్తం 7,248 పచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబోతున్నట్టు ఆయన తెలిపారు. అందులో 2,539 కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోళ్ల ప్రారంభమైనట్టు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రవాణా, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. తేమని కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, ధాన్యం శుభ్రం చేసే పరికరాలు, డ్రయర్లు, తాలును తొలగించే పరికరాలతో పాటుగా సన్నరకం ధాన్యాన్ని గుర్తించడానికి వీలుగా డయల్ కాలిపర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను సనకూర్చుతున్నట్టు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సరిపడా గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, ఆశ్రయం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. సరిపడా సిబ్బంది, ఎప్పటికప్పటికి కొనుగోలు ఎంట్రీకి గాను ట్యాబ్‌లతో పాటు పుస్తకాలు, హమాలీ సేవలను విరివిగా వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.
రైతులు ఇబ్బందులకు గురి కాకుండా ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు పర్యవేక్షిస్తుంటాయన్నారు. మధ్యదళారుల చేతిలో రైతులు మోసపోకుండా చూసేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. హెడ్ ఆఫీసులో టోల్-ఫ్రీ నంబర్‌తో కూడిన ఫిర్యాదుల పరిష్కార కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికే నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రారంభమయ్యా యని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 22 నాటికి 230 మంది రైతుల నుంచి రూ. 3.34 కోట్ల విలువైన 1,440 మెట్రిక్ టన్నుల పచ్చి ధాన్యం కొనుగోలు చేసేందుకు రూట్ మ్యాప్ రూపొందించుకున్నట్టు ఆయన వివరించారు.

ఏఈవోలపై సస్పెన్షన్ ఎత్తేయాలి

- డైరెక్టర్‌కు టీఎన్‌జీవో, టీజీవో, టీఏఈవోల సంఘాల వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
అకారణంగా సస్పెండ్ చేసిన వ్యవసాయ విస్తరణ అధికారులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలనీ, ఆ ఉత్తర్వులను ఎత్తేయాలని రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీజీవో అధ్యక్షులు ఎలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర టీఏఈవోల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి సురేష్ రెడ్డి బుధవారం వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. డిజిటల్ క్రాఫ్ సర్వే (డీసీఎస్)లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు రాష్ట్రంలో ఉన్న ఏఈవోలను మానసిక ఒత్తిడికిలోనూ కాకుండా ఉండేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. దీనికి డైరెక్టర్ సానుకూలంగా స్పందించి సస్పెన్షన్ ఎత్తివేస్తామంటూ హామీ ఇచ్చారు. డీసీఎస్ విషయంలో అందరూ వెంటనే డౌన్లోడ్ చేసి పని మొదలు పెట్టాలని సూచించారు. ఈ విషయంలో ఎదురయ్యే అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఆటలు

సమం చేస్తారా?

- గెలుపే లక్ష్యంగా టీమ్ ఇండియా
- స్పిన్ సవాల్‌కు కివీస్ సిద్ధం
- నేటి నుంచి భారత్, న్యూజిలాండ్ రెండో టెస్టు

ఉదయం 9.30 నుంచి జియో సినిమాలో..

స్వదేశంలో టీమ్ ఇండియాకు కఠిన సవాల్. సొంతగడ్డపై టీమ్ ఇండియా 0-1తో వెనుకంజ వేయటం చాలా అరుదు. 2017లో ఆస్ట్రేలియా... 2021, 2024లో ఇంగ్లాండ్‌లు భారత్‌ను తొలి టెస్టులో ఓడించి ఇరకాటంలో పడేశాయి. న్యూజిలాండ్ తాజా సిరీస్‌లో ఆ పని చేసింది. బెంగళూర్ భారత్‌కు భంగపాటు మిగిల్చి.. స్వదేశీ సిరీస్‌లో రోహిత్‌సేనను ఒత్తిడిలోకి నెట్టేసింది.
ఓవైపు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసు, మరోవైపు స్వదేశంలో వరుస సిరీస్ విజయాల రికార్డుకు గండం నేపథ్యంలో విజయమే లక్ష్యంగా టీమ్ ఇండియా నేడు పుణె టెస్టులో బరిలోకి దిగుతోంది. భారత్, న్యూజిలాండ్ రెండో టెస్టు నేటి నుంచి ఆరంభం.

నవతెలంగాణ-పుణె
రోహిత్ శర్మ గౌతం గంభీర్ జోడీ తొలిసారి ఐదు రోజుల ఆటలో విషమ పరీక్ష ఎదుర్కొంటున్నారు. బెంగళూర్‌లో ఊహించని ఓటమి ఎదురుకాగా టీమ్ ఇండియా ఇప్పుడు స్పిన్ పిచ్‌పై కన్నేసింది. స్పిన్ పిచ్ అండతో సిరీస్ సమం చేయాలనే ఆలోచనలో ఉన్న టీమ్ ఇండియా.. నేడు పుణెలో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. గతంలోనూ స్వదేశీ టెస్టు సిరీస్‌లో టీమ్ ఇండియా 0-1తో వెనుకంజ వేసినా.. గతంలో నాలుగు మ్యాచుల టెస్టు సిరీస్‌లో భారత్ పుంజుకుంది. కానీ న్యూజిలాండ్‌తో మూడు మ్యాచుల సిరీస్ కావటంతో టీమ్ ఇండియా కాస్త ఒత్తిడిలో కనిపిస్తుంది. భారత్‌లో అరుదైన టెస్టు సిరీస్ వేటలో న్యూజిలాండ్ ఉండగా.. సొంతగడ్డ అనుకూల పరిస్థితుల్లో సిరీస్‌ను సమం చేయాలని భారత్ ఎదురు చూస్తుంది. పుణెలోని ఎంసీఏ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ రెండో టెస్టులో నేటి నుంచి ఢీకొట్టనున్నాయి.

సమిష్టిగా మెరవాల్సిందే

విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు ఆధునిక క్రికెట్‌లో దిగ్గజాలుగా పేరొందినా.. ఈ ఇద్దరు స్టార్ క్రికెటర్లు ఆడిన టెస్టుల్లో టీమ్ ఇండియా స్వల్ప స్కోర్లు నమోదు చేయటం గమనార్హం. బ్యాటింగ్ లైనప్‌లో రోహిత్, విరాట్ కోహ్లి బాధ్యత చాలా తక్కువైంది. యువ ఆటగాళ్లు పరుగుల వేటలో దూసుకెళ్తున్నారు. సీనియర్లుగా విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు అంచనాల మేరకు రాణించటం లేదు. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్ సహా రిషబ్ పంత్‌లు బ్యాటింగ్ లైనప్‌లో కీలకం. ఇటీవల టీమ్ ఇండియా బ్యాటర్లు సైతం స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొవటం లేదు. కివీస్ శిబిరంలో అజాజ్ పటేల్, మిచెల్ శాంట్నర్‌లు గతంలో భారత్‌ను ఇరకాటంలో పడేశారు. ఇక్కడ ఆసీస్ స్పిన్నర్లు భారత్‌ను ఇబ్బంది పెట్టారు.



అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా బ్యాటర్లు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. లోయర్ మిడిల్ ఆర్డర్‌లో అశ్విన్, జడేజా, కుల్దీప్ బ్యాటింగ్ నైపుణ్యం ఈ టెస్టులో భారతకు ఉపయుక్తంగా ఉండే అవకాశం ఉంది.

స్పిన్ సవాల్‌కు సిద్ధమేనా?

విదేశీ గడ్డపై న్యూజిలాండ్‌కు అరుదుగా స్వదేశీ పరిస్థితులు ఎదురయ్యాయి. దీంతో పేస్‌కు అనుకూలించిన పిచ్‌పై కివీస్ చారిత్రక విజయం సాధించింది. కానీ పుణె టెస్టులో కివీస్‌కు అసలైన సవాల్ ఎదురు కానుంది. ఉపఖండపు ర్యాంక్ టర్నర్ పిచ్ ఇక్కడ సిద్ధం చేశారు. శ్రీలంకలో స్పిన్ పిచ్‌లపై న్యూజిలాండ్ బ్యాటర్లు తేలిపోయారు. పుణె స్పిన్ పిచ్‌పై అశ్విన్, జడేజా, కుల్దీప్‌లను ఎదుర్కొవటం న్యూజిలాండ్‌కు కఠిన సవాల్ కానుంది. కివీస్ శిబిరంలో రచిన్ రవీంద్ర, టామ్ లేథమ్‌లు స్పిన్‌ను బాగా ఆడగలరు. డెవాన్ కాన్వే, డార్లీ మిచెల్, విల్ యంగ్‌లు స్పిన్‌ను ఏ విధంగా ఆడతారో చూడాలి. మిచెల్ శాంట్నర్, గ్లెన్ ఫిలిప్స్, అజాజ్ పటేల్‌లు స్పిన్ బాధ్యతలు చూసుకోనుండగా.. మాట్ హెన్రీ, టిమ్ సౌథీలు పేస్ విభాగం చూసుకోనున్నారు.

సర్ఫరాజ్‌కే మొగ్గు

టీమ్ ఇండియా తుది జట్టు ఎంపికలో ఆరో బ్యాటర్ కోసం గట్టి పోటీ నెలకొంది. మెడ నొప్పితో తొలి టెస్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్ నేడు పుణె టెస్టుకు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. బెంగళూర్‌లో శుభ్‌మన్ గిల్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ బరిలోకి దిగాడు. రెండో ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీతో చెలరేగాడు. కెఎల్ రాహుల్ తొలి టెస్టులో విఫలమయ్యాడు. ఇప్పుడు గిల్ నేరుగా తుది జట్టులోకి రానుండగా.. కెఎల్ రాహుల్‌ను పక్కనపెట్టి సర్ఫరాజ్ ఖాన్‌ను ఎంచుకునే వీలుంది. స్పిన్ విభాగంలో జడేజా, అశ్విన్‌లకు తోడుగా కుల్దీప్ యాదవ్ మాయ చేయనున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా పేస్ బాధ్యతలు తీసుకోనుండగా.. మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లలో ఒకరు రెండో పేసర్‌గా జట్టులో నిలువనున్నారు.

పిచ్, వాతావరణం

పుణె పిచ్ స్పిన్నర్లకు స్వర్గధామం కానుంది. చిన్నస్వామి పిచ్ పేసర్లను అనుకూలించటంతో పుణెలో పిచ్‌ను టర్న్‌కు అనుకూలంగా సిద్ధం చేసేందుకు.. భారత్ తహతహలాడింది. పిచ్‌పై లో బౌన్స్, అదిరే టర్న్ ఉండనుంది. మ్యాచ్ సాగుతున్న కొద్ది పిచ్‌పై తిరిగే బంతిని ఎదుర్కొవటం మరింత కష్టతరం అవనుంది. పుణెలో రానున్న ఐదు రోజుల పాటు ఎటువంటి వర్షం సూచనలు లేవు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే వీలుంది.

తుది జట్లు (అంచనా) :
భారత్ : యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్/ఆకాశ్ దీప్.
న్యూజిలాండ్: టామ్ లేథమ్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, డార్లీ మిచెల్, టామ్ బ్లండెల్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, టిమ్ సౌథీ, మాట్ హెన్రీ, అజాజ్ పటేల్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.